
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
బాపట్ల జిల్లా వార్తలు
5
మంగళవారం 12 మార్చి 2024



ఆఖరి బిల్లు.. నిల్!

ఇల్లులేని నిరుపేదలకు ఇళ్లు కాదు, ఏకంగా ఊళ్లు నిర్మించి ఇస్తున్నాం.. రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల మందికి ఇళ్లిచ్చిన ఘనత మాది.. ఇదీ ప్రభుత్వంలోని పెద్దలు గత మూడేళ్లుగా ఊదరగొడుతున్న మాట. దీనికోసం భారీగా నిధులు ఖర్చు చేసి, పేదలకు ఇళ్లు ఇచ్చేసినట్టు కలరింగిచ్చింది. పాపం పేదలు కూడా నిజమేనని నమ్మేశారు. చివరకు నిర్మాణాలు పూర్తయిన ఇళ్లపై వైఎస్, జగన్ ఫొటోలు, వారిపేర్లు బలవంతంగా రాయించారు. కొన్నిచోట్లయితే ఏకంగా వైసీపీ రంగులు వేయించారు. దీనిపై కేంద్రం సీరియస్ కావటంతో వాటిని తీసేయించి, పీఎంఏవై బోర్డులను లబ్ధిదారుల వివరాలతో అంటించారు. ఆ తర్వాత లబ్ధిదారులకు అసలు పరీక్ష ఎదురైంది. ఇల్లు పూర్తయిన తర్వాత రావలసిన ఆఖరి బిల్లు నెలల తరబడి ఖాతాల్లో పడకపోవటంతో ఎదురుచూపులు చూస్తున్నారు. వారికి సమాధానం చెప్పే వారే కరువయ్యారు.

- జగనన్న కాలనీల్లో లబ్ధిదారుల పరిస్థితి ఇదీ
- సొమ్ము కేంద్రానిది... సోకు వైసీపీ సర్కారుది
- కేంద్ర ఇచ్చిన నిధుల వాటా రూ.1.5 లక్షల వరకు ఓకే
- రాష్ట్రం వాటా రూ.30వేల కోసం ఎదురుచూపులు
- ఇళ్లు పూర్తయి ఇళ్లలోకి వెళ్లిన లబ్ధిదారులకు నిరాశే
- ఇప్పటికే పిల్లర్ల కోసం చేసిన అప్పులు తీర్చలేక తిప్పలు
- ఇళ్లొచ్చిన ఆనందం కంటే అప్పుల బాధలే ఎక్కువ



ఇళ్ల నిర్మాణం పూర్తయి, గృహ ప్రవేశాలు జరిగిన ఇళ్లు


తెనాలి, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లా కింద మొదటి విడత కింద 509 లేఔట్లలో 1,30,148 ఇళ్లు, రెండో విడత కింద మరో లక్షకు పైగా ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే వీటిలో మొదటి విడత 2023కే పూర్తికావాలి. కానీ వీటిలోనూ ఇంకా నిర్మాణాలు జరుగుతూనే ఉన్నాయి. ఇప్పటివరకు రెండువేలకు పైగా ఇళ్లు పూర్తయ్యాయని, వీటికి బిల్లులన్నీ మంజూరయ్యాయని అధికారులు చెబుతుంటే, లబ్ధిదారులు మాత్రం ఇంకా ఒక బిల్లు పడలేదంటున్నారు. అయితే ఒక ఇంటికి ప్రభుత్వం ఇస్తున్న రూ.1.80 లక్షల్లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చే వాటావరకు బిల్లులు పడిపోతే, రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన వాటా మాత్రం ఆలస్యమవుతోంది అనేది అధికారుల మాటే. అంటే సొమ్ము కేంద్రానిదైతే, సోకు మాత్రం రాష్ట్ర ప్రభుత్వం బాగానే చేసేసింది.

ఇంటికిచ్చే నిధులు ఎంతంటే..

దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద పేదలకు ఇళ్లు నిర్మించుకోటానికి నిధులు మంజూరు చేస్తుంది. వీటినే రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్ధిదారులను ఎంపికచేసి నిధులు విడుదల చేస్తుంది. అయితే దీనిలో ఒక్కో ఇంటికి ఇవ్వాల్సింది రూ.1.80 లక్షలయితే, దీనిలో రూ.1.50 లక్షల వరకు కేంద్ర ప్రభుత్వం ఇస్తుంటే, మిగిలిన రూ.30వేలు మాత్రం రాష్ట్ర ప్రభుత్వ వాటాకింద రాష్ట్రాలు మంజూరు చెయ్యాలి. ఇది కూడా అర్బన్ కేంద్రాల్లో మాత్రమే. గ్రామీణ ప్రాంతాల్లో అయితే రూ.1.5 లక్షలు కేంద్ర ఇస్తుంటే, మిగిలిన రూ.30వేలకు ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ కింద 90 రోజులు పనిదినాలను కేటాయించి, నిర్మాణానికి సంబంధించి పేదలతో చేయించుకున్న పనికి ఆ మొత్తాన్ని మంజూరు చేస్తారు. ఇంతవరకు గ్రామీణ ప్రాంతాల్లో బాగానే ఉంది. అయితే మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లలో మాత్రం లబ్ధిదారులకు ఇబ్బంది వచ్చిపడింది. ఈ చివరి విడత కింద రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చెయ్యాల్సిన మొత్తాన్ని మాత్రం పనులు పూర్తయి, ఇంటిలోకి వెళ్లిన నెలల తర్వాత కూడా వెయ్యకపోవటం విమర్శలకు తావిస్తోంది.

లబ్ధిదారుల ఆందోళన..


కేంద్రం ఇంటి నిర్మాణానికి ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం బేస్‌మెంట్ మినహా పిల్లర్లు పైవరకు ఉండవు. అయితే జిల్లాలోని మట్టి స్వభావం ప్రకారం కానీ, ఇక్కడి నిర్మాణాల తీరును బట్టి కానీ లబ్ధిదారులు శ్లాబ్ వరకు పిల్లర్లు అవసరమనే ఆలోచనతోనే నిర్మాణాలు చేపట్టారు. అయితే ఇవన్నీ చెయ్యాలంటే రూ.1.8 లక్షల నిధులు సరిపోవు. దీనికోసం బేస్‌మెంట్ తర్వాత ఐదు పిల్లర్లు కావాలంటే రూ.35వేలు, 9 పిల్లర్లు కావాలంటే రూ.50 వేలు అవసరమవుతుందని అంచనా వేశారు. దీని ప్రకారం ఇంటినిర్మాణానికి అయ్యే అదనపు వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని మొదట చెబితే జనం సంబరపడ్డారు. చివరకు డ్వాక్రా సంఘాల ద్వారా ఈ మొత్తాలను రుణం కింద మంజూరు చేయించి లబ్ధిదారుల నెత్తిపై మరో భారాన్నీ ప్రభుత్వం పడేసింది. ఈ డబ్బుకు సంబంధించి నెలవారీ మొత్తాలు చెల్లించటానికే ఇబ్బందయితే, అప్పులుచేసి తెచ్చిన డబ్బుతో ఇళ్లు నిర్మించేసుకుంటే, వాటికి చివరకు రావలసిన రూ.30వేల బిల్లును కూడా ప్రభుత్వం వేయకపోవటం, వీటికి సంబంధించి ఒక్క ప్రకటన కూడా చేయకపోవటంతో పట్టణ ప్రాంతాల్లో ఉండే అధికార పార్టీ నేతలే సమాధానం చెప్పలేక ఇబ్బందిపడుతున్న పరిస్థితి. అయితే తాజాగా ఐదు నెలలకు ముందు పూర్తయిన ఇళ్లకు సంబంధించిన కొద్దిపాటి బిల్లులు మాత్రం వేశారని, ఆ తర్వాత పూర్తయిన ఇళ్లకు బిల్లుల విషయం మాత్రం నోరు మెదపటంలేదని అంటున్నారు. రానున్నది ఎన్నికల కాలం కావటంతో ఎప్పటికి అందుతాయోనని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



వైఎస్, జగన్ ఫొటోలతో ఉన్న ఇళ్లపై వాటన్నిటినీ తీసేసి ఆ స్థానంలో కేంద్రం ఇచ్చిన మార్గదర్శకాలకనుగుణంగా ఉన్న వివరాలతో కూడిన బోర్డు

రాష్ట్ర ప్రభుత్వ వాటా విడుదల ఎప్పటికో!

ఒక ఇంటి నిర్మాణం చేపట్టాక పునాదులు, బేస్‌మెంట్, గోడలు, శ్లాబ్, తర్వాత ఫినిషింగ్ పనులకు బిల్లులను ప్రభుత్వం విడతల వారీగా లబ్ధిదారుల ఖాతాల్లో వేస్తుంది. అయితే శ్లాబ్ పూర్తయ్యే వరకు అన్ని విడతల వరకు డబ్బు బాగానే పడిందని, చివరి ప్లాస్టింగ్ బిల్లు రూ.30వేలు మాత్రం నెలలు గడుస్తున్నా పడటంలేదని లబ్ధిదారులు చెబుతున్నారు. అయితే అధికారులు కూడా అవి రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన వాటాకావటం వల్ల ఆలస్యమవుతుందని లబ్ధిదారులకు నచ్చచెబుతున్నారే కానీ, వాటి మంజూరు విషయంలో ఏమీ చేయలేకపోతున్నారనేది వారి ఆవేదనే. తెనాలి మండలం నేలపాడులో రామకోటమ్మ అనే లబ్ధిదారు, రూరల్ పరిధిలోని లేఔట్‌లలోని సుజాత, మరియమ్మ, సుగుణకుమారి, మరికొందరు తమ ఇళ్లు పూర్తయి మూడు నెలల నుంచి ఆరు నెలలయినా ఇంతవరకు బిల్లు పడలేదని వాపోతున్నారు. హౌసింగ్ కార్యాలయానికి అనేకసార్లు తిరిగినా ఫలితం లేకపోయిందని, చేసేదిలేక వదిలేశామని చెప్పారు.




- సభ విజయవంతానికి పలు కమిటీల ఏర్పాటు
- జనసేన, బీజేపీ నేతలకు కూడా కమిటీల్లో బాధ్యతలు
- ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా నేతలందరికీ కమిటీల్లో చోటు

దద్దరిల్లేలా..

- ప్రతిష్ఠాత్మకంగా చిలకలూరిపేట బహిరంగ సభ

గుంటూరు, మార్చి 11(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం - బీజేపీ - జనసేన ఉమ్మడి ఎన్నికల మేనిఫెస్టో విడుదల కోసం చిలకలూరిపేటలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను టీడీపీ రాష్ట్ర నాయకత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకొంది. ఈ నెల 17వ తేదీన చిలకలూరిపేట నియోజకవర్గంలోని బొప్పూడి వద్ద జరగనున్న ఈ సభని కనీవిని ఎరుగని రీతిలో బ్రహ్మాండంగా నిర్వహించాలని నిర్ణయించింది. తొలుత టీడీపీ - జనసేన సభగా దీనిని నిర్వహించాలని భావించారు. అయితే రెండు రోజుల క్రితం బీజేపీతో పొత్తు కుదరడంతో మూడు పార్టీల ఉమ్మడి సభగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆహ్వానించారు. అందుకు ఆయన సమ్మతించిన దృష్ట్యా రానున్న ఆది వారం సభని గ్రాండ్ సక్సెస్ చేసేందుకు పలు కమిటీలను నియమించారు. ఈ సభ ద్వారా ఎన్నికల ప్రభంజనానికి శ్రీకారం చుట్టాలని చంద్రబాబు భావిస్తూ కమిటీల ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేశారు.



కీలకమైన సమన్వయ కమిటీలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, ఎమ్మెల్యేలు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, నిమ్మల రామానాయుడు, పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కిలారు రాజేష్, జనసేన నుంచి గాదె వెంకటేశ్వరరావు, షేక్ రియాజ్, చల్లపల్లి శ్రీనివాస్, బీజేపీ నుంచి పాతూరి నాగభూషణం, ఎస్.దయాకర్‌రెడ్డిని నియమించారు. ఇదేవిధంగా వేదిక నిర్వహణ, సభా ప్రాంగణం, ఆహారం, తాగునీరు, పబ్లిక్ కో-ఆర్డినేషన్, మీడియా, వసతి సదుపాయాలు, పార్కింగ్, వాలంటీర్ కో-ఆర్డినేషన్, రవాణ, నగర అలం కరణ, వైద్య సదుపాయాలు, ప్రథమచికిత్స, సాంస్కృతిక కార్యక్రమాల కమిటీలను ఏర్పాటు చేశారు. వీటిల్లో ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ నాయకులకు కీలకమైన బాధ్యతలు కేటాయించారు. వారిని మంగళవారం నుంచే సభాస్థలి వద్దకు వెళ్లి ఏర్పాట్లు చూసుకోవాల్సిందిగా ఆదేశించారు.

ఎంపీ అభ్యర్థులకు బాధ్యతలు

గుంటూరు ఎంపీ అభ్యర్థిగా ప్రకటించిన పెమ్మసాని చంద్రశేఖర్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు తో పాటు ఇన్‌ఛార్జ్‌లు బి.రామాంజనేయులు, నసీర్ అహ్మద్, చదలవాడ అరవిందబాబు, కోవెలమూడి నానిలకు నగర అలంకరణ కమిటీలో బాధ్యతలు కేటాయించారు. అలానే బీజేపీ గుంటూరు పశ్చిమ నేత వల్లూరు జయప్రకాష్ నారాయణని కూడా ఇదే కమిటీలో నియమించారు. చిలకలూరిపేట అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు, సత్తెనపల్లి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ, జనసేన పార్టీ నాయకులు తాతపూడి గణేష్, గరికపాటి శివశంకర్‌లను వసతి సదుపాయాల కమిటీలో నియమించారు. దాదాపుగా 10 లక్షలమందితో ఈ భారీ బహిరంగ సభని నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు నిర్ణయించిన దృష్ట్యా ఆ మేరకు చర్యలు చేపట్టారు.

ఊరట.. దక్కేనా?



- ఐదేళ్లలో 8 సార్లు విద్యుత్ చార్జీలు పెంచిన రాష్ట్ర ప్రభుత్వం
- భారం మోయలేక కుదేలవుతున్న సామాన్య జనం
- విద్యుత్ భారం తగ్గించే దిశగా కేంద్రం అడుగులు
- పీఎం సూర్యఘర్ పేరిట 300 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం
- భారీ రాయితీతో గృహ సౌర విద్యుత్ ప్లాంట్లకు ప్రోత్సాహం
- 30 వేల నుంచి 78 వేల వరకూ రాయితీ

రూ.78,000 వరకు సబ్సిడీ

ఈ పథకం కింద గృహ వినియోగానికి సంబంధించి ఏర్పాటు చేసే రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లలో 2 కిలోవాట్ల వరకూ మొత్తం ఖర్చులో కేంద్ర ప్రభుత్వం 60 శాతం అందిస్తుంది. 2 నుంచి 3 కిలోవాట్ల ప్లాంట్లకు 40 శాతం అందిస్తుంది. ఒక కిలోవాట్ ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే రూ.30,000, 2 కిలోవాట్ల ప్లాంటు ఏర్పాటు చేసుకుంటే రూ.60వేలు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ రూపంలో అందిస్తుంది. 3 కిలోవాట్ల ప్లాంటును ఏర్పాటు చేసుకుంటే రూ. 78వేలు సబ్సిడీ కింద అందిస్తారు.

కేంద్ర ప్రభుత్వం ఆమోదం

ప్రధానమంత్రి సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రారంభించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన ఫిబ్రవరి 16న జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ ప్రణాళికకు ఆమోదం లభించింది. ఈ పథకం కింద దేశంలోని కోటి ఇళ్లపై రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలన్నది కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అందుకోసం కేంద్ర బడ్జెట్‌లో రూ.76 వేల కోట్ల వరకూ కేటాయించేందుకు కేంద్రం నిర్ణయించింది. ఈ పథకం ద్వారా ఒక కిలోవాట్ నుంచి 3 కిలోవాట్ల సౌర విద్యుత్ ప్లాంట్లకు కేంద్ర ప్రభుత్వం భారీ మొత్తంలో సబ్సిడీ అందించనుంది.

గుంటూరు, మార్చి 11(ఆంధ్రజ్యోతి): విద్యుత్ చార్జీల బాదుడు భరించలేక సామాన్య, మధ్య తరగతి ప్రజలు తారెత్తిపోతున్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో ఎనిమిదిసార్లు విద్యుత్ చార్జీలు పెంచి సామాన్యులపై మోయలేని భారం వేసింది. చార్జీల పెంపుతోపాటు సర్దుబాటు, ట్రూఅప్ చార్జీల పేరుతో మరింత భారం మోపింది. ఫలితంగా నెలసరి విద్యుత్ బిల్లు దాదాపు 10 రెట్లు పెరిగింది. గతంలో 200, 300 రూపాయలతో పోయే బిల్లు ప్రస్తుతం 2 నుంచి 3 వేలకు పెరిగింది. దీంతో వారు అల్లాడిపోతున్నారు. దానికితోడు అధిక విద్యుత్ వినియోగం పేరుతో సంక్షేమ పథకాల్లో ప్రభుత్వం అడ్డగోలుగా కోతలు పెడుతోంది. దీంతో ఏం చేయాలో కూడా తెలియని స్థితిలో అల్లాడిపోతున్నారు. సరిగ్గా అలాంటి సమయంలోనే కేంద్రం ప్రజలపై విద్యుత్ భారాన్ని తగ్గించే దిశగా ప్రయత్నాలు మొదలు పెట్టింది. ప్రతి ఇంటికీ నెలకు 300 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ పొందే అవకాశాన్ని కల్పించేలా కొత్త పథకాన్ని రూపొందించింది. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన (పీఎంఎస్‌జీవై) పథకాన్ని రూపొందించింది.

కర్బన ఉద్గారాల తగ్గింపు దిశగా అడుగులు

ప్రధాన మంత్రి సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకం ద్వారా సామాన్యులపై విద్యుత్ బిల్లుల భారం భారీగా తగ్గుతుంది. ఈ ప్లాంట్ల ద్వారా తయారయ్యే విద్యుత్‌ను సొంత అవసరాలకు వాడుకోగా మిగిలిన విద్యుత్‌ను డిస్కమ్‌ల ద్వారా కొనుగోలు చేస్తారు. మిగులు విద్యుత్ ధర డిస్కమ్‌లే వినియోగదారులకు చెల్లిస్తాయి. తద్వారా లబ్ధిదారులు ఆదాయం కూడా పొందవచ్చని కేంద్రం చెబుతోంది. 3 కిలోవాట్ రూఫ్ టాప్ సోలార్ ప్లాంటు ద్వారా సగటున ప్రతి నెలా 300 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చు. ఇలా 25 ఏళ్ల వరకూ ఆ ప్లాంటు పనిచేస్తుంది. అందులో 200 యూనిట్లు వాడుకున్నామనుకుంటే, మిగిలిన వంద యూనిట్లను డిస్కమ్ కొనుగోలు చేసి లబ్దిదారులకు నగదు చెల్లిస్తుంది. ప్లాంటు ఏర్పాటుకు ఎంత ఖర్చవుతుంది. సబ్సిడీ ఎంత వస్తుంది. అదిపోను లబ్దిదారు ఎంత పెట్టుబడి పెట్టాల్సి వస్తుంది. పెట్టిన పెట్టుబడి ఎన్నేళ్లలో తిరిగి వస్తుంది. ఆ తరువాత మిగిలిన ఏళ్లలో వచ్చే రిటర్న్(లాభం) ఎంత ఉంటుంది. 25 ఏళ్లలో ఎన్ని టన్నుల కార్బన ఉద్గారాలను తగ్గించామో తెలుసుకునేందుకు వీలుగా పోర్టల్‌లోనే ప్రభుత్వం కాలిక్యులేటర్‌ను ఏర్పాటు చేసింది. ఇలా అన్ని అంశాలు ఒకే చోట ఉండేలా పోర్టల్‌ని అధికారులు రూపొందించారు.

ప్రారంభమైన ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ

దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమయింది. తొలుత 'పీఎంసూర్యఘర్.జీవోవీ.ఇన్' పోర్టల్‌లో లబ్దిదారు పేరు రిజిస్టర్ చేసుకోవాలి. అందుకోసం రాష్ట్రం పేరు, విద్యుత్ సరఫరా చేసే సంస్థ(డిస్కమ్) పేరును ఎంచుకోవాలి. విద్యుత్ కనెక్షన్ కన్జూమర్ నెంబర్, మొబైల్ నెంబర్, ఈ-మెయిల్ ఐడీలను ఎంటర్ చేయాలి. తద్వారా రిజిస్ట్రేషన్ పూర్తవుతుంది. రిజిస్ట్రేషన్ పూర్తయిన తరువాత వినియోగదారు రిజిస్టర్ చేసిన మొబైల్ నెంబర్‌తో లాగిన్ చేయాలి. అక్కడే రూఫ్‌టాప్ సోలార్ కోసం అప్లై చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తులో అడిగిన వివరాలన్నీ నమోదు చేయాలి. గడిచిన ఆరునెలల్లో వచ్చిన ఏదైనా ఒక కరెంటు బిల్లు ఫొటో అప్‌లోడ్ చేయాలి. ప్లాంట్ లోకేషన్‌ను గూగుల్ మ్యాప్‌లో ఎంపిక చేయాలి. ఆ తరువాత అప్లికేషన్‌ను సేవ్ చేసి సబ్‌మిట్ చేయాలి. అప్లికేషన్ సబ్‌మిట్ చేసిన తరువాత డిస్కమ్ అనుమతులు వచ్చేవరకు ఎదురు చూడాలి. అనుమతి లేదా తిరస్కరణకు 15 రోజుల సమయం పడుతుంది. అనుమతి వచ్చాక లబ్దిదారుడికి సంబంధించిన డిస్కమ్‌లో నమోదైన విక్రేతల ద్వారా సోలార్ ప్లాంట్ ఇన్‌స్టాల్ చేసుకోవాలి. ప్లాంట్ ఇన్‌స్టాలేషన్ పూర్తయ్యాక.. ఆ ప్లాంట్ వివరాల్ని పోర్టల్‌లో సమర్పించి నెట్ మీటర్ కోసం అప్లై చేసుకోవాలి. నెట్ మీటర్‌ను ఇన్‌స్టాల్ చేసిన తర్వాత.. డిస్కమ్ అధికారులు తనిఖీలు చేస్తారు. తర్వాత పోర్టల్ నుంచి కమిషనింగ్ సర్టిఫికెట్ జారీ చేస్తారు. ఈ రిపోర్టు పొందాక మీ బ్యాంక్ అకౌంట్ డీటెయిల్స్ సహా క్యాన్సిల్ చేసిన చెక్‌ను పోర్టల్‌లో సబ్మిట్ చేస్తే.. 30 రోజుల్లోగా మీ ఖాతాలో సబ్సిడీ జమ అవుతుంది.

తక్కువ వడ్డీతో రుణ సదుపాయం కూడా..

గతంలో ప్రధానమంత్రి సూర్యోదయ యోజన కింద అమలు జరిగిన ఈ పథకానికి ఒక్కో కిలోవాట్‌కు రూ.18000 చొప్పున సబ్సిడీ ఇచ్చారు. అలా ఒక్క కిలోవాట్ ప్లాంటుకు రూ.18వేలు, 2 కిలోవాట్ల ప్లాంట్లకు రూ.36వేలు, 3 కిలోవాట్ల ప్లాంట్లకు రూ.54వేలు సబ్సిడీ ఇచ్చారు. అయినప్పటికీ ఆశించిన స్థాయిలో స్పందన లేదు. ఫలితంగా సబ్సిడీని కేంద్రం అమాంతం పెంచింది. అయినప్పటికీ ప్రజలు ముందుకు వస్తారా? లేదా అన్నది అనుమానంగానే వుంది. రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్‌లను ఇన్‌స్టాల్ చేయడం ఖర్చుతో కూడుకున్న అంశం కావడమే అందుకు కారణం. ఈ సమస్యను కూడా అధిగమించేందుకు స్వయంగా ప్రభుత్వమే రుణ సదుపాయాన్ని కూడా కల్పిస్తోంది. బ్యాంకుల ద్వారా 7 నుంచి 12 శాతం అతి తక్కువ వడ్డీతో ప్లాంటు ఖర్చులో 90 శాతం రుణ రూపంలో అందించేందుకు అవకాశం కల్పిస్తోంది. 2నుంచి 10 ఏళ్ల కాల పరిమితితో ఈ రుణాలు అందించేందుకు కేంద్రప్రభుత్వం చర్యలు తీసుకుంది.

ఇసుక దందా



ఓలేరు వద్ద నదిలో ఇసుకను ట్రిప్పర్‌లోకి పోస్తున్న జేసీబీ

- ఓలేరు వద్ద నదిలో అక్రమంగా తవ్వకాలు
- ఇసుక, బసుకను అమ్ముకుంటున్న అధికార పార్టీ నేతలు
- ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతులు
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

భట్టిప్రోలు, మార్చి 11: మండలంలోని కృష్ణానదీ పరివాహక ప్రాంతం ఓలేరు వద్ద అనధికారికంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయి. అధికార పార్టీ అండదండలతో నదిలో నుంచి ఇసుక, బసుకను తరలించుకుని సొమ్ము చేసుకుంటున్నారు. అడ్డూ అదుపు లేకుండా తవ్వకాలు జరుపుతూ లక్షలాది రూపాయిలను అధికార పార్టీ నాయకులు సొమ్ము చేసుకుంటున్నారు. రోడ్లుగా చదును చేసుకుని మరీ నది మధ్యలోకి వెళ్లి తవ్వకాలు చేస్తున్నారని, తవ్వకాల వల్ల 12 అడుగుల మేర గోతులు ఏర్పడ్డాయని సమీప పంట పొలాల రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలా తవ్వడం వలన వరదలు వచ్చినప్పుడు తమ పంట పొలాలు నదిలో కలిసిపోయే ప్రమాదం ఉందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా జేసీబీలతో తవ్వకాలు చేస్తూ భారీ టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా ఇసుక, బసుకను తరలించుపోతున్నారని అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు ఇసుకాసురులకు కొమ్ముకాస్తున్నారని రైతాంగం తెలిపారు. నదీ గర్భంలో కిలోమీటర్ల మేర నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరుగుతున్నప్పటికీ మైనింగ్ అధికారులు అటు వైపుగా కన్నెత్తికూడా చూడకపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. సెబ్, పోలీస్, రెవెన్యూశాఖల అధికారులు పట్టించుకోకపోవడం వలన నిత్యం వందల సంఖ్యలో టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా ఇసుక, బసుకను తరలించుకుపోతున్నారు. అక్రమ తవ్వకాల వలన తమ పంట పొలాలు విరిగిపడి నదిలో కలిసిపోతాయని ఇటీవల రైతాంగం తవ్వకాలను అడ్డుకోవడం జరిగింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తవ్వకాలను నిలుపుదల చేపట్టి అక్రమార్కులపై కేసులు నమోదు చేయించాలని రైతాంగం కోరుతున్నారు. ఈ విషయమై ఎస్ఐ శ్రీనివాసరావును వివరణ కోరగా తమ సిబ్బందిని పంపించి సదరు వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని తెలియజేశారు.

అప్రమత్తతతో బాధ్యతలు నిర్వహించాలి

- కలెక్టర్ పి.రంజిత్ బాషా

బాపట్ల, మార్చి 11: రానున్న ఎన్నికల్లో రిటర్నింగ్ అధికారులు కీలకభూమిక పోషించాల్సి ఉంటుందని, ఆ దిశగా జిల్లాలోని ఆర్‌వోలు అందరు పూర్తి అప్రమత్తతో బాధ్యతలు నిర్వహించాలని జిల్లాకలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి.రంజిత్‌బాషా సూచించారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సీహెచ్ శ్రీధర్‌తో కలిసి ఆర్‌వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ త్వరలో విడుదలౌతుందని, నోటిఫికేషన్ వెలువడిన తర్వాత రిటర్నింగ్ అధికారులు నేరుగా ఎన్నికల సంఘానికి అనుసంధానమైన ఉంటారనే విషయం గుర్తెరగాలన్నారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు లోబడి పనిచేయాలన్నారు. నామినేషన్ దశ నుంచి కౌంటింగ్ ప్రకియ ముగిసేవరకు అన్ని దశల్లో అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వహించాలన్నారు. ప్రతివిషయంలో చెక్‌లిస్ట్ తయారు చేసుకొని అందుకు అనుగుణంగా బాధ్యత నిర్వహిస్తే, పొరపాట్లకు ఆస్కారం ఉండదన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సీహెచ్ సత్తిబాబు, ఆర్‌వోలు పాల్గొన్నారు.

రంజాన్ వేళలు

ఇఫ్తార్ (సాయంత్రం) 6.22(మంగళవారం)
సహారీ (ఉదయం) 5.01 (బుధవారం)

ఆంధ్రజ్యోతి
నవ్య | చిత్రజ్యోతి
మంగళవారం • 12 మార్చి 2024
cinema@andhrajyothy.com



జీవితంలో ఒక్కసారైనా తళుక్కున మెరవాలని, ఒక్కసారైనా గెలిచి నిలవాలని సినీ కళాకారులు కలలు కనే వేదిక.. ఆస్కార్స్. ప్రారంభమై 96 ఏళ్లు గడిచినా ఈ అవార్డులకు ఉండే క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదు సరికదా ప్రతి ఏడాది మరింత పెరుగుతోంది. గోల్డెన్ గ్లోబ్, బాఫ్తా, కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ లాంటివి ఎన్నున్నా ప్రపంచ సినిమా ప్రతిష్ఠాత్మకంగా భావించేది ఆస్కార్ అవార్డులే. ఎప్పటిలాగే ఈ ఏడాదీ ఎన్నో చిత్రాలు, నటీనటులు, సాంకేతిక బృందాలు ఆస్కార్ బరిలో తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నాయి.

గెలుపు గుర్రం ఓపెన్‌హైమర్

అంగరంగ వైభవంగా...




ప్రపంచ వ్యాప్తంగా సినీప్రియులు ఎప్పుడెప్పుడా అని ఎంతో ఆశగా ఎదురు చూసే ఆస్కార్ అవార్డుల వేడుక ఆదివారం రాత్రి లాస్‌ఏంజెల్స్‌లోని డాల్బీ థియేటర్‌లో ఘనంగా జరిగింది. గాజాపై ఇజ్రాయిల్ సాగిస్తున్న దాడులకు నిరసిస్తూ కొంతమంది ఆందోళనకారులు డాల్బీ థియేటర్ ముందు నినాదాలు చేస్తున్న నేపథ్యంలో ఆస్కార్ అవార్డుల సందడి మొదలైంది. గత ఏడాది ఇదే వేదికపై ఎన్టీఆర్, రామ్‌చరణ్, రాజమౌళి కాంబినేషన్‌లో వచ్చిన 'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రంలోని 'నాటు నాటు' పాట ఆస్కార్ అవార్డ్ సాధించి, తెలుగు సినిమా సత్తా చాటింది. ఈసారి ఆస్కార్ అవార్డుల్లో భారతీయ సినిమా మెరుపులు ఏమీ లేవు. సినిమా విడుదలైన దగ్గర నుంచి వార్తల్లో నిలిచి అందరి దృష్టినీ ఆకట్టుకొన్న 'ఓపెన్‌హైమర్' చిత్రం ఒకటి కాదు రెండు కాదు ఏకంగా ఏడు అవార్డులు సాధించి, చరిత్ర సృష్టించింది. హాలీవుడ్ దర్శకుడు క్రిస్టఫర్ నోలన్ దర్శకత్వం వహించిన ఈ బయోగ్రాఫికల్ థ్రిల్లర్ ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడితో సహా ఏడు అవార్డులు సొంతం చేసుకుంది. 53 ఏళ్ల క్రిస్టఫర్ నోలన్ చిత్రాలకు ఆస్కార్ అవార్డులు రావడం కొత్త కాదు కానీ ఒక దర్శకుడిగా మాత్రం ఆయన ఈ అవార్డ్ అందుకోవడం ఇదే తొలిసారి. 'ఓపెన్‌హైమర్' చిత్రం కోసం మూడేళ్లు ఎంతో కష్టపడ్డారు నోలన్. 2020లో వచ్చిన 'టెనెట్' చిత్రం తర్వాత మరో సినిమా జోలికి పోకుండా 'ఓపెన్‌హైమర్' చిత్రం మీదే ప్రత్యేక దృష్టి పెటారు నోలన్. మరో విషయం ఏమిటంటే ఆయన రూపొందించిన తొలి బయోపిక్ ఇదే. 'అమెరికన్ ప్రొమెథియస్': 'ద ట్రయంప్ అండ్ ట్రాజెడీ ఆఫ్ జె రాబర్ట్ ఓపెన్‌హైమర్' అనే పుస్తకం ఆధారంగా ఈ సినిమాను రూపొందించారు నోలన్. మూడు గంటల రన్‌టైమ్‌తో ఆయన చిత్రాల్లో తొలి స్థానంలో నిలిచిన 'ఓపెన్‌హైమర్' లో కిలియన్ మర్ఫీ ముఖ్య పాత్ర పోషించారు. ఉత్తమ నటుడుగా ఆయన అవార్డ్ అందుకుంటూ భావోద్వేగానికి గురై ఈ అవార్డ్‌ను శాంతికాముకులకు అంకితం ఇస్తున్నట్లు ప్రకటించారు. ఆస్కార్ అవార్డ్ పొందిన ఈ చిత్రాన్ని ఈ నెల 24 నుంచి జియో సినిమాలో హిందీ, ఇంగ్లీష్ వెర్షన్స్‌లో ప్రేక్షకులు చూసే అవకాశం కల్పిస్తున్నారు.

ఉత్తమ నటుడు: కిలియన్ మర్ఫీ



టెలివిజన్ సిరీస్ పీకీ బ్లైండర్స్‌లో థామస్ షెల్బీగా కిలియన్ మర్ఫీ అందరికీ సుపరిచితమే. ఈ నటుడు క్రిష్టఫర్ నోలన్ దర్శకత్వం వహించిన బ్యాట్‌మెన్ ట్రయాలజీ, ఇన్‌సెప్షన్, డన్‌కిర్క్ చిత్రాల్లోనూ కీలక పాత్రలు పోషించారు. ఓపెన్‌హైమర్‌లో అణు బాంబు తయారు చేసిన థీరియాటికల్ ఫిజిసిస్ట్ జె రాబర్ట్ ఓపెన్‌హైమర్ పాత్రను పోషించారు మర్ఫీ. అణు బాంబు విస్ఫోటనం జరిగే సందర్భాల్లో ఆయన కనబరిచిన భావోద్వేగాలు గొప్పగా ఆకట్టుకున్నాయి. ఈ చిత్రంలో కిలియన్ మర్ఫీ నటన సినీ ప్రపంచంలోని అత్యుత్తమ ప్రదర్శనల్లో ఒకటిగా మిగిలిపోతుంది. ఉత్తమ నటుడిగా నిలిచిన కిలియన్ మర్ఫీ, ఆస్కార్ అందుకున్న తొలి ఐరిష్ సంతతి నటుడిగానూ అరుదైన ఘనత సొంతం చేసుకున్నారు. ఈ అవార్డు కోసం కిలియన్ మర్ఫీతో బ్రాడ్లీ కూపర్ (మేస్ట్రో), కోల్మన్ డొమింగో (రస్టిన్) పాల్ జియామటి (ది హోల్డోవర్స్), జెఫ్రీ రైట్ (అమెరికన్ ఫిక్షన్)లు పోటీపడ్డారు.



వేదికపైకి నగ్నంగా..

సరిగ్గా 50 ఏళ్ల క్రితం జరిగిన ఆస్కార్ అవార్డుల వేడుకలో ఎలిజబెత్ టైలర్‌ను వేదికపైకి ఆహ్వానించినప్పుడు ఓ వ్యక్తి హఠాత్తుగా నగ్నంగా వేదికపైకి వచ్చాడు. అప్పట్లో ఆ సంఘటన సంచలనం సృష్టించింది. మళ్లీ ఇన్నాళ్లకు 96వ అవార్డుల వేదికపైకి ఓ సూపర్‌స్టార్ అలా నగ్నంగా వచ్చి బెస్ట్ కాస్ట్యూమ్స్ డిజైనర్ అవార్డ్ విజేతను ప్రకటించడం విశేషం. ఆ సూపర్‌స్టార్ మరెవరో కాదు.. రెజ్లర్ జాన్ సీనా. నగ్నంగా వేదికపైకి రావడం తనకు ఇష్టం లేదని, మగవాడి శరీరం జోక్ కాదని ఆయన చెప్పారు. వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న జిమ్మీ కిమ్మెల్ అతని చేతికి ఓ కవర్ ఇచ్చి విజేత పేరు నువ్వే ప్రకటించు.. అని వెళ్లిపోయారు. ఆ కవర్ అడ్డం పెట్టుకుని నగ్నంగానే మైకు ముందుకు వచ్చి ఆ కవర్‌ను తను ఓపెన్ చేయలేనని చెప్పారు. అప్పుడు మళ్లీ జిమ్మీ వేదికపైకి వచ్చి విజేత పేరు ప్రకటించారు.

మంత్రముగ్ధుల్ని చేసిన మెస్సీ



ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సినీ అతిరథ మహారథులతో పాటూ ఆస్కార్ వేడుకల్లో మరో విశిష్ట అతిథి మెరిసింది. ఆ అతిథి ఎవరో కాదు.. 'అనాటమీ అఫ్ ఏ ఫాల్' చిత్రంలో నటించిన మెస్సీ అనే కుక్క. ఈ వేడుకకు ముస్తాబై వచ్చిన మెస్సీ తన సపోర్టింగ్ నేచర్‌తో అందర్నీ మంత్రముగ్ధుల్ని చేసి మంచి మార్కులు కొట్టేసింది. అవార్డులను ఇస్తున్నప్పుడు డాల్బీ థియేటర్‌లోని ప్రేక్షకుల కరతాళధ్వనులు ఒక ఎత్తయితే.. విజేతలను అభినందిస్తూ మెస్సీ చేసిన హంగామా మరో ఎత్తు. వేడుకకు వచ్చిన ప్రముఖులంతా మెస్సీతో సెల్ఫీ దిగారు. ప్రతీ ఏడాదీ ఆస్కార్ వేడుకల్లో ఏదో ఒక విషయం హైలైట్‌గా నిలిచినట్లే.. ఈ ఏడాది మెస్సీ నిలిచిందంటూ నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.

ఆస్కార్ వేదికపై మరోసారి మెరిసిన ఆర్‌ఆర్‌ఆర్



దర్శకదిగ్గజం రాజమౌళి దర్శకత్వంలో ఎన్టీఆర్, రామ్‌చరణ్ హీరోలుగా నటించిన 'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రం ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలు పొందడమే కాకుండా ఇందులోని 'నాటునాటు' పాట బెస్ట్ ఒరిజనల్ సాంగ్ విభాగంలో ఎన్నికై ప్రతి తెలుగు వాడు కాలర్ ఎగరేసేలా చేసింది. ఈ సినిమాతో ఎన్టీఆర్, రామ్‌చరణ్ గ్లోబర్ హీరోలుగా గుర్తింపు తెచ్చుకున్నారు. విదేశాల్లోనూ అభిమానుల సంఖ్య పెంచుకున్నారు. కోట్లాదిమంది భారతీయుల కలను నిజం చేసిన 'నాటునాటు' పాటను తాజా ఆస్కార్ అవార్డ్స్ వేదిక మరోసారి గుర్తు చేసింది. బెస్ట్ ఒరిజనల్ సాంగ్ కేటగిరిలో అవార్డ్‌ను ప్రకటించే క్రమంలో తెరపై 'నాటు నాటు' పాట బిట్‌ను ప్రదర్శించేసరికి టీవీలు చూస్తున్న భారతీయ ప్రేక్షకులు ఆనందపరవశులై నృత్యాలు చేశారు. అలాగే ఇప్పటివరకూ వచ్చిన బెస్ట్ యాక్షన్ సీక్వెన్స్‌కు సంబంధించి ఓ వీడియో ప్రదర్శిస్తూ అందులో 'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రంలోని రెండు యాక్షన్ షాట్స్ ప్రదర్శించడం మన సినిమాకు మరోసారి దక్కిన గౌరవం.

ఉత్తమ నటి: ఎమ్మాస్టోన్



లాలా ల్యాండ్, అమేజింగ్ స్పైడర్ మ్యాన్, బర్డ్ మ్యాన్ వంటి సినిమాల్లో ఉత్తమ నటన కనబరిచి అందరినీ మెప్పించిన నటి ఎమ్మాస్టోన్. తాజాగా ఈమె 'పూర్ థింగ్స్' అనే చిత్రంలో తన నటనతో అందరి హృదయాలను గెలుచుకోవడమే కాక ఉత్తమ నటి అవార్డునూ కొల్లగొట్టింది. ఉత్తమ నటి పురస్కారానికి ఎమ్మాస్టోన్‌కు అన్నెతె బెన్నింగ్ (నయాడ్), లిల్లీ గ్లాడ్‌స్టోన్ (కిల్లర్స్ ఆఫ్ ది ఫ్లవర్ మూన్), సాండ్రా హుల్లర్(అనాటమీ ఆఫ్ ఏ ఫాల్) నుంచి గట్టి పోటీ ఎదురైనా అవార్డును ఈ నటి ఎగరేసుకుపోవడం విశేషం.

ఉత్తమ ఇంటర్నేషనల్ చిత్రం: ది జోన్ ఆఫ్ ఇంట్రెస్ట్



మార్టిన్ అమిస్ రాసిన పుస్తకం ఆధారంగా ఈ హిస్టారికల్ డ్రామాను జొనాథన్ గ్లేజర్ తెరకెక్కించారు. "మనం తీసుకున్న నిర్ణయాలు మన జీవితాలని ప్రతిబింబిస్తాయి" అని అవార్డు అందుకునేటప్పుడు ఈ చిత్ర దర్శకుడు అన్నారు. 1943లో రెండో ప్రపంచ యుద్ధ సమయంలో నాజీ కాన్‌సన్‌ట్రేషన్ క్యాంపులో (హాలోకాస్ట్) జరిగిన ఆరాచకాలను ఓ కుటుంబ కథ నేపథ్యంగా ఈ చిత్రంలో కళ్లకు కట్టినట్లు చూపించారు.

ఉత్తమ దర్శకుడు: క్రిస్టఫర్ నోలన్



అనూహ్యమైన చిత్ర కథనాలతో ప్రేక్షకుల మెదడుకు పదును పెట్టి, వారిని సంభ్రమాశ్చర్యాల్లో ముంచెత్తే దర్శకుడు క్రిస్టఫర్ నోలన్. ఆయన తెరకెక్కించిన చిత్రాలు వేటికవే విభిన్నంగా నిలుస్తుంటాయి. ప్రతీ చిత్రానికి ఒక సరికొత్త జానర్‌ను ఎన్నుకుని దానిని మరింత నూతనంగా తెరపై ఆవిష్కరించడంలో ఆయన సిద్ధహస్తుడు. ఇప్పటివరకూ సినీ చరిత్రలో నిలిచిపోయే ఎన్నో చిత్రాలను అందించిన ఆయన తొలిసారి ఈ అవార్డును అందుకోవడం విశేషం. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో అణు బాంబు తయారు చేసిన థీరియాటికల్ ఫిజిసిస్ట్ జె రాబర్ట్ ఓపెన్‌హైమర్ అనే వ్యక్తి జీవిత కథ 'అమెరికన్ ప్రొమేథియస్' పుస్తకం ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు నోలన్. ఆయన దర్శకత్వ బాధ్యతలు చేపట్టిన తొలి బయో పిక్ ఇదే కావడం మరో ఆసక్తికర విషయం. ఉత్తమ దర్శకుడు విభాగంలో జస్టిన్ ట్రిఎట్ (అనాటమీ ఆఫ్ ఏ ఫాల్), మార్టిన్ స్కోర్సెస్ (కిల్లర్స్ ఆఫ్ ది ఫ్లవర్ మూన్), యోర్గోస్ లాంతిమోస్(పూర్ థింగ్స్), జొనాతన్ గ్లేజర్ (ది జోన్ ఆఫ్ ఇంట్రెస్ట్) పోటీగా నిలిచారు.



నితిన్ దేశాయ్‌కు నివాళి

అంతకుముందు సంవత్సరంలో మరణించిన సినీ ప్రముఖులను ప్రస్తుతం జరుగుతున్న వేడుకలో స్మరించుకుని నివాళి ఘటించడం ఆస్కార్ ఫంక్షన్‌లో ఓ సంప్రదాయం. దానిని పాటిస్తూ గత ఏడాది మరణించిన ఆర్ట్ డైరెక్టర్, నిర్మాత నితిన్ చంద్రకాంత్‌దేశాయికి నివాళులు అర్పించింది ఆస్కార్ వేదిక. మూడు పదుల తన సినీ జీవితంలో ఆస్కార్‌కు నామినేట్ అయిన 'లగాన్' చిత్రంతో సహా పలు భారీ చిత్రాలకు నితిన్ దేశాయి కళాదర్శకుడిగా పనిచేశారు. ఆయన గొప్పతనాన్ని, పని చేసిన చిత్రాల గురించి వివరిస్తూ ఓ వీడియోను ఆస్కార్ వేదిక తెరపై ప్రదర్శించారు.

భారతీయ చిత్రానికి నిరాశ





భారత సంతతికి చెందిన కెనడియన్ ఫిల్మ్‌మేకర్ నిషా పహుజా దర్శకత్వం వహించిన 'టు కిల్ ఏ టైగర్' చిత్రానికి ఆస్కార్ వేడుకలో నిరాశ ఎదురైంది. మన దేశం నుంచి ఈ ఏడాది నామినేషన్ పొందిన ఏకైక చిత్రం ఇదే. 13ఏళ్ల నిషా అనే చిన్నారికి జరిగిన అన్యాయంపై పోరాడిన తల్లిదండ్రుల కథే ఈ చిత్రం .జార్ఖండ్ రాష్ట్రంలో జరిగిన కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ చిత్రం రూపుదిద్దుకుంది. ఈ చిత్రం కచ్చితంగా అవార్డును తెస్తుందన్న నమ్మకం కలిగించింది. అయితే ఉత్తమ డాక్యుమెంటరీ చిత్రం విభాగంలో '20 డేస్ ఇన్ మరియాపోల్' అనే చిత్రం పోటీగా నిలిచి అవార్డ్ గెలుచుకోవడంతో 'టు కిల్ ఏ టైగర్' వెనక్కి తగ్గాల్సి వచ్చింది. ఉక్రెయిన్ ఫిల్మ్‌మేకర్, జర్నలిస్ట్ మిస్టిస్లావ్ చెర్నోవ్ '20 డేస్ ఇన్ మరియాపోల్' చిత్రాన్ని రూపొందించారు. ఉక్రెయిన్ మీద రష్యా యుద్ధం ప్రారంభించిన తర్వాత 20 రోజుల పాటు మారియో పోల్ సిటీలో జరిగిన సంఘటనలే ఈ చిత్ర కథాంశం. "ఇది ఉక్రెయిన్ చరిత్రలోనే తొలి ఆస్కార్ అవార్డు అనుకుంటా. ఉక్రెయిన్ మీద రష్యా దాడులు విరమించుకుంటే ఈ ఆస్కార్ అవార్డు వారికివ్వటానికి సిద్ధం" అని ప్రకటించారు మిస్టిస్లావ్.

దర్శకుడు సూర్యకిరణ్ కన్నుమూత



ప్రముఖ నటుడు, సినీ దర్శకుడు సురేష్ అలియాస్ సూర్య కిరణ్ (48) అనారోగ్యం కారణంగా సోమవారం చెన్నై నగరంలో మృతి చెందారు. గత కొన్ని రోజులుగా పచ్చకామెర్ల వ్యాధితో బాధపడుతూ నగరంలోని జెమ్ హాస్పిటల్‌లో చికిత్స పొందిన ఆయన.. సోమవారం ఉదయం ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయి ఇంటికెళ్లిన కొద్దిసేపటికే కన్నుమూశారు. భౌతికకాయాన్ని స్థానిక కేకే నగర్‌లోని ఆయన నివాసంలో చివరిచూపు కోసం ఉంచారు. కేరళకు చెందిన సూర్యకిరణ్... తమిళంలో 'మౌనగీతంగల్' అనే చిత్రం ద్వారా బాలనటుడిగా వెండితెరకు పరిచయమయ్యారు. 'సత్యం' సినిమాతో దర్శకుడిగా మారిన ఆయన... 'ధన 51', 'బ్రహ్మాస్త్రం', 'రాజుభాయ్', 'చాప్టర్6' వంటి చిత్రాలకు దర్శకత్వం వహించారు. హీరోయిన్ కళ్యాణిని ప్రేమించి పెళ్లి చేసుకున్న సూర్యకిరణ్... మనస్పర్థల కారణంగా విడిపోయారు.

చెన్నై, (ఆంధ్రజ్యోతి)

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/3iPZ2Zrలో చదవండి.

ఇది ఎన్నికల సినిమా కాదు

- యాటా సత్యనారాయణ

'నేను చరిత్రను తప్పుగా చెప్పలేదు. ఒకవేళ 'రజాకార్' సినిమా కోసం అలాంటి తప్పు చేస్తే నేను చరిత్రహీనుడిగా మిగిలిపోతాను' అని దర్శకుడు యాటా సత్యనారాయణ చెప్పారు. బాబీ సింహా, వేదిక, అనుష్య త్రిపాఠి, మకరంద్ దేశ్‌పాండే ప్రధాన పాత్రలు పోషించిన ఈ చిత్రాన్ని గూడూరు నారాయణ రెడ్డి నిర్మించారు. ఈ నెల 15న తెలుగుతో పాటు పలు భారతీయ భాషల్లో విడుదలవుతోంది. ఈ సందర్భంగా దర్శకుడు 'రజాకార్' విశేషాలను మీడియాకు వివరించారు. 'ఇది ఎన్నికల కోసం తీసిన సినిమా కాదు. రజాకార్ వ్యవస్థ పాల్పడిన దురాగతాలను తెరపై చూపించాను. గొడవలు సృష్టించేలా కథకు ఎలాంటి కల్పనలు జోడించలేదు. సినిమా చూశాక ఆ విషయం అందరూ అంగీకరిస్తారు. సెన్సార్ వాళ్లు 16 సందేహాలను వ్యక్తం చేశారు. వాటన్నింటికీ రుజువులు చూపించాను. మా నిర్మాత చరిత్రలో నిలిచిపోయే సినిమా చేద్దాం అన్నారు. అప్పుడు 'రజాకార్' చేద్దామని చెప్పాను. తెలంగాణకు 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చిందనుకుంటున్నారు. కానీ అది నిజం కాదు కదా. ఆ విషయం అందరికీ తెలియాలనే ఈ సినిమా చేశాను' అని ఆయన చెప్పారు.

దిక్సూచి
DIKSUCHI

ఎయిమ్స్‌లో నర్సింగ్ కోర్సులు

న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్)-డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశానికి విడివిడిగా నోటిఫికేషన్లు విడుదల చేసింది. నర్సింగ్, పారామెడికల్, మెడికల్ విభాగాల్లో ప్రోగ్రామ్‌లు అందుబాటులో ఉన్నాయి. ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. న్యూఢిల్లీ సహా ఇతర ఎయిమ్స్ క్యాంపస్‌లలో ప్రవేశాలు కల్పిస్తారు. అభ్యర్థులు ముందుగా కోర్సులో ప్రవేశం కోరుతూ ప్రాథమికంగా నమోదు చేసుకోవాలి. ఇందుకు సంస్థ అంగీకారం తెలుపుతూ కోడ్ పంపుతుంది. దీని ద్వారా తుది రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. తరవాత ధ్రువపత్రాల పరిశీలన ఉంటుంది. ఇది పూర్తయ్యాక ఎంట్రెన్స్ ఎగ్జామ్‌కు హాజరు కావాల్సిందిగా అభ్యర్థులకు అడ్మిట్ కార్డు పంపుతారు.

డిగ్రీ కోర్సులు

బీఎస్సీ(ఆనర్స్) నర్సింగ్, బీఎస్సీ నర్సింగ్(పోస్ట్ బేసిక్), బీఎస్సీ(పారామెడికల్ కోర్సులు) ప్రోగ్రామ్‌లు ఉన్నాయి.

అర్హత: బీఎస్సీ(ఆనర్స్) నర్సింగ్ కోర్సులో ప్రవేశానికి ఇంటర్మీడియెట్/ పన్నెండో తరగతి/తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. ఇంగ్లీష్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ ప్రధాన సబ్జెక్టులుగా కనీసం 55 శాతం మార్కులు సాధించి ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం మార్కులు వస్తే చాలు. బీఎస్సీ(పారామెడికల్) కోర్సుకు ఇంగ్లీష్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ/మేథమెటిక్స్ ప్రధాన సబ్జెక్టులుగా ఇంటర్/ పన్నెండో తరగతి/ తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. కనీసం 50 శాతం మార్కులు తప్పనిసరి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 45 శాతం చాలు. బీఎస్సీ నర్సింగ్ (పోస్ట్ బేసిక్) కోర్సుకు ఏదేని గ్రూపుతో ఇంటర్ ఉత్తీర్ణతతోపాటు డిప్లొమా(జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ) కోర్సు పూర్తిచేసి ఉండాలి. నర్సు, మిడ్‌వైఫ్‌గా స్టేట్ నర్సింగ్ కౌన్సిల్ గుర్తింపు తప్పనిసరి. పురుషులు మిడ్‌వైఫరీ ట్రెయినింగ్‌కు బదులు ఆర్నెల్ల వ్యవధి గల ఓటీ టెక్నిక్స్/ఆప్తాల్మిక్ నర్సింగ్/ లెప్రసీ నర్సింగ్/టీబీ నర్సింగ్/సైకియాట్రిక్ నర్సింగ్/న్యూరోలాజికల్ అండ్ న్యూరో సర్జికల్ నర్సింగ్/కమ్యూనిటీ హెల్త్ నర్సింగ్/క్యాన్సర్ నర్సింగ్/ఆర్థోపెడిక్ నర్సింగ్ కోర్సు పూర్తిచేసి ఉండాలి.

పీజీ కోర్సులు

ఎమ్మెస్సీ(నర్సింగ్), ఎమ్మెస్సీ కోర్సులు, ఎం.బయోటెక్నాలజీ ప్రోగ్రాములు ఉన్నాయి. ఎమ్మెస్సీ కోర్సుల్లో మెడికల్ అనాటమీ, మెడికల్ బయోకెమిస్ట్రీ, బయో ఫిజిక్స్, మెడికల్ ఫిజియాలజీ, మెడికల్ ఫార్మకాలజీ, రీ ప్రొడక్టివ్ బయాలజీ అండ్ క్లినికల్ ఎంబ్రియాలజీ, న్యూక్లియర్ మెడిసిన్ టెక్నాలజీ, కార్డియోవాస్క్యులర్ ఇమేజింగ్ అండ్ ఎండోవాస్క్యులర్ టెక్నాలజీ స్పెషలైజేషన్‌లు ఎంచుకోవచ్చు.

ముఖ్య సమాచారం

- **బేసిక్ రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ:** ఏప్రిల్ 4
- **కోడ్ జనరేషన్‌కు ప్రక్రియ ప్రారంభం:** మార్చి 12 నుంచి
- **కోడ్ జనరేషన్‌కు చివరి తేదీ:** ఏప్రిల్ 12
- **ఫైనల్ రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ:** ఏప్రిల్ 12
- **వెబ్‌సైట్:** aiimsexams.ac.in

'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/7orx27yలో చదవండి.

మైసూరు ఏఐఐఎస్‌హెచ్‌లో

అకడమిక్ ప్రోగ్రామ్‌లు

మైసూర్‌లోని ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్ (ఏఐఐఎస్‌హెచ్)- వివిధ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. డిప్లొమా, పీజీ డిప్లొమా, డిగ్రీ, పీజీ, స్పెషల్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌లు అందుబాటులో ఉన్నాయి.

డిప్లొమాలు : ప్రోగ్రామ్ వ్యవధి ఏడాది. హియరింగ్ ఎయిడ్ అండ్ ఇయర్ మౌల్డ్ టెక్నాలజీ, ఎర్లీ చైల్డ్‌హుడ్ స్పెషల్ ఎడ్యుకేషన్(హియరింగ్ ఇంపెయిర్‌మెంట్), హియరింగ్ లాంగ్వేజ్ అండ్ స్పీచ్ స్పెషలైజేషన్‌లు ఉన్నాయి. ఒక్కోదానిలో 30 సీట్లు ఉన్నాయి. హియరింగ్ లాంగ్వేజ్ అండ్ స్పీచ్ స్పెషలైజేషన్‌కు సంబంధించి సంస్థ స్టడీ సెంటర్లలో ఒక్కోదానిలో 28 సీట్లు ఉన్నాయి.

స్టడీ సెంటర్లు: పీజీఐఎంఈఆర్ డా.రామ్ మనోహర్ లోహియా హాస్పిటల్-న్యూఢిల్లీ, ఇందిరాగాంధీ మెడికల్ కాలేజ్-సిమ్లా, ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిజికల్ మెడిసిన్ అండ్ రీహాబిలిటేషన్(ఏఐఐ పీఆర్) -ముంబై. అర్హత వివరాలు త్వరలో ప్రకటిస్తారు.

పీజీ డిప్లొమా: ప్రోగ్రామ్ వ్యవధి ఏడాది. రెండు సెమిస్టర్లు ఉంటాయి. ఇందులో 12 సీట్లు ఉన్నాయి.

అర్హత: డిగ్రీ(ఆడియాలజీ/స్పీచ్ లాంగ్వేజ్ పాథాలజీ/స్పీచ్ అండ్ హియరింగ్/స్పెషల్ ఎడ్యుకేషన్ (హెచ్ఐ) ఉత్తీర్ణులై ఉండాలి. ఆర్‌సీఐ రిజిస్ట్రేషన్ తప్పనిసరి.

బ్యాచిలర్ ఆఫ్ ఆడియాలజీ అండ్ స్పీచ్ లాంగ్వేజ్ పాథాలజీ (బీఏఎస్ఎల్‌పీ):



ప్రోగ్రామ్ వ్యవధి నాలుగేళ్లు. ఈ ప్రోగ్రామ్‌లో 80 సీట్లు ఉన్నాయి.

బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్-స్పెషల్ ఎడ్యుకేషన్ (హియరింగ్ ఇంపెయిర్‌మెంట్): ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. ఇందులో నాలుగు సెమిస్టర్లు ఉంటాయి. మొత్తం 20 సీట్లు ఉన్నాయి. అకడమిక్ ప్రతిభ ఆధారంగా అడ్మిషన్స్ ఇస్తారు.

ఎమ్మెస్సీ: ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. నాలుగు సెమిస్టర్లు ఉంటాయి. స్పీచ్-లాంగ్వేజ్ పాథాలజీ, ఆడియాలజీ స్పెషలైజేషన్‌లు ఉన్నాయి. ఒక్కో స్పెషలైజేషన్‌లో 44 సీట్లు ఉన్నాయి. రీహాబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(ఆర్‌సీఐ) నిబంధనల ప్రకారం సంస్థ నిర్వహించే ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ ద్వారా ప్రవేశాలు కల్పిస్తారు.

మాస్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ స్పెషల్ ఎడ్యుకేషన్ (హియరింగ్ ఇంపెయిర్‌మెంట్): ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. నాలుగు సెమిస్టర్లు ఉంటాయి. ఈ ప్రోగ్రామ్‌లో 20 సీట్లు ఉన్నాయి. అడ్మిషన్ పొందిన అభ్యర్థులకు ఏడాదికి పది నెలలపాటు నెలకు రూ.650 స్టయిపెండ్ ఇస్తారు.

- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** మే 19
- **వెబ్‌సైట్:** www.aiishmysore.in

సిద్ధం అంటూ సామాన్యులపై యుద్ధం

- సభలకు రానివారిపై బెదిరింపులు, దాడులు హేయం
- మేదరమెట్లలో జగన్‌రెడ్డి బేలతనం బట్టబయలు
- సభకు రావొద్దంటూ మీడియాకి నోటీసులు దారుణం
- మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు


మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట అర్బన్, మార్చి 11 : సిద్ధం సభల పేరిట సీఎం జగన్‌రెడ్డి సామాన్యులపై యుద్ధం ప్రకటించారని మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. చిలకలూ రిపేట పట్టణంలోని తనక్యాంపు కార్యాలయంలో సోమవారం ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడుతూ.. మేదరమెట్ల సిద్ధం సభలో జగన్‌రెడ్డి బేలతనం బయట పడిందని, దౌర్జన్యాలు, లిక్కర్, పలావు పొట్లాల పంపిణీ ఎన్నిచేసినా జనం రావటం లేదనే జగన్ గ్రాఫిక్స్‌ను నమ్ముకున్నారని, ఆ విషయం బయట పడుతుందనే సభకు రావొ ద్దంటూ మీడియాకు నోటీసులు ఇచ్చారన్నారు. సభకు రాకపోతే ప్రభుత్వ పథకాలను నిలిపివేస్తామని బెదిరిస్తూ ప్రజలను బలవంతంగా సభలకు తరలిస్తున్నారని సభకు రాలేమన్న వారిపై వైసీపీ కార్యకర్తలు, బెదిరింపులకు, దాడులకు పాల్పడటం హేయమైన చర్యయని అన్నారు. సిద్ధం సభలో తన సొంత ఐ ప్యాక్ డ్రోన్ తిరిగినా, అది లోకేశ్ డ్రోన్ అంటూ హడలెత్తిపోయి జగన్ టీం నోరుజారి నాలుక కరుసుకుందని ఎద్దేవా చేశారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఆ పార్టీ నేతలు జేపులు నింపుకొని పేదలకు, సామాన్యులకు కష్టాలను మిగిల్చారన్నారు. ప్రజా ఆకాంక్ష మేరకే టీడీపీ, బీజేపీ, జనసేన ఒక్కటయ్యాయని, త్వరలో నియంతపాలన అంతం కాబోతుందని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

ఇద్దరు తహసీల్దార్ల బదిలీ

గుంటూరు, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): గుంటూరుజిల్లాలో ఇద్దరు తహసీల్దార్లను కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి బదిలీ చేశారు. ఇటీవలే ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నెల్లూరు నుంచి బదిలీపై వచ్చిన తహసీల్దార్ జీ రాఘవేంద్రరావుకు ఫిబ్రవరి 1న ప్రత్తిపాడుమండలంలో పోస్టింగ్ కల్పించారు. అలానే పద్మజ అనే మరో తహసీల్దార్‌కు ఫిరంగిపురం పోస్టింగ్ ఇచ్చారు. వారిద్దరు విధుల్లో చేరి 40 రోజులు అయినా తిరగకముందే పరస్పర బదిలీలు చేయడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. ప్రత్తిపాడు ఎమ్మెల్యే మేకతోటి సుచరిత ఈదఫా ఎన్నికల్లో తాడికొండ నుంచి పోటీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రత్తిపాడు నుంచి తాడికొండ నియోజకవర్గంలోని ఫిరంగిపురం మండలానికి తహసీల్దార్ బదిలీ జరగడం వెనక కచ్చితంగా వైసీపీ హస్తం ఉండి ఉండొచ్చన్న అనుమానాలు వ్యక్తమౌతున్నాయి.

ట్యాబులు తుస్..

- ఉమ్మడి జిల్లాలో 53 వేలకుపైగా ట్యాబుల పంపిణీ
- ఇచ్చిన రెండు నెలలకే సాంకేతిక సమస్యలు
- మరమ్మతుల కోసం ఇంజనీరింగ్ విద్యార్థులకు అప్పగింత
- కొలిక్కిరాని సమస్యలు.. నిరుపయోగంగా మూలకు..

పేద విద్యార్థులకు ట్యాబుల సాంకేతిక పరిజ్ఞానంలో విద్య అందిస్తున్నామంటూ ప్రచారం చేసుకునే ప్రభుత్వం క్షేత్రస్థాయిలో వాటి పనితీరు గురించి పట్టించుకోవడం లేదు. ట్యాబులు ఇచ్చి చేతులు దులుపుకోవడంతోనే తమపని ముగిసిందని ప్రభుత్వ పెద్దలు భావిస్తున్నారు. ఫలితంగా విద్యార్థులు ట్యాబులు ఇచ్చిన రెండు నెలలకే సాంకేతిక సమస్యలు తలెత్తి పనిచేయడం లేదు. దీంతో రోజువాటిని పాఠశాలకు తీసుకురావడం తప్పా వాటిని వినియోగించిన పరిస్థితి కనిపించడం లేదు.


సాంకేతిక సమస్యలతో పనిచేయని ట్యాబులతో విద్యార్థులు

గుంటూరు(విద్య), మార్చి 11: ఉమ్మడి గుంటూరు జిల్లాలో 8వ తరగతి చదివే 55,727 మంది విద్యార్థిని, విద్యార్థులకు ఈ ఏడాది జనవరిలో ట్యాబులు పంపిణీ చేశారు. ఇందులో పల్నాడు జిల్లాకు 31,215, గుంటూరు జిల్లాకు 12,232, బాపట్ల జిల్లాకు 12,125 ట్యాబులను బైజుస్ కంటెంట్‌తో అందజేశారు. అనంతరం కొంత కాలానికే ఆయా ట్యాబుల్లో సాంకేతిక సమస్యలు నెలకొన్నాయి. దీంతో ఉమ్మడి జిల్లాలో దాదాపు ప్రతి పాఠశాలలో డజన్ల సంఖ్యలో ట్యాబులు మూలన పడుతున్నాయి.

ట్యాబుల్లో సాంకేతిక సమస్యలుపరిష్కరించడానికి ఇంజనీరింగ్ విద్యార్థులకు గౌరవవేతనం అందజేసి నియమించుకున్నారు. కొన్ని స్కూల్స్‌ను ఒక క్లస్టర్‌గా చేసి ఆయా క్లస్టర్స్ పరిధిలోని పాఠశాలల్లో ఉన్న విద్యార్థులవద్ద ట్యాబుల్లో వచ్చేసాంకేతిక సమస్యలు పరిష్కరించడానికి ఏర్పాట్లు చేశారు. అయితే ట్యాబ్‌లలోని సమస్యలు పరిష్కరించడంలో ఇంజనీరింగ్ విద్యార్థులు సఫలం కాలేకపోతున్నారు. ఉపాధ్యాయుల వద్దనున్న ట్యాబ్‌లలో సాంకేతిక సమస్యలు వచ్చినా పట్టించుకునేవారే కరువయ్యారు. జిల్లాలో ట్యాబుల్లోవచ్చే సమస్యలు పరిష్కరించడానికి విద్యాశాఖలో ప్రత్యేకంగా ఒక కో-ఆర్డినేటర్‌ను నియమించారు. అయితే పాఠశాలవారీగా వివరాలు సేకరించి ఆయన ఇంజనీరింగ్ స్టూడెంట్స్‌కు వివరాలు అందజేస్తున్నారు. అయినా సమస్యలు పరిష్కారం కావడం లేదు

గుంటూరు సమీపంలోని జడ్పీ స్కూల్స్‌లో దాదాపు నెల రోజుల నుంచి ట్యాబులు పనిచేయడం లేదు. ఉపాధ్యాయుల ట్యాబులు పనిచేయక పోవడంతో సాధారణ పద్ధతుల్లోనే బోధన అందిస్తున్నారు. గుంటూరు నగరంలోని 10పైగా ఉన్న మున్సిపల్ స్కూల్స్‌లో ఒక్కో స్కూల్‌లో పదికిపైగా ట్యాబుల్లో సాంకేతికసమస్యలు వచ్చిపని చేయడం లేదు.

గత ఏడాది ఇచ్చిన ట్యాబుల్లో 50 శాతం పనిచేయడం లేదు

జిల్లాలో గత ఏడాది 8వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు దాదాపు 10 వేలకు పైగా ట్యాబులు ఇచ్చారు. వాటిల్లో దాదాపు సగం వరకు పనిచేయడం లేదు. కొన్ని ట్యాబుల్లో ,ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాం, రీల్స్ వంటి యాప్స్‌తో పాటు అశ్లీల వీడియోలు ఉన్నట్లు గత ఏడాది గుర్తించారు. ఇలా పర్యవేక్షణ లేకపోవడంవలనే ఇటువంటి పరిస్థితి నెలకొందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు పని ఒత్తిడితో పూర్తిస్థాయిలో టీచర్ల పర్యవేక్షణ కొరవడింది.

ప్రజల విశ్వాసం కోల్పోయిన జగన్‌రెడ్డి


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యేలు జీవీ, మక్కెన

- రూ. లక్ష కోట్లు సబ్‌ప్లాన్ నిధుల దారిమళ్లింపు..
- హామీలు మరిచి అబద్ధాలు గుప్పిస్తున్న జగన్‌రెడ్డి
- విలేకరులతో మాజీ ఎమ్మెల్యేలు జీవీ, మక్కెన

వినుకొండ, మార్చి11: ఎన్నికలు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైన జగన్‌రెడ్డి, 99 శాతం హామీలను అమలు చేశానని అబద్ధాలను గుప్పిస్తున్నాడని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ.ఆంజనేయులు అన్నారు. వినుకొండలోని టీడీపీ కార్యాలయంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునతో కలసి జీవీ విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ.. మాట్లడుతూ సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్‌లో నాడు చంద్రబాబునాయుడు 19 శాతం ఖర్చు చేస్తే, వైసీపీ పాలనలో జగన్‌రెడ్డి కనీసం 15 శాతం కూడా ఖర్చు చేయలేదని ఆరోపించారు. ప్రతి ఏటా జాబ్ కేలండర్ విడుదల, మూడు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెప్పి గడిచిన ఐదేళ్లలో ఒక్క నోటిఫికేషన్ ఇవ్వకుండ నిరుద్యోగులను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే సీపీఎస్ రద్దు చేస్తానంటూ జీపీఎస్ తీసుకొచ్చి ఉద్యోగులను దగా చేశారన్నారు. అంగన్‌వాడీల జీతాల పెంపు హామీని అమలు చేయాలని ఆందోళన చేసిన అంగన్‌వాడీలు, హెల్పర్లపై పోలీసులతో దాడులు చేయించారన్నారు. తొమ్మిదిసార్లు విద్యుత్ చార్జీలు పెంచి రూ.64 వేల కోట్లు భారాన్ని ప్రజలపై మోపి పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజల నడ్డి విరిశారన్నారు. నూతన ఇసుక పాలసీ అంటూ 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికుల పొట్టకొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటిపన్ను, చెత్తపన్ను పేరుతో పేదలను దోచుకుతున్నారని, ఒక చేత్తో ఇచ్చినట్లు ఇచ్చి మరోచేత్తో అన్నింటినీ దోచుకున్నారని ఎద్దేవా చేశారు. ఎస్సీఎస్టీబీసి మైనార్టీ సబ్‌ప్లాన్ నిధులు లక్షల కోట్లు దారి మళ్లించి పేదలకు అన్యాయం చేశారన్నారు. 14లక్షల అసైన్డ్‌మెంట్ భూములను వైసీపీ నేతలు శక్తులు కబ్జా చేశారని, ప్రశ్నించిన దళిత, బడుగు బలహీనవర్గాల పై దాడులు అక్రమ కేసులు పెట్టి వైసిపి దుర్మార్గాలకు పాల్పడిందని అన్నారు.

మక్కెన మాట్లాడుతూ.. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో రాష్ట్రానికి టీడీపీ, జనసేన, బీజేఈ కూటమి కలయిక ఎంతో అవసరమని అన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రాబోతుందని, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేంద్రం సహకారం అవసరమన్నారు.

రాష్ట్రంలో ఆర్యవైశ్యుల స్ఫూర్తి ప్రదాత అయిన మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య విగ్రహం ఏర్పాటును గుంటూరులో వైసీపీ నేతలు అడ్డుకోవడాన్ని జీవీ, మక్కెనలు ఖండించారు. కూటమి అధికారంలోకి రాగానే రాజదాని కేంద్రంతో పాటు నర్సరావుపేట, వినుకొండలో రోశయ్య కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో రొడ్డ వీరాంజనేయరెడ్డి, పువ్వాడ వెంకటకృష్ణ, మోటమర్రి నరసింహరావు, పెండ్యాల శ్రీను,గుడివాడ గుర్నాదం, రెడ్డి వెంకటరత్నం, తదితరులు పాల్గొన్నారు.

క్వింటాకు రూ.11 వేలు పరిహారం ఇవ్వాలి

- కోల్డ్‌స్టోరేజ్ యజమాని ఇంటి వద్ద పసుపు రైతుల నిరసన


కోల్డ్ సోరేజ్ యజమాని ఇంటి వద్ద నిరసన తెలుపుతున్న పసుపు రైతులు

గుంటూరు(తూర్పు), మార్చి11: క్వింటాను రూ. 11 వేలు నష్ట పరిహారం చెల్లించి తమకు న్యాయం చేయాలంటూ గుంటూరు చంద్రమౌళినగర్‌లోని దుగ్గిరాల కోల్డ్‌స్టోరేజ్ యజమాని శ్యాంబాబు ఇంటి వద్ద సోమవారం పసుపు రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో బయటకు వచ్చిన శ్యాంబాబుతో రైతులు వాగ్వాదానికి దిగారు. అగ్ని ప్రమాదం జరిగి 2 నెలలు గడిచినా ఇంతవరకు బాధిత రైతులను పరామర్శించక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కోల్డ్‌సోర్ట్‌జ్‌కు రెండు పేర్లతో బీమా ఎందుకు చేసారని, నివేదిక ఇచ్చిన తర్వాత మరలా 20వేల బస్తాలను జాబితాలోకి ఎందుకు చేర్చారని నిలదీశారు. దాదాపు 700 మంది పసుపు రైతులకు రూ.100 కోట్లు మేర నష్టం వాటిల్లిందని, కానీ అధికారులు రూ.40 కోట్లుకు మాత్రమే బీమా ఉందని చెప్పడంపై సమాధానం చెప్పాలన్నారు. రైతుల ఆందోళనపై స్పందించిన శ్యాంబాబు రైతుల డిమాండ్లపై తన కుటుంబ సభ్యులతో చర్చించి రెండు రోజుల్లో నిర్ణయం చెబుతామని హామీ ఇచ్చారు. దీంతో రైతులు ధర్నాను విరమించారు. బాపట్ల రైతు సంఘ నేతలు వెంకట్రామయ్య మాట్లాడుతూ రెండు రోజుల్లో నిర్ణయం తెలపకపోతే భవిష్యత్తు కార్యచరణ రూపొందిస్తామని స్పష్టం చేశారు. ధర్నాలో రైతు సంఘ నాయకులు చిన రామిరెడ్డి, సురేంద్ర, భాస్కరరెడ్డి, శ్రీహరి, రైతులు పాల్గొన్నారు.


విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

అవకాశాలను ఉపయోగించుకోండి

- విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య
- ఘనంగా ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ ఫెస్టివల్

గుంటూరు(విద్య),మార్చి 11: విదేశాల నుంచి వచ్చిన విద్యార్థులు భారతదేశంలో విస్తృతంగా పర్యటించడంతోపాటు ఇక్కడి అవకాశాలను ఉపయోగించుకోవాలని విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య సూచించారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డీన్ ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ ఆఫీస్ ఆధ్వర్యంలో 'ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ ఫెస్టివల్'ను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 12 దేశాలకి చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ విదేశీ విద్యార్థులు వారి దేశానికి, భారతదేశానికి మధ్య బలమైన సంబంధాలను నిర్మించడానికి రాయబారులుగా మారవచ్చునని సూచించారు. కార్యక్రమంలో వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ ,రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ద్రోహి జగన్ రెడ్డి

- టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం.ధారునాయక్

గుంటూరు, మార్చి 11 : గత టీడీపీ హయాంలో కళకళలాడిన గిరిజన జీవితాలు వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత దుర్భిక్షానికి గురి కావాల్సింది వచ్చిందని ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ధారునాయక్ ఆందోళన వ్యక్తం చేశారు. జగన్ మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత గిరిజనులకు సంబంధించి 16 సంక్షేమ పథకాలు రద్దు చేయడమే కాకుండా వాళ్ల పైన అక్రమంగా హత్య కేసులు బనాయించడం జరిగిందన్నారు. అధికారం రాక ముందు నా ఎస్టీలు, నా బంధువులు అనిచెప్పి అనంతరం ఎస్టీలను పట్టించుకోకుండా గాలికి వదిలేశారన్నారు. గిరిజన గ్రామాల్లో తాగేనీటి సమస్య అధికంగావున్నా పట్టించుకునే నాధుడే లేడన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు వాడుకొని గిరిజనులకు మొండి చేయి చూపిస్తున్నారన్నారు. బీఏఎస్ స్కీమును తీసివేయడంతో 17వేల మంది గిరిజన విద్యార్థులు విద్యకు దూరమయ్యారన్నారు. గతంలో ల్యాండ్ పర్చేజ్ స్కీంను కూడా రద్దు చేశారన్నారు. ఇది గిరిజన వ్యతిరేక ప్రభుత్వమని, గిరిజనుల ఫుడ్ బాస్కెట్ పథకాన్ని రద్దు చేసి మూడు లక్షల 77 వేల మంది పొట్ట కొట్టాడన్నారు. ఇలాంటి దుర్మార్గ ప్రభుత్వానికి రానున్న ఎన్నికలలో బుద్ధి చెప్పాలన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక ప్రభుత్వమని గిరిజనులు గ్రహించారన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఐదుమంది గిరిజనులకు కూడా సబ్సిడీ రుణాలు మంజూరు చేసిన పాపానపోలేదన్నారు. టీడీపీ ప్రభుత్వంలో కార్పొరేషన్ ద్వారా అమలుచేసిన గిరిజన సంక్షేమ పథకాల లబ్ధిదారులతో జిల్లా గిరిజన సంక్షేమ కార్యాలయాలు కలకల లాడగా నేడు జగన్ పాలనలో మూతపడాయన్నారు. మీరు ఎన్ని సిద్ధం సభలు పెట్టినా జగన్ ప్రభుత్వాన్ని ఓడించటానికి గిరిజనులు సిద్ధంగా ఉన్నారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

విద్యుత్ షాక్‌తో బాలుడి మృతి

చిలకలూరిపేట, మార్చి 11 : చిలకలూరిపేట పట్టణంలోని డైకిమెన్ కాలనీలో విద్యుత్ షాక్‌కు గురై మార్పూరి భవానీ శంకర్ (10) అనే బాలుడు మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం పట్టణంలోని ఒక ప్రైవేట్ స్కూల్‌లో 4వ తరగతి చదువుతున్న ఈ బాలుడు శనివారం పక్కింటి డాబాపై స్నేహితులతో కలసి ఆడుకుంటున్నాడు.ప్రమాదవశాత్తు డాబా పక్కనే విద్యుత్ తీగలకు ఈ బాలుడి చేతులు తాకడంతో విద్యుత్‌షాక్‌కు గురై తీవ్రంగా గాయపడ్డాడు. బాలుడిని గుంటూరు జీజీహెచ్‌లో చేర్పించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. బాలుని తండ్రి సీతయ్య ఫిర్యాదుమేరకు అర్బన్ ఎస్ఐ సుమన్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

జిల్లా గ్రంథాలయ కార్యదర్శిగా సుబ్బరత్నమ్మ

గుంటూరు(తూర్పు), మార్చి11: ఉమ్మడి జిల్లా గ్రంథాలయ కార్యదర్శిగా వంకదారి సుబ్బరత్నమ్మ నియమితులైయ్యారు. ఈమేరకు గుంటూరు, అరండల్‌పేటలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సోమవారం ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సుబ్బరత్నమ్మను జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ బత్తుల దేవానంద్, సీనియర్ అసిస్టెంట్ సీతారామయ్య సిబ్బంది చిన్నపరెడ్డి, దుర్గారెడ్డి, బ్రహ్మయ్య, కంపా శ్రీను తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.33
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	111, 119,130
చికెన్ విత్ స్కిన్	210.00
చికెన్ స్కిన్ లెస్	220.00


మాట్లాడుతున్న కన్నా లక్ష్మీనారాయణ, పక్కన ఎంపీ శ్రీకృష్ణ దేవరాయులు

వ్యాపారుల సమస్యలను పరిష్కరిస్తాం

- సత్తెనపల్లి కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ
- వ్యాపారులతో ఆత్మీయ సమావేశం.. హాజరైన ఎంపీ శ్రీకృష్ణదేరాయులు

సత్తెనపల్లి, మార్చి 11: టీడీపీ, జనసేన, బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వ్యాపారుల సమస్యలను పరిష్కరిస్తామని సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం పట్టణంలోని కాకతీయ కళ్యాణ మండపంలో ఫెర్టిలైజర్స్ సీడ్స్ డీలర్స్ డిస్ట్రిబ్యూటర్స్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కన్నా మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వం అన్ని వర్గాలపై ఆర్థిక భారాలు మోపిందన్నారు. వ్యాపారులను అదనపు ట్యాక్స్‌ల రూపంలో నష్ట పరిచిందన్నారు. జగన్ పాలకుడిగా పనికి రాడన్నారు. కల్తీమద్యం తాగుతున్న ఎంతో మంది మరణిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి కూల్చేందుకు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని గెలిపించాలని ప్రజలకు సూచించారు. ఎంపీ లావు శ్రీకష్ణ దేవరాయలు మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వం వ్యాపారులపై దాడులు చేస్తూ కేసులు నమోదు చేసిందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే వ్యాపారులు అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసి రైతులకు సకాలంలో నీరందించేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో ఆళ్ళ రాఘవ, పూజల నాగేశ్వరరావు, బీ వెంకటేశ్వర్లు, పొట్టి శ్రీనివాసరావు, షేక్ బాషా, యాళం కోటేశ్వరరావు, రాఘవేంద్రరావు, పలువురు వ్యాపారులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో కూటమి విజయం ఖాయం

- ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్


జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్‌తో ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

రేపల్లె, మార్చి 11: రాష్ట్రంలో ఎన్డీయే కూటమి టీడీపీ, జనసేన కూటమివిజయం ఖాయమని రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. సోమవారం ఉండవల్లిలోని చంద్రబాబునాయుడు నివాసంలో జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌ను ఎమ్మెల్యే అనగాని కలిశారు. ఈసందర్భంగా అనగాని మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ పాలనతో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని, ఒక్క ఛాన్స్ అని అధికారం ఇస్తే రాష్ట్రాన్ని అప్పులపాలు చేశాడని మండిపడ్డారు. యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ నేపథ్యంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్పడి రానున్న ఎన్నికల్లో విజయం సాధించటం తథ్యమన్నారు. అనంతరం ప్రస్తుత రాజకీయాలపై పవన్ కల్యాణ్‌తో చర్చించారు.


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

పల్నాడు ఆత్మాభిమానం గెలవాలి

- మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

పిడుగురాళ్ల, మార్చి 11: 'గురజాల ప్రజల ఆత్మాభిమానం గెలవాలి, కాసు మహేష్‌రెడ్డి అహంకారం ఓడిపోవాలని ప్రజలు కోరుకుంటున్నారు' అని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం పిడుగురాళ్లలోని ఓ కల్యాణ మండపంలో పట్టణ కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న యరపతినేని మాట్లాడుతూ.. కార్పెంటర్ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించామని, టీడీపీ అధికారంలోకి వచ్చాక ఆదరణ పథకాన్ని అమలులోకి తీసుకొచ్చి పనిముట్లు అందజేస్తామన్నారు. యరపతినేని శ్రీనివాసరావు కూడా మీ కుటుంబ సభ్యుడేనని, టీడీపీ జనసేన ఉమ్మడి అభ్యర్థిగా వున్న తనకు ఓటువేసి పల్నాడు ఆత్మాభిమానం గెలిచేలా చూడాలన్నారు. కొవిడ్ సమయంలో కార్పెంటరీ కార్మికులకు పనులులేక పస్తులుంటే అధికార పార్టీలోని ఏ ఒక్కరూ పట్టించుకోలేదన్నారు. పైగా ఇసుక పాలసీ పేరుతో ఇసుకకు కృత్రిమ కొరత సృష్టించి, లక్షలాది మంది కార్మికులకు పనులు లేకుండా చేసి, వారి పొట్టకొట్టారన్నారు. ఈ విషయాలన్నింటినీ భవన నిర్మాణరంగంపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులు ఎవరూ మర్చిపోలేదన్నారు. ఇప్పుడు మరోమారు ఇంకో ఛాన్స్ ఇవ్వండి అంటూ వస్తున్న మరోసారి మరోఛాన్స్ అంటూ మభ్యపెట్టేందుకు మనముందుకు వస్తున్నారని, అలా వచ్చే వారికి ఓటు వెయ్యవద్దని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఖాదర్‌వలి, ఖాశింసైదా, సుతారు నాగమల్లేశ్వరరావు, మల్లెం నాసరయ్యాచారి, పదిర బ్రహ్మయ్య, మిరియాల బ్రహ్మం, యరగాని వెంకట్, తదితరులు పాల్గొన్నారు.


మందడం రైతు ధర్నా శిబిరంలో నినాదాలు చేస్తున్న రైతులు

అమరావతి పతనం కోసం వైసీపీ విశ్వప్రయత్నం

- 1546వ రోజుకు చేరుకున్న రైతుల దీక్షలు, ఆందోళనలు

తుళ్లూరు, మార్చి 11: ప్రజా సమస్యలను గాలికొదిలేసి రాజధాని అమరావతి పతనం కోసం సీఎం జగన్‌రెడ్డి, వైసీపీ నేతలు ఈ ఐదేళ్ల విశ్వప్రయత్నం చేశారని, ఎవరెన్ని కుట్రలకు పాల్పడినా ప్రజా రాజధానిని ఎవరూ ఆపలేరని, ఎప్పటికి ముమ్మాటికి రాష్ట్ర రాజధాని అమరావతేనని ధర్నా శిబిరంలో దీక్షల్లో పాల్గొన్న రైతులు స్పష్టం చేశారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతుకూలీలు, మహిళలు చేస్తున్న ఆందోళనలు సోమవారం నాటికి 1546వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రైతు ధర్నా శిబిరాల నుంచి పలువురు మాట్లాడుతూ.. సీఎం జగన్‌రెడ్డి ప్రతిపాదించిన మూడు రాజధానులు ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడానికే తప్ప రాష్ట్రాభివృద్ధి కోసం కాదన్నారు. టీడీపీ ప్రభుత్వంలో దాదాపు 10వేల కోట్లతో అమరావతి అభివృద్ధి పనులు జరిగాయన్నారు. సకల సౌకర్యాలతో అందరికి సమానదూరంలో ఉన్న అమరావతిని నిర్వీర్యం చేసి సీఎం జగన్‌రెడ్డి పైశాచకానందం పొందుతున్నాడని ఆరోపించారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. దీపాలు వెలిగించి బిల్డ్ అమరావతి, జై ఆంధ్రప్రదేశ్ అంటూ నినాదాలు చేశారు. రాజధాని 29 గ్రామాలతో పాటు, తాడికొండ మంగళగిరి నియోజకవర్గాలలో రైతుల ఆందోళనలు కొనసాగాయి.

1,33,776 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు సోమవారం 1,44,196 మిర్చిటిక్కీలు విక్రయానికి రాగా అందులో 1,33,776 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ జాయింట్ డైరెక్టర్ కాకుమాను శ్రీనివాసరావు తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 1,00,209 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయల ధరలు ఈ విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	10000	19500
నెంబరు. 5	10500	15500
273	11000	13500
341	9000	18200
4884	10000	17600
సూపర్ 10	13000	15700
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	8000	20700
బ్యాడిగి	10000	20500
దేవనూరు డీలక్స్	10000	17500
తెల్లకాయలు	5000	12500

బాపట్ల వార్తలు



జడ్పీటీసీ వేణుగోపాల్‌రెడ్డిని అభినందిస్తున్న వేగేశన నరేంద్రవర్మ

టీడీపీ గెలుపునకు యువత కృషి చేయాలి

టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ

కర్లపాలెం, మార్చి 11: బాపట్ల నియోజకవర్గంలో టీడీపీ విజయానికి రెడ్డి సామాజికవర్గంతోపాటు అన్ని వర్గాల యువత నడుం బిగించాలని టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ పిలుపునిచ్చారు. కర్లపాలెం టీడీపీ కార్యాలయంలో జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్‌రెడ్డి జన్మదిన కేక్‌ను కట్ చేసి ఆయనకు నరేంద్రవర్మ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి నామన వెంకటశివన్నారాయణ, మండలాధ్యక్షుడు గొట్టిపాటి శ్రీకృష్ణ, చిలకల సురేంద్ర, టీడీపీ నాయకులు నక్కల వెంకటస్వామి, ఏపూరి భూపతిరావు, పిట్ల వసంతరెడ్డి, రావి రాంబాబురెడ్డి, పానుగంటి సురేష్‌బాబు, టీడీపీ, జనసేన మండల నాయకులు పాల్గొన్నారు.

ప్రజలకు భరోసా కల్పించేందుకే కవాతు

ఎస్పీ వకుల్ జిందాల్



బాపట్ల పురవీధులలో కేంద్ర బలగాలతో మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్న పోలీసుయంత్రాంగం

బాపట్ల, మార్చి 11: ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటుహక్కును వినియోగించుకోవాలని ఎస్పీ వకుల్ జిందాల్ సూచించారు. ప్రజలకు భద్రత, భరోసా కల్పించేందుకు సోమవారం మార్చ్‌ఫ్లాగ్ నిర్వహించారు. ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని పలు పోలీసుస్టేషన్‌ల పరిధిలో కేంద్రసాయుధ బలగాలతో మార్చ్‌ఫ్లాగ్ నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించటమే లక్ష్యంగా ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. పట్టణంలోని ఉప్పరపాలెం, డీఎంపల్లి తదితర ప్రాంతాలలో డీఎస్పీ సి.హెచ్.మురళీ కృష్ణ ఆధ్వర్యంలో పట్టణ సీఐ యు.శ్రీనివాసులు కేంద్ర బలగాలతో మార్చ్‌ఫ్లాగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు జరిగే అవకాశం ఉంటే 100, 112 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలు ధైర్యంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

రేపల్లె, మార్చి 11: నియోజకవర్గ పరిధిలోని ఓటర్లు ధైర్యంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని రేపల్లె డీఎస్పీ మురళీకృష్ణ అన్నారు. సోమవారం పట్టణంలో నియోజకవర్గ పరిధిలోని సీఐలు, ఎస్ఐలు, మిలటరీ సిబ్బందితో మార్చ్‌పాస్ట్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునేందుకు పూర్తిస్థాయిలో శాంతిభద్రతలు కల్పించేందుకు పోలీసులు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పట్టణ సీఐ నజీర్‌బేగ్, సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు, పోలీసులు, మిలటరీ సిబ్బంది పాల్గొన్నారు.

బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీగా విఠలేశ్వర్



ఎస్పీ వకుల్ జిందాల్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్

బాపట్ల, మార్చి 11: బాపట్ల జిల్లా నూతన అడిషనల్ ఎస్పీగా టీపీ విఠలేశ్వర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఎస్పీ వకుల్‌జిందాల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈయన విజయవాడ ఏసీబీ విభాగంలో విధులు నిర్వహిస్తూ ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీగా వచ్చారు.

ఎలక్టోరల్ బాండ్ల వివరాలు ఎస్‌బీఐ వెల్లడించాలి

సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి



ఎస్‌బీఐ ఎదుట నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

బాపట్లటౌన్, మార్చి 11: ఎలక్టోరల్ బాండ్ల వివరాలను స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా వెంటనే వెల్లడించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి అన్నారు. సోమవారం సీపీఎం నాయకులతో కలిసి బాపట్ల ఎస్‌బీఐ ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాలను ఎస్‌బీఐ అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఎస్‌బీఐ 116 రోజుల సమయం కావాలని కోరటం కేంద్రంలో బీజేపీకీ అనుకూలంగా వ్యవహరిస్తున్నట్లు ఉందని విమర్శించారు. బీజేపీ ఎన్నికల సమయంలో బాండ్ల రూపంలో రూ.6,565కోట్లు విరాళాలుగా సేకరించిందన్నారు. రాజకీయ అవినీతిని చట్టబద్ధం చేసేందుకే బీజేపీ ఎన్నికల బాండ్ల పథకాన్ని రూపొందించిందన్నారు. ఈ పథకం రాజ్యాంగానికి విరుద్ధమని సుప్రీంకోర్టు రద్దు చేసిందన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లానాయకులు సి.హెచ్. గంగయ్య, ముజుందార్, బాబురావు, నూతలపాటి కోటేశ్వరరావు, భాస్కరరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మోదుకూరులో మురుగునీటి సమస్యపై దళితుల ఆందోళన

చుండూరు మార్చి 11: మురుగునీటి సమస్యను పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని మోదుకూరు దళితవాడకు చెందిన దళితసంఘ నాయకులు గ్రామ పంచాయతీ వద్ద సోమవారం ఆందోళన నిర్వహించారు. అధికారపార్టీకి చెందిన గ్రామపెద్దలు కొందరు దళితవాడలో ఏళ్ళ తరబడి ఉన్న మురుగునీటి సమస్యను పరిష్కరించకుండా అడ్డుపడుతున్నారని, దీనికి పంచాయతీ అధికారులు కూడా సహకరిస్తున్నారని ఆరోపించారు. గ్రామంలో మురుగునీటి కాల్వలు ఏర్పాటుచేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. రోడ్లపై మురుగు పారుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని, దీనివలన ఈ ప్రాంతవాసులు తరచూ అనారోగ్యసమస్యలు ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. దీనిపై జిల్లా ఉన్నతాధికారులకు నాయకులు విన్నవించగా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో నాయకులు ధర్నా విరమించారు.

దాడిపై కేసు నమోదు

కొల్లూరు, మార్చి 11: రెండు సామాజికవర్గాల మధ్య జరిగిన ఘర్షణను అడ్డుకునేందుకు వెళ్లిన తనపై కత్తితో దాడిచేసి గాయపరిచారంటూ బెకమక యేసుబాబు ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ రవీంద్రబాబు సోమవారం తెలిపారు. ఆదివారం రాత్రి కొల్లూరుకి చెందిన యేసుబాబు తన ఇంటి నుంచి బజారుకు వస్తుండగా గ్రోమోర్ సెంటర్ వద్ద పవన్, అతని సోదరుడు, బాబీ, సాయి, గోపి మరో వ్యక్తి తనను కులంపేరుతో దూషించి కోడికత్తితో గాయపరిచారని వైద్యశాల నుంచి పోలీసులకు ఫిర్యాదు అందింది. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నిర్దేశిత గడువులోగా అర్జీలను పరిష్కరించాలి

కలెక్టర్ పి.రంజిత్‌బాషా



ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న కలెక్టర్ పి.రంజిత్‌బాషా

బాపట్ల, మార్చి 11: స్పందనలో వచ్చే ప్రతి అర్జీలని నిర్దేశించిన గడువులోగా అధికారులు పరిష్కరించాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు వారి సమస్యలను పరిష్కరించాలంటూ అర్జీలను అందించారు. తన పరిధిలోని వాటికి సంబంధితాధికారులకు ఆదేశాలను జారీ చేస్తూ కలెక్టర్ పరిష్కారమార్గం చూపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర భూసర్వే త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అధికారులు చిత్తశుద్ధితో ప్రజలకు సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమానికి 85 అర్జీలు వచ్చాయి. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.హెచ్.శ్రీధర్, డీఆర్వో సి.హెచ్.సత్తిబాబు, ఆర్డీవో జి.రవీందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఆర్‌సీ భూములను అక్రమించినవారిపై చర్యలు తీసుకోవాలి

బాపట్లరూరల్, మార్చి 11: బాపట్ల జిల్లా పొన్నూరు మండలం పోతర్లంక గ్రామ రెవెన్యూ పరిధిలోని రావిలంక గ్రామంలో ఉన్న ఆర్‌సీ భూములను కొంతమంది ఆక్రమించుకొని సాగుచేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలంటూ సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన కార్యక్రమంలో గ్రామస్తులు కలెక్టర్‌కు అర్జీని అందజేశారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ రావిలంక గ్రామంలో సర్వేనెం.310ఎ,బి,సి,డిలో 318 ఎకరాల ఆర్‌సీ భూములు ఉన్నాయన్నారు. పోతర్లంకకు చెందిన కొంతమంది సొసైటీకి సంబంధంలేని కొన్ని గ్రామాలవారు సుమారు 30 ఎకరాల ఆర్‌సీ భూములు ఆక్రమించి సాగు చేస్తున్నారు. సొసైటీ పరిధిలోని ఆర్‌సీ భూములను ప్రస్తుతం, గతంలో ఆక్రమించి సాగు చేస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలని సొసైటీ పెద్దలు కోరారు. ఈ కార్యక్రమంలో టి.కృష్ణమోహన్, పి.నాగమల్లేశ్వరరావు, జి.రామారావు, జి.సుదర్శన్, కె.రామారావు, కె.యాకోబు, కె.వెంకటేశ్వరరావు ఉన్నారు.

శాశ్వత శ్మశాన స్థలం ఏర్పాటుచేయాలి..

బాపట్ల మండలం మూలపాలెం గ్రామం గాదె వెంకటకాలనీలోని కాలనీవాసులకు శాశ్వత శ్మశానస్థలం కొరకు గ్రామస్తులు స్పందనలో కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు విలేకర్లతో మాట్లాడుతూ తమ కాలనీకి ఇంతవరకు శాశ్వత శ్మశానవాటిక స్థలం లేక ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. కార్యక్రమంలో దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ కోఆర్డినేటర్ రామలక్ష్మీ, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ మెంబర్ గుదే రాజారావు, బాపట్ల జిల్లా అఖిలభారత దళిత గిరిజన సంక్షేమసంఘం అధ్యక్షుడు పత్రి కోటయ్య పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతి

● ఎన్నికల ప్రచారంలో ఆనందబాబుకు ఘనస్వాగతం



ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి మాట్లాడుతున్న ఆనందబాబు

అమృతలూరు, మార్చి 11: 2019లో ఒక్క ఛాన్స్ అంటూ గద్దెనెక్కిన జగన్మోహనరెడ్డి పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి నక్కా ఆనందబాబు అన్నారు. సోమవారం వేమూరు నియోజకవర్గంలోని అమృతలూరు మండలం, కూచిపూడిలో గ్రామ తెలుగుయువత ఆధ్వర్యంలో ఆనందబాబు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత కూచిపూడి లాకుల నుంచి బైక్ ర్యాలీగా ఆయనను గ్రామంలోకి తోడ్కొని వచ్చారు. ప్రచారంలో భాగంగా పలు కూడళ్లలో మహిళలు పెద్ద ఎత్తున ఆయనకు పూలమాలలు, పుష్పగుచ్ఛాలు అందించి హారతులు పట్టారు. అడుగడుగునా ఆయనకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభించింది. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ దళితుల ఓట్లతో గద్దెనెక్కిన జగన్ దళితులకే వెన్నుపోటు పొడిచారన్నారు. బాబు సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తూ ఓట్లను అభ్యర్థించారు. తన హయాంలో నియోజకవర్గంతో పాటు కూచిపూడి గ్రామంలో కూడా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశానన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఓటమి భయంతో ఇక్కడి నుంచి పారిపోయాడన్నారు.ఉమ్మడి అభ్యర్థిగా తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎస్సీ కాలనీలో రూ.50లక్షలతో కమ్యూనిటీ హాలు, క్రిస్టియన్, మైనారిటీ నిధులతో చర్చి నిర్మాణం, గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను కూడా చేపడతామని హామీ ఇచ్చారు. ప్రచారంలో భాగంగా ప్రత్యేక ప్రార్థనలు, పూజలు నిర్వహించారు. బి.ఆర్.అంబేద్కర్, సుభాష్ చంద్రబోస్, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రచారంలో జనసేన పార్టీ నాయకురాలు సోమరౌతు అనురాధ, బ్రహ్మేశ్వరరావు, టీడీపీ నాయకులు యలవర్తి బ్రహ్మానందం, శరణుగిరి శేషగిరి, గొట్టిపాటి గంగాధర్, తుమ్మల కిషోర్, యలమంచిలి జగన్మోహనరావు, తుమ్మల భుజంగరావు, మట్లపూడి జయపాల్, యలవర్తి అనీల్, జగదీష్, వెంకట్, రఘుబాబు, మాన్యం కృష్ణమూర్తి, ఎం.అర్జున్, నియోజకవర్గ నాయకులు జొన్నలగడ్డ విజయబాబు, తమ్మా శివారెడ్డి, బీఎస్‌కే ప్రసాద్, డాక్టర్ కనగాల మధుసూదనప్రసాద్, బండారు సూరిబాబు, వేమూరి మురళీకృష్ణ, అమిరినేని రవి, కొల్లూరు శ్రీధర్, టీడీపీ, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.



కూచిపూడిలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఆనందబాబు తనయుడు అఖిలేష్

తండ్రి కోసం తనయుడు ప్రచారం

అమృతలూరు, మార్చి 11: టీడీపీ, జనసేన వేమూరు నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి నక్కా ఆనందబాబు తనయుడు తన తండ్రి కోసం ప్రచారబాట పట్టాడు. సోమవారం కూచిపూడి గ్రామంలో గ్రామ తెలుగు యువత ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి బాబు సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు. తన తండ్రి ఆనందబాబు హయాంలో గ్రామంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు దృష్టిలో ఉంచుకుని మరోసారి సైకిల్ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు.

మండల పరిషత్ సమావేశంలో వైసీపీ ఎంపీటీసీ నిరసన

● కొంతమంది ఎంపీటీసీలకే నిధులు మంజూరు చేస్తున్నారు.. ● అధికారులు, ప్రజాప్రతినిధులపై తాండ్ర ధ్వజం



సమావేశంలో కూర్చీ ఎక్కి నిరసన తెలుపుతున్న వైసీపీ ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు

కర్లపాలెం, మార్చి 11: కర్లపాలెం మండల పరిషత్ పాలకమండలి ఏర్పాటై రెండున్నర సంవత్సరాలు గడిచినా ఎంపీటీసీలకు ఎలాంటి నిధులు ఇవ్వకుండా వారి గ్రామాలలో ఎంపీటీసీలను అసమర్థులుగా చిత్రీకరించే ప్రయత్నం జరుగుతుందని నల్లమోతువారిపాలెం ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు మండల పరిషత్ సమావేశంలో అధికారులపై ధ్వజమెత్తారు. కర్లపాలెం మండల పరిషత్ సర్వసభ్యసమావేశం ఎంపీపీ యారం వనజ అధ్యక్షతన సోమవారం జరిగింది. సమావేశంలో వైసీపీ ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ కొంతమంది ఎంపీటీసీలకు మాత్రమే నిధులిచ్చి మెజార్టీగ్రామాల ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని అధికారులపై మండిపడ్డారు. నిధులు కేటాయించిన ఎంపీటీసీలకు ఆయా గ్రామాలలో ప్రజల అవసరాలను గుర్తించి అవసరమైన పనులను ఎంపీటీసీలను స్వచ్ఛందంగా చేయనీయకుండా సిమెంట్ రోడ్లు వేయాలని హుకుం జారీ చేయటం దురదృష్టకరమన్నారు. రూ.4లక్షలకు ఏమి సీసీ రోడ్లు వస్తాయని అధికారులను ప్రశ్నించారు. నల్లమోతువారిపాలెం గ్రామానికి అధిక నిధులు కేటాయించాలని ఎంపీపీ, ఎంపీడీవోలను ఆయన అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నేతాజి, ఎంపీటీసీ ఆసీఫ్ ఆలి, రాతంశెట్టి లక్ష్మణరావు, చీరాల పద్మావతి, పలు గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు, పలు శాఖల అధికారులు, మండల ఉపాధ్యక్షుడు పందరబోయన సుబ్బారావు, కాగిత బుల్లియ్య, ఈవోపీఆర్డీ ఎలీషాబాబు, ఏవో ఫైజుద్దీన్, సీడీపీవో శైలజ తదితరులు పాల్గొన్నారు.



నూతన ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న పల్లం సరోజిని

మై ఫస్ట్ ఓట్ ఫర్ సీబీఎన్ క్యాంపెయిన్

బాపట్ల, మార్చి 11: బాపట్ల పట్టణం 4వ వార్డు 49, 53 బూత్‌లలో నూతన ఓటర్లకు టీడీపీ, జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ ఆదేశాల మేరకు న్యూ ఓట్ ఎన్‌రోల్‌మెంట్ కార్యక్రమాన్ని టీడీపీ బాపట్ల పార్లమెంట్ మహిళా కార్యదర్శి పల్లం సరోజిని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రెసిడెంట్ పరిశా రమేష్‌గౌడ్, అద్దంకి సోము, ఉప్పు బాల శంకర్, జెన్ని, శివన్నారాయణ, మార్పు ప్రతాప్, నక్కా రోశయ్య, సీతారాం, మహిళా కమిటీ సభ్యులు, పార్టీనాయకులు పాల్గొన్నారు.

దాతల సాయంతో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం

డీఈవో కె.నారాయణ



పాఠశాలకు బహూకరించిన టీవీ, బీరువా,కుర్చీలు, టేబుల్, గ్రీన్‌బోర్డులను ప్రారంభిస్తున్న డీఈవో కె.నారాయణ.

బాపట్ల, మార్చి 11: దాతల సాయంతో ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అవుతాయని జిల్లా విద్యాశాఖాధికారి కె.నారాయణ పేర్కొన్నారు. బాపట్ల మండలం వెదుళ్ళపల్లి పంచాయతీ వృక్షనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు హెచ్ఎం యాతం సౌజన్య తన స్నేహితుల సహకారంతో రూ.లక్ష విలువైన టీవీ, బీరువా, కుర్చీలు, టేబుల్, గ్రీన్‌బోర్డులను బహూకరించారు. వీటిని సోమవారం డీఈవో ప్రారంభించి ఆమెను అభినందించారు. దాత మేడపాటి వెంకట్ సహకారంతో వీటిని సమకూర్చటం సంతోషదాయకమన్నారు. తాడేపల్లి నాన్ రెసిడెన్షియల్ ట్రస్ట్ సహకారంతో అధ్యక్షుడు మేడపాటి వెంకట్ తన తండ్రి సత్యనారాయణరెడ్డి జ్ఞాపకార్థం వీటిని అందించినట్లు హెచ్ఎం తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ చిన్నపోతుల హరిబాబు, ఎంఈవో ఎస్.నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుపై ఆసక్తి కలిగివుండాలి

బాపట్ల, మార్చి11: విద్యార్థులు చదువుపట్ల ఆసక్తి కలిగియుండి మంచిఫలితాలు సాధించి ఉన్నతస్థాయికి ఎదగాలని పట్టణ సీఐ యు.శ్రీనివాసులు తెలిపారు. దరివాద కొత్తపాలెం వద్ద విద్యార్థులకు నేరాలపై కౌన్సెలింగ్ ఇచ్చారు. వ్యసనాలకు బానిసలు కాకుండా తల్లిదండ్రులకు మంచిపేరు తెచ్చేలా విద్యార్థులు ఉండాలన్నారు. చెడుస్నేహాలు విడిచిపెట్టి భవిష్యత్తుకు మంచి పునాదులు వేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో పట్టణ ఎస్సై రజాక్‌బాబు, ట్రాఫిక్ ఎస్సై సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

లంక గ్రామాల్లో టీడీపీ, జనసేన నాయకుల ఎన్నికల ప్రచారం

కొల్లూరు, మార్చి 11: లంక గ్రామాల్లో టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి నక్కా ఆనందబాబు విజయం కోరుతూ టీడీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సోమవారం మండలంలోని చిలుమూరులంక, సుగ్గునలంక, ఈపూరులంక గ్రామాల్లో టీడీపీ మండల అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ, మాజీ ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూదనప్రసాద్, జనసేన మండల పార్టీ కన్వీనర్ బొందలపాటి చలమయ్య తదితరులు ప్రచారం పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలుసుకుని బాబు సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. టీడీపీ నాయకులు సుంకర రామమోహనరావు, గుమ్మడి సాంబశివరావు, వేములపల్లి మోహనకృష్ణ, శిగిలిశెట్టి రాఘవరావు, కోగంటి శివవెంకటేశ్వరరావు, దూళిపూడి కృష్ణ, ఆయా గ్రామాల టీడీపీ, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.



సుగ్గునలంకలో టీడీపీ, జనసేన ప్రచారంలో పాల్గొన్న మురళీకృష్ణ, మధుసూదనప్రసాద్ తదితరులు

పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్ పంపిణీ

వేమూరు, మార్చి 11: విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని కాంగ్రెస్ పార్టీ వేమూరు నియోజకవర్గ ఇన్‌చార్జి జాలాది శోభన్‌కుమార్ తెలియజేశారు. సోమవారం వేమూరు హైస్కూల్లో విజన్ హాఫ్ హరాప్ మిషన్, గ్లోరీ ఆర్ఫన్ హోమ్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్, ప్యాడ్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ ఫౌండర్, ఏపీ హైకోర్టు అడ్వకేట్ రవీంద్రబాబు, ఎంఈవో డాక్టర్ రోజ్‌ల్యాండ్, హెచ్ఎం వి.పద్మజ, తెనాలి బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఏ అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

అపూర్వ కలయిక

● 50 ఏళ్ల తరువాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు



1973-74 పదో తరగతి విద్యార్థులు

రేపల్లె, మార్చి 11: 50 సంవత్సరాల తరువాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు చిన్ననాటి స్మృతులను గుర్తుచేసుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. ఒకరికొకరు ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. నగరం మండలం ఉల్లిపాలెంకు చెందిన జడ్పీ ఉన్నత పాఠశాలలో 1973-74 సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం నిర్వహించారు. అప్పటి ఉపాధ్యాయులు చేసిన బోధనలు, ఆ వయసులో చేసిన అల్లర్లు, చిలిపి చేష్టలను పంచుకున్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులను గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం 10వ తరగతి చదువుకున్న 110మంది విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నంగేగడ్డ సైదికృష్ణ, బీ సాయికృష్ణ, కె.లక్ష్మీనారాయణ, జీ అప్పారావు, సీహెచ్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఆనందబాబు

ముస్లిం హాజీలతో దువాలో పాల్గొన్న ఆనందబాబు

వేమూరు, మార్చి 11: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని జంపని గ్రామంలోని ఆస్థాన అతా ఏబాగ్ ఏ సర్కార్ తాజుల్ ఔలియా దర్బార్లో సోమవారం సాయంత్రం ముస్లిం హాజీలతో ప్రత్యేక దువా కార్యక్రమం నిర్వహించారు. సజ్జా దల్ ఖాద్రియా అతా మహమ్మద్ నిజాముద్దీన్ నిజామి షా తాజ్ ఖాదరీ బాబా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గ జనసేన, టీడీపీ ఉమ్మడి అభ్యర్థి నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఆనందబాబును ఆశీర్వదించి సత్కరించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో ఆనందబాబు పాల్గొన్నారు. కార్యక్రమంలో టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ హనీఫ్, ఎస్సీ సెల్ నాయకులు వట్టిప్రోలు యోబు, వేల్పుల రవి, జయప్రకాష్, కలవ మణికంఠ, నాదెండ్ల సురేష్‌బాబు, గుమ్మడి వెంకటరంగయ్య, జనసేన పార్టీ నాయకులు బండారు నాగరాజు, వెంకట సుబ్బయ్య, గుప్తా తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతికే సంక్షేమ పథకాలు



వైఎస్సార్ క్రాంతి పథకం చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కోన, డీఆర్డీఏ పీడీ కృష్ణ

ఎమ్మెల్యే కోన రఘుపతి

బాపట్ల, మార్చి 11: కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు మహిళల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమపథకాలు అమలు పరుస్తున్నాయని ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. సోమవారం ప్రధానమంత్రి వర్చుల్‌గా దేశంలోని అన్ని రాష్ట్రాల లకపత్ దిదిలతో ముఖాముఖి సమావేశాన్ని నిర్వహించగా స్థానిక ఈటీసీ సెంటర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ సి.హెచ్.కృష్ణ మాట్లాడుతూ మహిళలందరూ జీవనోపాధులను పెంపొందించుకోవాలని ప్రధానమంత్రి చెప్పినవిధంగా సాధికారిత, స్వావలంబన దిశగా అడుగులు వేయాలని తెలిపారు. అనంతరం 1229 సంఘాలకు రూ.57.50కోట్ల బ్యాంక్ లింక్ చెక్కును సంఘ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈటీసీ సెంటర్ శ్రీనివాసరెడ్డి, జిల్లా సమైక్య అధ్యక్షురాలు ద్రాక్షావలి, డీపీఎం బీఎల్ లక్ష్మణాచారి, ఏపీఎం రామకృష్ణ, రమేష్, ఫణిబాబు తదితరులు పాల్గొన్నారు.

పురాణ కాలక్షేప మండప భూమిపూజ

బాపట్లలో ఉన్న శ్రీసువర్చల సమేత ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో పురాణ కాలక్షేపమండపం భూమిపూజ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఎమ్మెల్యే కోన రఘుపతి దంపతులు పాల్గొని భూమి పూజ చేశారు. కార్యక్రమంలో అర్చకులు కృష్ణమాచార్యులు, భావన్నారాయణ, విఖనసమూర్తి, సత్యంబాబు, రామకృష్ణభార్గవ్, కమిటీ సభ్యులు నెమలికంటి హనుమంతరావు, కొలను మోహన్, దుద్దుకూరి హనుమంతరావు, రామకృష్ణారెడ్డి, మోదడుగు రమేష్, పొలూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కూలీలను ఫొటోలు తీయటం సరికాదు..

బాపట్లటౌన్, మార్చి 11: గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనిచేసే ప్రాంతంలో రెండుపూటల ఫొటోలు తీయాలనే పద్ధతిని తక్షణమే ఉపసంహరించుకోవాలని సీపీఐ నాయకుడు జేబీ శ్రీధర్ అన్నారు. సోమవారం ఆయన కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఉపాధిహామీ కూలీలు ఉదయం 6గంటలకు పనిచేసే ప్రాంతానికి వచ్చి కూలి పనిచేసుకొని వెళుతుంటారని ప్రభుత్వం పెట్టిన నూతన విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పనిచేసే ప్రదేశంలో కూలీలకు అవసరమైన తాగునీరు, మజ్జిగ, మెడికల్ కిట్‌ల వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచాలన్నారు. అరకొర వసతులతో ఎండతీవ్రతకు రెండుపూటల పనిచేయాలంటే సాధ్యం కాదన్నారు. జిల్లాలో కనీసం 100 రోజులు తగ్గకుండా పనిదినాలను కల్పించాలన్నారు. చేసిన పనికి సక్రమంగా వేతనాలు అందజేయాలన్నారు. జాబ్‌కార్డు లేనివారికి కూడా క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి ఉపాధిహామీ పని కల్పించి పేద కుటుంబాలను వేసవిలో ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏసురత్నం, పి.శ్రీను, దేవేంద్రరెడ్డి పాల్గొన్నారు.

వలంటీర్లను రాజకీయాలకు ఉపయోగించటం నీచ సంస్కృతి

బాపట్లటౌన్, మార్చి 11: మేదరమెట్ల సిద్ధం సభకు ప్రజలంతా హాజరు కావాలని ఇంటింటికెళ్ళి వలంటీర్లు చెప్పటం నీచసంస్కృతి కి నిదర్శనమని సంగం డెయిరీ మాజీ చైర్మన్ కొల్లా వీరయ్యచౌదరి అన్నారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వవేతనాలు పొందుతూ ముఖ్యమంత్రి జగన్ వలంటీర్లను తన ఎన్నికల ప్రచారానికి వాడుకోవటం దారుణమన్నారు. వలంటీర్ వ్యవస్థను ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని ఎన్నికల కమిషన్ పదేపదే చెబుతున్నా వైసీపీ ప్రభుత్వం వలంటీర్లను తమ కార్యకర్తలుగా బహిరంగ సభలలో చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. వలంటీర్లు వైసీపీ కండువాలు ధరించి జెండాలు చేతబట్టి సిద్ధం సభకు కార్యకర్తల్లా బస్సులలో వెళ్ళటం సరికాదని విమర్శించారు. సిద్ధం సభలో ఐప్యాక్ టీమ్ డ్రోన్‌ను ప్రదర్శిస్తే టీడీపీ డ్రోన్‌గా సభలో అంబటి రాంబాబు, అనీల్‌కుమార్‌యాదవ్‌లు అవాకులు, చెవాకులు పేలటం నీచరాజకీయాలకు నిదర్శనమని కొల్లా అన్నారు.

నేడు రిజిస్ట్రేషన్ స్థలాలకు పట్టాల పంపిణీ

పిట్టలవానిపాలెం, మార్చి 11: మండలంలోని చందోలు-1 సచివాలయం నందు మంగళవారం మధ్యాహ్నం 3గంటలకు లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేసిన నివేశన స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ఇన్‌చార్జి ఎంపీపీ దెందుకూరి సీతారామరాజు, పిట్టలవానిపాలెం మండల వైసీపీ కన్వీనర్ ఉయ్యూరి లీలా శ్రీనివాసరెడ్డి సంయుక్తంగా తెలిపారు. సమావేశంలో ఎమ్మెల్యే కోన రఘుపతి ముఖ్యఅతిథిగా పాల్గొంటారన్నారు.

షామియానాలు, కుర్చీల సరఫరా లైసెన్స్ కోసం రేపు వేలంపాట

పిట్టలవానిపాలెం, మార్చి 11: చందోలులో ఉన్న శ్రీబగళాముఖి అమ్మవారి దేవస్థానంలో ఆలయ కల్యాణ మండపంలో జరిగే వివిధ కార్యక్రమాలకు భక్తులకు అవసరమైన షామియానాలు, కుర్చీలు సప్లై చేయటానికి అవసరమైన లైసెన్స్ పొందుటకు బహిరంగ వేలంపాటలో పాల్గొనాల్సిందిగా ఆలయ కార్యనిర్వహణాధికారి జి.నరసింహమూర్తి సోమవారం తెలిపారు. ఈనెల 13వ తేదీన ఉదయం 10గంటలకు దేవస్థానం కల్యాణమండపంలో వేలం జరుగుతుందన్నారు. వేలంలో పాల్గొనదల్చిన వారు ముందుగా డిపాజిట్ చెల్లించాలని ఆయన తెలిపారు.

విద్యార్థులకు భగవద్గీత శ్లోకాల పోటీలు

బాపట్ల, మార్చి 11: బాపట్ల మండలం గుడిపూడి గ్రామంలో హిందూ ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు భగవద్గీత శ్లోకాలు, హనుమాన్‌చాలీసా, భక్తిగీతాల పోటీలను సోమవారం నిర్వహించారు. ఈ మూడు విభాగాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను సాధించిన విద్యార్థులకు బహుమతులను సమితి సభ్యులు బెజవాడ వెంకటేశ్వర్లు అందజేశారు. మద్దాల జయభారతి లక్ష్మీ విద్యార్థులకు భగవద్గీత శ్లోకాలను నేర్పించారు. ఈ కార్యక్రమంలో కొండపాటూరి వేణు, గ్రంధి నాగేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో జోష్.. వైసీపీ బేజార్

- ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో భారీగా చేరికలు
- హైదరాబాద్, బెంగళూరులో ఆత్మీయ సమ్మేళనాలు సక్సెస్
- నాయకత్వలేమి నుంచి కోలుకోలేని వైసీపీ

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

తాజా రాజకీయ పరిణామాలలో పర్చూరు నియోజకవర్గంలో టీడీపీలో జోష్ పెరిగింది. ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో ఆ పార్టీలోకి భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. ఎన్నికల సమరానికి సన్నద్ధమైన ఏలూరి కూడా గ్రౌండ్ వర్క్ ముమ్మరంగా చేస్తున్నారు. మరోవైపు వైసీపీలో నాయకత్వ సమస్య కుదుటపడలేదు. ఇన్‌చార్జులను మార్చినా అంతర్గత విభేదాలు ముదురుతున్నాయే తప్ప తరగలేదు. దీంతో గ్రౌండ్ లెవల్లో టీడీపీ దూసుకుపోతుండగా, వైసీపీలో అయోమయ స్థితే కొనసాగుతోంది. టీడీపీ ఆవిర్భావం తర్వాత రమారమి దశాబ్దకాలం పాటు ఆ పార్టీ హవా కొనసాగింది. అప్పట్లో జరిగిన కొన్ని పరిణామాలతో తిరిగి కాంగ్రెస్ పార్టీ పుంజుకుంది. నాయకత్వలేమితో ఉన్న టీడీపీ బాధ్యతలు 2012లో ప్రస్తుత ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చేపట్టారు. తమదైన నడవడిక, రాజకీయ వ్యూహం, అన్నింటికీ మించి ప్రజాసేవలో ఏలూరి ముందుకు దూసుకుపోవడంతో తిరిగి టీడీపీ పటిష్టవంతమైంది. గత ఎన్నికల్లో ఏలూరి విజయం అందుకు దర్పణంపట్టింది. ఆతర్వాత టీడీపీని బలహీన పర్చేందుకు ఎమ్మెల్యే ఏలూరిని టార్గెట్ చేసుకుని జగన్ ప్రభుత్వం అనేక వ్యవహారాలకు పాల్పడింది. అన్నింటినీ అధిగమించిన ఏలూరి కష్టాలలోనూ ప్రజలతో మమేకమవుతూనే ఉన్నారు. అదేసమయంలో వైసీపీ నాయకత్వ లేమితో కొట్టుమిట్టాడింది. స్థానిక ఎమ్మెల్యేగానే కాక, టీడీపీ జిల్లా అధ్యక్షుడిగా ముందుకుసాగిన ఏలూరి తనదైన పనితీరుతో టీడీపీ రాష్ట్ర స్థాయిలో కూడా గుర్తింపు పొందారు. వైసీపీ తరుపున గత ఎన్నికలలో ఓడిపోయిన వెంకటేశ్వరరావు ఏడాదికాలంలోనే తొలగించి రామనాథంబాబును, ఆతర్వాత ఆయన్నుతొలగించి చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్‌ను, తాజాగా చీరాలకే చెందిన యడం బాలాజీని ఇన్‌చార్జిగా నియమించింది. ప్రస్తుతం ఎన్నికల సమయం ఆసన్నంకావడంతో నియోజకవర్గంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. టీడీపీ, జనసేనతో కలిసి ముందడుగు వేస్తోంది. మండలాల వారీ రెండుపార్టీల నేతలు సమన్వయ సమావేశాలు నిర్వహించుకుని ముందుకు సాగుతున్నారు. నియోజకవర్గంలో పెద్దగా ప్రభావం లేకపోయినప్పటికీ బీజేపీ అభిమానులు, ఆర్‌ఎస్‌ఎస్ వాదులు టీడీపీతో కలిసేందుకు సిద్ధమయ్యారు.

టీడీపీలోకి వలసలు

టీడీపీ అభ్యర్థిగా తిరిగి ఏలూరి సాంబశివరావును అధిష్ఠానం ప్రకటించింది. నిత్యం నియోజకవర్గానికే అంకితమైన ఏలూరి ఎన్నికల సమరానికి సన్నద్ధమయ్యారు. దీంతో ఆపార్టీలోకి వలసలు పెరిగాయి. ప్రధానంగా కిందిస్థాయిలో ఓటు బ్యాంకులుగా గుర్తింపు పొందిన పలువురు నేతలు టీడీపీలో చేరిపోతున్నారు. వారిలో ఎక్కువ మంది వైసీపీ నుంచి టీడీపీలోకి వస్తున్నారు. పలువురు తటస్థవాదులు, మరీ ముఖ్యంగా ఆయా వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంఘాల ప్రతినిధులు టీడీపీలో చేరుతున్నారు. పక్షం రోజులుగా జరుగుతున్న ఈ చేరికలను చూస్తే దళిత, బలహీన వర్గాలకు చెందిన ప్రతినిధులు, యువకులు ఎక్కువగా చేరడం కనిపించింది. మార్టూరు, ఇడుపులపాడు, వంకాయలపాడు, పెదగంజాం, పూనూరు, పర్చూరు ఇలా అనేక ప్రాంతాల్లోని దళిత, బలహీన వర్గాల ప్రాంతాల్లో పలుకుబడి ఉన్న కిందిస్థాయి నేతలు, యువకులు, అధికంగా టీడీపీలో చేరారు. మార్టూరు మండల పరిషత్ ఉపాధ్యక్షుడు, అలాగే కీలకమైన మోటుపల్లి గ్రామ సర్పంచ్, గన్నవరం, పూనూరు, నాగండ్ల, చెరుకూరు, గంగవరం, ఇడుపులపాడు తదితర అనేక గ్రామాల్లో వార్డు స్థాయిల్లో కీలకమైన నేతలు, కార్యకర్తలు టీడీపీలో చేరారు. రోజూ ఏదో ఒక ప్రాంతంలో టీడీపీలో చేరికలు జరుగుతుండగా, ఆయావర్గాల మహిళలు, ప్రతినిధులు ఇసుక దర్శిలోని ఎమ్మెల్యే ఏలూరి కార్యాలయానికి వచ్చి మద్దతు పలుకుతున్నారు. ఇదే సమయంలో వైసీపీ ప్రభుత్వ ప్రత్యేకించి నియోజకవర్గంలోని ఆ పార్టీ నేతల వేధింపులు, ప్రజావ్యతిరేక చర్యలతో ఇబ్బందిపడిన అన్ని రకాల వ్యాపారవర్గాల ప్రముఖులు, ప్రత్యక్షంగా, పరోక్షంగా ఏలూకి మద్దతు తెలుపుతున్నారు. గ్రానైట్ వ్యాపారులేకాక, ఎరువుల వ్యాపారులు, కోల్డ్ స్టోరేజీ నిర్వాహకు లు, విద్యా సంస్థల నిర్వాహకులు, రియల్టర్లు, వీరందరికీ మించి ఆయా రంగాలే జీవనాధారంగా ఉన్న ప్రజలు స్వచ్ఛందంగా ఎమ్మెల్యే ఏలూరికి మద్దతు ప్రకటిస్తున్నారు.

హైదరాబాద్, బెంగళూరులో సమ్మేళనాలు

నియోజకవర్గం నుంచి ఉద్యోగ, వ్యాపార రంగాల్లో పనుల రీత్యా హైదరాబాద్, బెంగళూరు ప్రాంతాల్లో స్థిరపడిన ప్రజలు ఏలూరికి భారీగా మద్దతు ప్రకటిస్తున్నారు. ఇటీవల హైదరాబాద్, బెంగళూరులో జరిగిన నియోజకవర్గ ప్రజల ఆత్మీయ సమ్మేళనాలే నిదర్శనం. చిన్నపాటి సమాచారంతో ఆ రెండు నగరాల్లో ఉన్న పర్చూరు వాసులు, కుటుంబాలకు కుటుంబాలుగా వచ్చి ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆ సమ్మేళనాలు పదులు, వందలు దాటి వేల సంఖ్యలో హాజరైన పర్చూరువాసులతో కిటకిటలాడాయి. టీడీపీకి, ఎమ్మెల్యే ఏలూరికి మద్దతు పలుకుతున్న ఇతర ప్రాంతాల్లోని పర్చూరు వాసులు నియోజకవర్గంలోని వారి బంధువర్గానికి ఫోన్‌చేసి టీడీపీకి మద్దతు ఇవ్వాలని చెబుతూ ఏలూరి వద్దకు పంపుతుండడం ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. మొత్తం వాతావరణంలో టీడీపీలో జోష్ పెరిగింది.

కుదుటపడని వైసీపీ

అధికార వైసీపీలో నాలుగో కృష్ణుడిగా ఇన్‌చార్జ్ బాధ్యతలు చేపట్టిన యడం బాలాజీ నియోజకవర్గంలో పరిస్థితిని చూసి బిత్తరపోతున్నట్లు సమాచారం. యద్దనపూడిలో ఆయన ఒక కార్యక్రమానికి వెళ్తే కీలక నేతలందరూ గైర్హాజరుకావడం ఆయనకు పెద్ద షాక్ ఇచ్చింది. అంతకుముందు ఇన్‌చార్జ్‌గా ఉన్న ఆమంచి కృష్ణమోహన్‌ను విభేదించిన వారంతా బాలాజీకి జై కొడతారన్న అధిష్ఠానం ఆశలు అడియాశలయ్యాయి. కిందిస్థాయిలో నేతలు ఆయన్ను కలిసేందుకు కూడా అవకాశం ఇవ్వలేదంటే అతిశయోక్తి కాదు. గత ఎన్నికలలో పోటీ చేసిన దగ్గుబాటి వెంకటేశ్వరరావు వైసీపీకి వ్యతిరేకంగా మారారు. ఆతర్వాత ఇన్‌చార్జ్‌గా పనిచేసిన రామనాథంబాబు ఆ పార్టీలో ఉన్నా, బాలాజీకి మద్దతు ప్రకటించలేదు. ఇక ఆ మంచి ఒంటెద్దు పోకడలు, వేధింపులతో వ్యతిరేకంగా మారిన కీలక నేతల్లో పర్చూరు మండలంలో ఒకరుతప్ప మిగిలిన వారందరూ బాలాజీకి దూరంగానే ఉన్నారు. వ్యాపారరంగంలో ఉన్న వైసీపీ శ్రేణులంతా మీకు, మీప్రభుత్వానికి ఒక దండం అన్నట్లు పరోక్షంగా టీడీపీకి మద్దతు ప్రకటిస్తున్నారు.

ఈనేపథ్యంలో కీలకమైన గ్రానైట్ పరిశ్రమపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడిన వారి మద్దతు కోసం వైసీపీ ఇన్‌చార్జ్ బాలాజీ కొందరిని వెంటబెట్టుకుని ప్రభుత్వ ప్రత్యేక సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వరకు రాయబారం నడిపినా అటువైపు నుంచి ఏమాత్రం సానుకూలత లభించకపోవడం గమనార్హం.



ఏలూరి సమక్షంలో ఇటీవల టీడీపీలో చేరిన చినగంజాం మండలం మోటుపల్లి సర్పంచ్, ఆయన వర్గీయులు

సమస్త మానవాళి సంక్షేమమే రంజాన్ పవి త్ర దీక్షల పరమావధి

అద్దంకి, మార్చి 11: సమస్త మానవాళి సంక్షేమమే రంజాన్ మాస పవిత్ర దీక్షల పరమావధి కావాలని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. నెల రోజులపాటు నియమ నిష్టలతో కఠిన ఉపవాస వ్రతం ఆచరించే రంజాన్ మాసం మనిషిలోని చెడు భావాల్ని, అధర్మాన్ని , ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అని అన్నారు. రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ఉపవాస దీక్షలకు ఉపక్రమించిన ముస్లింలకు ఎమ్మెల్యే రవికుమార్ శుభాకాంక్షలు తెలిపారు. భక్తిశ్రద్ధలతో చేపట్టిన ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, దాన, ధార్మిక కార్యక్రమాలు విజయవంతం కావాలని రవికుమార్ పేర్కొన్నారు.

సేంద్రియ వ్యవసాయ కూరగాయలతో ఆరోగ్యం



మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద కూరగాయలను విక్రయిస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

బల్లికురవ, మార్చి 11: పురుగు మందులు వాడకుండా సేంద్రియ ఎరువుల ద్వారా పండించిన కూరగాయలను ప్రజలకు అందిస్తామని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తెలిపారు. మండలంలోని పలుగ్రామాలలో ప్రకృతి వ్యసాయ పద్ధతి ద్వారా కూరగాయలను పండించిన వారు సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద తక్కువ ధరకు పోషకాలు కలిగిన కూరగాయలను విక్రయించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సేంద్రియ పద్ధతి ద్వారా సాగుచేసిన పంటలను ఆహారంలో తీసుకుంటే అనారోగ్య సమస్యలు దరిచేరవని చెప్పారు. ఇంటి పెరటిలో కూరగాయల సాగు చేసుకోనేలా గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రతి సోమవారం మండల కేంద్రంలో కూరగాయల అమ్మకాలు చేస్తున్నట్టు చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

అభ్యర్థుల విజయం కోసం కృషిచేయాలి

చినగంజాం, మార్చి 11: గ్రామ స్థాయిలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు పొద వీరయ్య, జనసేన మండల అధ్యక్షుడు సందు శ్రీనివాసరావు అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయ ఆవరణలో టీడీపీ, జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం సోమవారం సాయంత్రం జరిగింది. ఈసందర్భంగా వీరయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని జనసేన, టీడీపీ, బీజేపీల చారిత్రక పొత్తు ఏర్పడిందని అన్నారు. ఉమ్మడి కార్యచరణ ప్రణాళికపై ఇరు పార్టీల నాయకులు చర్చించారు. తదనంతరం బాబు ష్యూరిటీ, భవిష్యత్‌కు గ్యారెంటీ కరపత్రాలను టీడీపీ, జనసేన నాయకులు ఆవిష్కరించారు.

కార్యక్రమంలో నక్కల వెంకటనారాయణ, టి.జయరావు, యార్లగడ్డ లక్ష్మి, సందు శ్రీనివాసరావు, ఎన్వీ రాఘవులు, ఎన్.శ్రీనివాసరావు, వడ్లమూడి సాంబశివరావు, షేక్ సలాం, వి.సత్యనారాయణ, కట్టెబోయిన సుబ్బారావు, అడుసుమల్లి హరిబాబు, తోట అశోకచక్రవర్తి, కె.వాసుదేవరావు, టి.సతీష్‌కుమార్, కె.రామాంజనేయులు, జి.నరసింహారావు, ఉదయభాస్కర్‌రెడ్డి, కె.రాములు, తదితరులు పాల్గొన్నారు.

అద్దంకిలో పోలీసుల కవాతు

అద్దంకి, మార్చి 11: సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తామనే భరోసా ప్రజలకు కల్పించేందుకు పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో సోమవారం కేంద్ర బలగాలతో అద్దంకిలో కవాతు నిర్వహించారు. పోలీస్ స్టేషన్ వద్ద ప్రారంభమైన కవాతు ఆర్టీసీ బస్టాండ్, భవాని సెంటర్, గాంధీబొమ్మ సెంటర్, నగ్రావారి పాలెం, రామ్‌నగర్, బంగ్లా రోడ్డు మీదుగా సాగింది. అద్దంకి టౌన్ సీఐ కృష్ణయ్య, పోలీస్, బీఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న షేక్ షంషుద్దీన్

పర్చూరు, మార్చి 11: సమన్వయంతో పనిచేసి రానున్న ఎన్నికల్లో అహంకార, నిరంకుశ వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెదింపాలని టీడీపీ, జనసేన నేతలు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పర్చూరు మండల స్థాయి శ్రేణులతో ఆత్మీయ సమావేశం జరిగింది. టీడీపీ మండల అధ్యక్షుడు షేక్ షంషుద్దీన్ నేతృత్వంలో ఏర్పాటుచేసిన సమావేశంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపూడి విజయ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయా పార్టీల నేతలు మాట్లాడుతూ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి వైసీపీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మానం హరిబాబు, షేక్ జమాలుద్దీన్, దూళిపల్లి వెంకటస్వామి, కంచేటి శ్రీహరి, అగ్నిగుండాల వెంకటకృష్ణారావు, కొరిటాల సురేష్, జనసేన నాయకులు కారంపూడి సందీప్ తేజ, విన్నకోట అజేయ్, తులసి చంటి, ఆకుల వెంకటేశ్వరరావు, కొల్లా శివరాంప్రసాద్, తంగెళ్ళ మల్లికార్జునరావు, కొండ్రగుంటి శివనాగేశ్వరరావు, గడ్డిపాటి శ్రీనివాసరావు, బత్తుల సాంబశివరావు, మల్లాది సురేష్, దాసరి రామకృష్ణ, షేక్ గౌస్, షేక్ బషీర్, పఠాన్ సమీర్, గోరంట్ల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ ఛైర్మన్‌గా వెంకటశివప్రసాద్

పర్చూరు, మార్చి 11: పర్చూరులో వేంచేసియున్న శ్రీవేణుగోపాలస్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణస్వీకారం సోమవారం స్థానిక ఆలయ ప్రాంగణంలో జరిగింది. ఛైర్మన్‌గా నియమితులైన రావువారి వెంకటప్రసాద్ తోపాటు కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

కొరిశపాడు శివాలయంలో చోరీ

మేదరమెట్ల , మార్చి 11: కొరిశపాడు శివాలయంలో తలుపులు పగులగొట్టి దొంగతనానికి పాల్పడ్డారు. ఆదివారం రాత్రి శివాలయానికి ఉన్న తలుపుల తాళాలు పగులగొట్టి లోపల ఉన్న సుమారు 5 కేజీల వెండి, 2 సవర్ల బంగారం, రూ.80 వేల నగదు అపహరించినట్టు ఆలయ పూజారి శేషగిరి తలిపారు. మహాశివరాత్రి సందర్భంగా స్వామివారి కల్యాణం అనంతరం అన్నదానాకి దాతలు ఇచ్చిన నగదు, గ్రామోత్సవంలో ఇచ్చిన కానుకలు కలిసి సుమారు రూ.80 వేలు ఆలయంలో ఉంచినట్లు తెలిపారు. ఆలయ ఈవో కృష్ణారెడ్డి కొరిశపాడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని శేషగిరి తెలిపారు.

ప్రజావిశ్వాసంలేకే 'సిద్ధం' వెలవెల

- ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్



ఎమ్మెల్యే గొట్టిపాటి సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

సంతమాగులూరు, మార్చి 11: ప్రజావిశ్వాసం లేక మేదరమెట్ల వద్ద జరిగిన సిద్ధం సభ వెలవెలబోయిందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పుట్టావారిపాలెం అతిథి గృహంలో కుందుర్రు, మామిళ్ళపల్లి, పరిటాలవారిపాలెం, అడవిపాలెం, కామేపల్లి, మక్కెనవారిపాలెం గ్రామాల టీడీపీ శ్రేణులతో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షలకోట్ల ప్రజల ఆస్తులను కొల్లగొట్టి అన్నివర్గాలను ఇబ్బంది పెడుతున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ఇంటికి పంపాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. మేదరమెట్ల వద్ద జరిగిన సభలో జగన్ అబద్ధాల విషపు జల్లు కురిపించారని ధ్వజమెత్తారు.

చంద్రబాబుతోనే రాష్ట్రానికి భవిష్యత్ ఉంటుందని ఎమ్మెల్యే రవికుమార్ చెప్పారు. టీడీపీ సానుభూతిపరుల ఓట్ల తొలగింపే లక్ష్యంగా వైసీపీ నేతలు ఫాం-7 దరఖాస్తులు పెడుతూ కుట్రలకు తెరలేపారని అన్నారు. నాసిరకం మద్యంలో జగన్ లక్ష కోట్లు కమీషన్ కొట్టేశారని అన్నారు. అందులో భాగంగానే డిజిటల్ పేమెంట్స్ లేకుండా చేశారని పేర్కొన్నారు. జగన్ పాలనలో అన్నివర్గాలు నష్టపోయాయని అన్నారు.

కాగా సంతమాగులూరు మండలం కొప్పరం ఉత్తరబజారుకు చెందిన వడియరాజులు 60 కుటుంబాలు, మాజీ ఎంపీటీసీ షేక్ బోడా ఆధ్వర్యంలో 50 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో వైసీపీని వీడి టీడీపీలో చేరారు. కార్యక్రమంలో దూపాటి ఏసోబు, అట్లా చినవెంకటరెడ్డి, చేవూరు వాసిరెడ్డి, తేలప్రోలు రమేష్, గాడిపర్తి వెంకట్రావు, గురు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షోభంలో గ్రానైట్ పరిశ్రమ

- ప్రభుత్వం దృష్టికి సమస్యలు
- ఫ్యాక్టరీ యజమానుల నిర్ణయం



వేమవరం వద్ద సమావేశమైన గ్రానైట్ ఫ్యాక్టరీల యజమానులు

బల్లికురవ, మార్చి 11: గ్రానైట్ పరిశ్రమ సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుందని యజమానులు పేర్కొన్నారు. గ్రానైట్ పరిశ్రమల నిర్వహణలో నెలకొన్న సమస్యలను మరోమారు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఫ్యాక్టరీల యజమానులు నిర్ణయించుకొన్నారు. సోమవారం బల్లికురవ మండలంలోని 125 గ్రానైట్ ఫ్యాక్టరీల యజమానులు వేమవరం వద్ద సమావేశమయ్యారు. ఫ్యాక్టరీ యజమానుల సంఘం అధ్యక్షుడు చిట్టిపోతు మస్తానయ్య మాట్లాడుతూ గ్రానైట్ పరిశ్రమలు రోజురోజుకు మూతపడుతున్నాయని అన్నారు. విద్యుత్ బిల్లులతో పాటు అధికారుల దాడులు కూడా పెరిగాయని అన్నారు. దీంతో పరిశ్రమలను నడపాలంటే భయం వేస్తుందని చెప్పారు. భూసర్వే హద్దురాళ్ల కూడా పెద్దఎత్తున ఫ్యాక్టరీలలో నిల్వ ఉన్నాయని అన్నారు. ఇలా అయితే ఫ్యాక్టరీల నిర్వహణ కష్టమని కొందరు యజమానులు భావించి మూసి వేయాలని అనుకొన్నారని తెలిపారు. అలా అయితే మరింత నష్టం వస్తుందని వైసీపీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనిమిరెడ్డి ద్వారా ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకువెళదామని కొందరు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అప్పుడు కూడా తమ మొర ఆలకించకపోతే అప్పుడే ఫ్యాక్టరీలు మూసివేద్దామని ఈసందర్భంగా పలువురు యజమానులు తమ నిర్ణయాన్ని తెలియపరిచారు. మరో రెండురోజుల్లో గ్రానైట్ ఫ్యాక్టరీల యజమానులందరూ సమిష్టిగా అధికారులను, వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ని కలవాలని నిర్ణయించారు. అప్పటివరకు ఫ్యాక్టరీలను యథావిధిగా నడుపుతామని ఈసందర్భంగా పలువురు తెలిపారు. సమావేశంలో ఫ్యాక్టరీ యజమానులు పాల్గొన్నారు.

మార్టూరులో మూతపడిన గ్రానైట్ పరిశ్రమలు

మార్టూరు, మార్చి 11: మార్టూరు ప్రాంతంలోని గ్రానైట్ పరిశ్రమలు సోమవారం మూతపడ్డాయి. గ్రానైట్ పరిశ్రమల యజమానులు స్వచ్ఛందంగా మూసివేశారు. గ్రానైట్ పరిశ్రమల యజమానులు గ్రానైట్ అసోసియేషన్ తీసుకున్న నిర్ణయానికి అనుకూలంగా పరిశ్రమలను మూసివేశారు. ఇప్పటికే గ్రానైట్ పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపోయిందని, ప్రస్తుతం పరిశ్రమలను మూతవేయడం ద్వారా మరింతగా సంక్షోభం వైపు పయనిస్తున్నామని తెలిసినా తప్పనిసరి పరిస్థితులలో మూసివేయాలని నిర్ణయం తీసుకోవలసి వచ్చిందని పరిశ్రమల యజమానులు అంటున్నారు.

ఎన్నికల ప్రధానాధికారి ఆదేశాల అమలుకు మీనమేషాలు

- తప్పుచేసిన వాళ్లను గుర్తించకుండా, ఏమి తెలియని వారికి శిక్షా!
- నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు



నియోకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సునిల్‌కుమార్ కు వినతి పత్రం అందజేస్తున్న స్వీయఫాం -7 బాధితులు, టీడీపీ నేతలు

అద్దంకి, మార్చి 11: తప్పుడు స్వీయ ఫాం-7లు అప్‌లోడ్ చేసిన వ్యక్తులను గుర్తించకుండా, ఏమి తెలియని ఓటర్లను ఆగమేఘాల మీద గంటల వ్యవధిలోనే హాజరు కావాలని బీఎల్‌వోలు చెప్పటం పట్ల పలువురు బాధితులు, టీడీపీ నేతలు సోమవారం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సునీల్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు, పలువురు బాధిత ఓటర్లు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారితో మాట్లాడారు. గత నెలలో ఇతర జిల్లా ఓటర్లు అద్దంకి నియోజకవర్గంలో నిబంధనలకు విరుద్ధంగా ఓటర్లుగా నమోదు కావటంపై అన్ని ఆధారాలతో స్థానికంగా ఫిర్యాదు చేసినా స్పందించలేదన్నారు. విచారణ జరిపి మూడు రోజులలో నివేదిక ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల అధికారి గతనెల 29న ఉత్తర్వులు ఇచ్చినా ఇంతవరకు నివేదిక ఇవ్వకుండా కాలయాపన చేయటంలోని ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. టీడీపీ సానుభూతిపరులుగా ఉన్న ఓటర్ల పేరుతో ఎవరో దరఖాస్తు చేసిన స్వీయ ఫాం-7ల విషయంలో మాత్రం ఆగమేఘాల మీద విచారణ చేపట్టం ఏమిటన్నారు. నిబంధనల మేరకు ముందస్తుగా నోటీసులు ఇవ్వాల్సి ఉండగా, వాటన్నింటిని పక్కనపెట్టి సోమవారం ఉదయం ఫోన్ చేసి మధ్యాహ్నం ఒంటి గంటలోపు హాజరై సమాధానం ఇవ్వాలని బీఎల్‌వోలు ఫోన్ చేయటాన్ని నియోజకవర్గ ఎన్నికల అధికారి దృష్టికి తీసుకుపోయారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి దృష్టికి తీసుకు పోవటంతో పాటు కోర్టును కూడా ఆశ్రయిస్తామని టీడీపీ నాయకులు స్పష్టం చేశారు.

బల్లికురవ మండలం అంబడిపూడి, గుంటుపల్లి, కొత్తపాలెం, అద్దంకి మండలం ధేనువకొండకు చెందిన పలువురు స్వీయ ఫాం-7 బాధితులు సోమవారం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. తమ ఓట్లు తొలగించమని తప్పుడు ఫిర్యాదులు చేసిన వ్యక్తులను గుర్తించి శిక్షించాలని కోరారు. టీడీపీ నేతలు నాగినేని రామకృష్ణ, మానం మురళీమోహన్‌దాస్, చిన్ని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. తమకు తెలియకుండా తమ పేర్లతో తప్పుడు స్వీయ ఫాం- 7 దాఖలు చేసిన వ్యక్తులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని కలిసి అర్జీలు ఇచ్చేందుకు పలువురు బాధితులు సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది.

ప్రజాదరణ కోల్పోయిన జగన్

- సిద్ధం సభలో చూపించిన జనమంతా గ్రాఫిక్స్
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



పర్చూరు, మార్చి 11: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధం సభ అంతా గ్రాఫిక్స్ అని టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. జగన్‌ను సాగనంపటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఈమేరకు సోమవారం ఆయన ఓప్రకటన విడుదలచేశారు. జగన్ మళ్ళీ అధికారంలోకి రావాలని అడ్డదారులు తొక్కుతున్నారని మండిపడ్డారు. ఎన్ని కుతంత్రాలు చేసినా జనం సభలకు రావటంలేదని, గత్యంతరం లేక గ్రాఫిక్స్‌ను నమ్ముకున్నారని ఎద్దేవా చేశారు. సిద్ధం సభకు మీడియాకు అనుమతి లేదంటూ పోలీసు అధికారులతో నోటీసులు ఇప్పించారని, దీనికి ప్రధాన కారణం గ్రాఫిక్స్ బాగోతం బయట పడుతుందని రానివ్వలేదన్నారు. సిద్ధం సభల పేరిట సామాన్యులపై యుద్ధం ప్రకటించారని, సభకు రాకపోతే ప్రభుత్వ పథకాలు తొలగిస్తామని భయభ్రాంతులకు గురిచేయటం ఏమిటని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో అమలు కానీ హామీలు ఇచ్చి, నేడు వాటిని నిలబెట్టుకున్నానని జగన్ పచ్చి అబద్ధాలు చెబుతున్నారన్నారు. 85శాతం హామీలను అమలుచేయకుండా మాటతప్పి మడమ తిప్పారని విమర్శించారు. సంక్షేమానికి బడ్జెట్‌లో జగన్ 15శాతం ఖర్చు చేయగా, చంద్రబాబు 19 శాతం ఖర్చుచేశారని వివరించారు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే సీపీఎస్ రద్దుచేస్తానని చెప్పి మోసం చేశారన్నారు. ఇద్దరు బిడ్డలకు అమ్మఒడి అని చెప్పి ఒక్కబిడ్డతో సరిపెట్టి అందులోనూ కోతవేశారన్నారు. రైతు భరోసాకు రూ.12500 హామీపై మాట తప్పారన్నారు. రాష్ట్ర నిధుల నుంచి కేవలం రూ.7500 మాత్రమే ఇస్తున్నారని చెప్పారు. కేంద్రం ఇచ్చే రూ.6వేలను తానే ఇచ్చినట్లు అబద్ధాలు ఆడుతూ ప్రచారం చేసుకోవడం రైతులను దగా చేయటం కాదా అని ఏలూరి ప్రశ్నించారు. 25 లక్షలు పక్కాఇళ్ళు ఉచితంగా ఇస్తానని చెప్పి పేదలను అప్పులపాలు చేసి సెంటు పట్టాపేరుతో రూ.7వేల కోట్లు కుంభకోణం చేశారన్నారు. పంచాయతీలు, మున్సిపాలిటీలకు కేంద్రం పంపిన రూ.12వేల కోట్లు నిధులను జగన్ దారి మళ్ళించి స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారని అన్నారు. ప్రజలను మోసం చేయటానికి, మాయ చేయటానికి మేదరమెట్లకు ఆరు జిల్లాలలోని 50 నియోజకవర్గాల నుంచి ఆర్టీసీ, ప్రయివేట్ బస్సులలో రూ.వంద కోట్లు ఖర్చుచేసి జనాన్ని తరలించే ప్రయత్న చేశారని, అయినా సభ వెలవెల బోయిందన్నారు. అందుకే మీడియాపై ఆంక్షలు పెట్టారని ఏలూరి పేర్కొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

బల్లికురవ, మార్చి 11: తమకు రావాల్సిన జీతాల బిల్లు బడ్జెట్‌ను ప్రభుత్వం వెంటనే రిలీజ్ చేయాలని మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు సోమవారం స్థానిక ఎంఈవో కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి, ఫిబ్రవరి నెలలకు సంబంధించి ఇంతవరకు జీతాల బిల్లు కూడా పెట్టలేదని అన్నారు. దీంతో తమ కుటుంబాలు గడవటం చాలా కష్టంగా ఉందన్నారు. పనిచేసిన కాలానికి ప్రతినెలా ఒకటో తేదిన జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంఈవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘ నేతలు పెయ్యల రంగనాధ్, అంకమ్మరావు, నాగేశ్వరరావు, కొమ్మతోటి గోపి, అశోక్, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

అద్దంకిటౌన్, మార్చి 11: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సీడీపీవో ఏ. కృష్ణకుమారి అన్నారు. సోమవారం పౌష్టికాహార పక్షోత్సవాల్లో భాగంగా అద్దంకి-ఏ సెక్టార్‌లో అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో ఇచ్చే వైఎస్ఆర్ కిట్లు ఉపయోగించు కోవాలన్నారు. రాగులు, సజ్జలు, జొన్నలు, పప్పుధాన్యాలు, గుడ్లు, పాలు వల్ల కలిగే ఉపయోగాలను ఆమె వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

వేటపాలెం(చీరాలటౌన్), మార్చి 11: పోషకాహారంతో గర్భిణులు ఆరోగ్యంగా ఉంటారని ఏసీడీపీవో సుచిత్ర పేర్కొన్నారు. సోమవారం వేటపాలెం మండల పరిధిలోని దేశాయిపేట సెక్టార్ జీవరక్ష నగర్ ఆరోగ్య కేంద్రంలో ఘనంగా పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బాలింతలకు రాగి జావ, జొన్న, సజ్జ పిండులతో అల్పాహారం తయారీవిధానాన్ని వివరించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ లీలావతి, అంగన్‌వాడీ కార్యకర్తలు, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

22న దేవస్థానంలో విగ్రహాల ప్రతిష్ఠ

మార్టూరు, మార్చి 11: మార్టూరులోని గన్నవరం రోడ్డులో నూతనంగా నిర్మించిన శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయం ప్రతిష్ఠ కార్యక్రమం ఈనెల 22న నిర్వహించనున్నట్టు నిర్వాహక కమిటీ సభ్యులు ఒకప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి కన్యకాపరమేశ్వరి, విఘ్నేశ్వరుడు, గోపుర కలశం, మహావతార్ బాబాజీ విగ్రహాల ప్రతిష్ఠ జరుగుతుందన్నారు. ఈసందర్భంగా ఈనెల 20 నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. 22వతేదీ మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటుచేసినట్లు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

మార్టూరు, మార్చి 11: ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వాణిశ్రీ అన్నారు. సోమవారం మార్టూరులో ప్రకృతి వ్యవసాయంపై ఐదు రోజుల శిక్షణ తరగతులను ప్రారంభించి మాట్లాడారు. రసాయన పురుగుమందులను వినియోగించి పండించిన పంటల ద్వారా ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. ప్రతిఒక్కరూ ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఏపీఎం చిన్నయ్య, అడిషనల్ డీపీఎం మోహన్, రాజారత్నం, లక్ష్మీప్రసన్న, వెంకటేశ్వర్లు, అశోక్‌కుమార్, అప్పారావు, భారతి, ప్రకాష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

చెన్నకేశవ ఆలయ జీర్ణోద్ధరణ పనులకు శంకుస్థాపన

ఇంకొల్లు, మార్చి 11: మండలంలోని దుద్దుకూరు గ్రామంలో శ్రీభూనీలా సమేత శ్రీ చెన్నకేశవస్వామి ఆలయ జీర్ణోద్ధరణ పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. ప్రముఖ వేద పండితులు నారాయణం రమణదీక్షితులు, నారాయణం శశిధర్‌లు వేద మంత్రాలతో శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు, హోమం నిర్వహించారు. పలువురు ముత్తయిదువులు పూజా కార్యక్రమంలో పాల్గొని జలబిందెలతో శంకుస్థాపనలో పాల్గొన్నారు. ఈవో మీనిశెట్టి శ్రీనివాసరావు, ఆలయ అర్చకులు నారాణం శ్రీనివాసాచార్యులు, సత్తిబాబుతో పాటు పలువురు గ్రామస్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ

పర్చూరు, మార్చి 11: పదో తరగతి పరీక్షలకు సంబంధించి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సోమవారం రోటరీ అధ్వర్యంలో పరీక్షా సామగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు. మండలంలోని అన్నంబొట్లవారిపాలెం, ఉప్పుటూరు, అడుసుమల్లి హైస్కూల్ విద్యార్థులకు రోటేరియన్ నర్రా వెంకట్, లక్ష్మీసుధ దంపతుల ఆర్థిక సహకారంతో సమకూర్చిన పరీక్షా సామగ్రిని రోటరీ అధ్యక్షుడు నాగభైరు శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో రోటరీ ప్రతినిధులు పంబి సదానందరెడ్డి, కోమటి అంజనేయులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశం


మార్టూరు, మార్చి 11: మార్టూరులోని గన్నవరం రోడ్డులోగల కల్యాణ మండపంలో సోమవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశం జరిగింది. సమావేశానికి కేంద్ర మాజీమంత్రి జేడీ శీలం విచ్చేశారు. ఈసందర్భంగా మార్టూరు మండల పార్టీ అధ్యక్షుడిగా షేక్ మౌలాలి, ప్రధాన కార్యదర్శిగా అంజిరెడ్డిని నియమించారు. కార్యక్రమంలో పేరం ప్రభాకర్, తోట శివ, పఠాన్ రాజేష్, అంబేడ్కర్, పోతిన సంపత్, తదితరులు పాల్గొన్నారు.


వైసీపీని సాగనంపాలి

యద్దనపూడి(మార్టూరు), మార్చి 11: వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపడానికి తెలుగుదేశం పార్టీ, జనసేన కార్యకర్తలు కలిసి పనిచేయాలని ఇరు పార్టీల నాయకులు తీర్మానించారు. సోమవారం రాత్రి యద్దనపూడిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రెండు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు సమావేశమయ్యారు. సమావేశంలో తెలుగుదేశం, జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేయాలని చర్చించుకున్నారు. సమావేశంలో టీడీపీ నాయకులు రంగయ్య చౌదరి, కనపర్తి నాగేశ్వరరావు, గుదే తారకరామారావు, రావిపాటి సీతయ్య, జనసేన నాయకులు అయ్యప్ప, మధు, సూరవరపు పల్లి, తదితరులు పాల్గొన్నారు.

'సమన్వయంతో కలిసి పనిచేద్దాం'

ఇంకొల్లు, మార్చి 11: వచ్చే ఎన్నికలలో టీడీపీ, జనసేన కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ఏలూరి సాంబశివరావు గెలుపునకు కృషి చేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు నాయుడు హనుమంతరావు అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ఇరుపార్టీల పరిచయ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలలో కలిసి పనిచేసేందుకు సంయుక్త కార్యాచరణ ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు వలేరు మార్క్, జనసేన మండల అధ్యక్షుడు నారిశెట్టి ప్రవీణ్, డాక్టర్ శ్యాంసుందర్, పాలేరు రామకృష్ణ, గుంజి వెంకట్రావు, వీరగంధం ఆంజనేయులు, ఇంతియాజ్, తదితరులు పాల్గొన్నారు.


ఆంధ్రజ్యోతి
ప్రకటనల ప్రత్యేక సంచిక
మార్చి 12 2024
ప్రగతికి నవత
బాపట్లకు భవిత
- తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ


రాష్ట్ర ప్రగతిని ప్రపంచానికి చాటిచెప్పిన నిత్యశ్రామికుడు
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి
అడుగు జాడలలో పయనిద్దాం... రాష్ట్రాభివృద్ధిని సాధిద్దాం!
వేగేశన నరేంద్ర వర్మ
బాపట్ల తెలుగుదేశం జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి
సైకిల్ గుర్తుకే మన ఓటు

నరేంద్ర వర్మ అనే నేను..



కష్టపడి పైకొచ్చాను.. శ్రమ విలువ తెలిసినవాడిని.. పేదల కష్ట, నష్టాలను ప్రత్యక్షంగా చూసినవాడిని.. రాజకీయ మంటే సేవ కోసమే తప్ప అధికార దర్పం ప్రదర్శించటానికి కాదని నమ్మినవాడిని.. టీడీపీ జెండా ఉన్నదే బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలవటానికేనని మనసా వాచా నమ్మి ఆ జెండాను చేతబట్టి అధినేతను మెప్పించి బాపట్ల టీడీపీ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసుకున్నా.. నాపై నమ్మకం ఉంచి బాపట్ల ప్రజలు శాసన సభ్యుని ఉద్యోగం నాకు కల్పిస్తే ప్రజల సేవలో తరిస్తాను. యువతను పట్టిపీడిస్తున్న నిరుద్యోగ భూతాన్ని రూపుమాపటమే ప్రధాన అజెండాగా నా కార్యాచరణ ఉంటుంది. మరోసారి వినమ్ర పూర్వకంగా బాపట్ల ప్రజలను అభ్యర్థిస్తున్నాను. నాపై నమ్మకం ఉంచి నాకు బాపట్ల ఎమ్మెల్యేగా ఎన్నికయ్యే అవకాశం కల్పిస్తే బాపట్ల అభివృద్ధి ఎలా ఉంటుందో ప్రజలకు చూపిస్తా.. అని బాపట్ల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ ఆంధ్రజ్యోతితో అన్నారు. మరిన్ని అంశాలపై ఆయనకున్న స్పష్టత నరేంద్రవర్మ మాటల్లోనే...

- పేదల కష్టనష్టాలను ప్రత్యక్షంగా చూశా..
- నాపై నమ్మకం ఉంచండి..
- గెలిచి ప్రజల సేవలో తరిస్తా..
- ప్రతి సమస్య పరిష్కరిస్తా..
- పరిశ్రమలు తెస్తా.... ఉపాధి కల్పిస్తా
- బాపట్లను అభివృద్ధి చేసి చూపిస్తా
- వేగేశన నరేంద్ర వర్మ

బాపట్ల అసెంబ్లీ స్థానం నుంచి తెలుగుదేశం అభ్యర్థిగా బరిలో దిగుతున్న వేగేశన నరేంద్రవర్మ రైతు కుటుంబంలో జన్మించారు. గుంటూరు మెడికల్ స్టోర్‌లో గుమస్తాగా చేరి చిన్న వ్యాపారంతో ప్రారంభించిన ఆయన జీవితం అంచలంచలుగా వ్యాపారవేత్తగా ఎదిగింది. బాపట్ల నియోజకవర్గంలో అనేక పరిశ్రమలు స్థాపించి 3,500మందికిపైగా ఉపాధి కల్పిస్తున్నారు. శాసనసభ్యునిగా గెలిపిస్తే బాపట్లను రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని పలురంగాల్లో 15వేలమందికి ఉపాధి కల్పిస్తానని భరోసానిస్తున్నారు. అన్ని రంగాల్లో బాపట్లను అభివృద్ధి చేస్తానని నరేంద్రవర్మ స్పష్టం చేశారు. ఆయన ఆలోచనలు ఆంధ్రజ్యోతితో ఈవిధంగా పంచుకున్నారు..


15 వేల మందికి ఉపాధి కల్పిస్తా..

రెండులక్షల జనాభా ఉన్న బాపట్ల నియోజకవర్గంలో నిరుద్యోగ యువత 15వేలమంది వరకు ఉన్నట్లు గుర్తించాం. వీరందరి వివరాలు వేగేశన ఫౌండేషన్ సిబ్బంది ద్వారా సేకరించి వివిధ పరిశ్రమల యజమానులతో మాట్లాడి అక్కడ అవసరం ఉన్నవారిని అనుసంధానం చేసి ఉపాధి కల్పిస్తాం. యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి కొత్తయూనిట్‌లు స్థాపించి స్వయం ఉపాధి పొందే విధంగా చర్యలు చేపడతాం. పారిశ్రామిక రంగంలో బాపట్లకు ఇతోధిక కేటాయింపులు జరిగేలా కృషి చేస్తాను. చేతి వృత్తులలో అపార ప్రతిభ ఉన్న ఆణిముత్యాలాంటి వారు ఎంతోమంది ఉన్నారు. వారందరికి ఆర్థికంగా చేయూతనందించి వారి కాళ్ళమీద వారు నిలబడేలా కృషి చేస్తాను. శాసనసభలో నిరుద్యోగ భూతాన్ని రూపుమాపటానికి నావంతుగా గళాన్ని అక్కడ వినిపిస్తా.

డ్రైనేజి వ్యవస్థ ఆధునికీకరించి...

బాపట్ల నియోజకవర్గంలో డ్రైనేజి వ్యవస్థ సరిగ్గాలేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈవ్యవస్థను ఆధునికీకరించి దోమల నిర్మూలనకు కృషి చేస్తాం. డ్రైనేజి వ్యవస్థ సరిగ్గా లేక పారిశుధ్యం అధ్వానంగా మారి దోమల వ్యాప్తి అధికమౌతోంది. రోడ్ల ఆధునికీకరణ

(మిగతా 5వ పేజీలో)


నరేంద్రవర్మ గెలుపు
బాపట్ల అభివృద్ధికి మలుపు
ఆలోచించి ఓటు వేయండి...
నరేంద్రవర్మను గెలిపించండి...
అభివృద్ధికి నాంది పలకండి...
పిట్టలవానిపాలెం మండల తెలుగుదేశం,
జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు
సైకిల్ గుర్తుకే మన ఓటు

అనే నేను..

(3వ పేజీ తరువాయి)

పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేసే చర్యలుండవు. ప్రణాళికాబద్ధంగా డ్రైనేజి వ్యవస్థను ఆధునికీకరించి ప్రజల వెతలను తీరుస్తాను. గెలిచిన వెంటనే సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించి ప్రజలకు మేలు జరిగేవిధంగా చూస్తాం.

◆ తీర గ్రామాలకు హెచ్‌డీపీ లైన్ ద్వారా తాగునీరు..

నియోజకవర్గంలోని తీరప్రాంత గ్రామాలకు హెచ్‌డీపీ లైన్‌లు వేసి తాగునీరు అందిస్తాం. ప్రతి ఇంటికి కుళాయి ఏర్పాటు చేసి తాగునీటి సమస్య తలెత్తకుండా శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపడుతా ప్రతి కుటుంబానికి స్వచ్ఛమైన తాగునీటిని అందించటమే లక్ష్యంగా పనిచేస్తా. బాపట్ల జిల్లా కేంద్రం కావటంతోపాటు పెరిగిన జనాభా దృష్ట్యా పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా అదనపు సమ్మర్ స్టోరేజి ట్యాంక్ ఏర్పాటు చేస్తా. చెరువు సామర్థ్యం చాలక ప్రస్తుతం రోజుమార్చి రోజు తాగునీటిని సరఫరా చేస్తున్నారు. దీనికి శాశ్వత పరిష్కారం చూపిస్తూ మరో

నిజాయితీగా పనిచేస్తాను..

కష్టాన్ని ఇష్టంగా భావించి చేపట్టిన ప్రతిపనిలో విజయం సాధించాను. నేటి రాజకీయాలలో పెరిగిపోయిన అవినీతి, అక్రమాలను నిర్మూలించి ప్రజలకు నిజాయితీతో కూడిన పాలన అందించాలని ఎంతో కసితో రాజకీయాల్లోకి వచ్చాను. పాలనలో వ్యత్యాసం చూపిస్తాను. ప్రజలకు మంచిపాల అందిస్తాను. సంపాదించుకోవటానికి రాజకీయాల్లోకి రాలేదు.. సంపాదించిన తర్వాతే వచ్చాను. ప్రజలకు సేవచేస్తాను. రాజకీయమంటే అధికార దర్పం ప్రదర్శించటమనే నానుడిని రూపుమాపి రాజకీయాన్ని సేవకు ప్రత్యామ్నాయంగా మార్చి చూపిస్తాను. వ్యాపారులు, ఉద్యోగులు, ఇతర ఏ రంగాన్ని అధికారం అడ్డు పెట్టుకొని వేధించే నీతిమాలిన పనులకు నేను దిగబోనని హామీ ఇనిస్తున్నాను. నిజాయితీగా నిబద్ధతగా ప్రజల సేవకోసమే పాటుపడుతానని ఘంటాపథంగా చెబుతున్నాను.



వృద్ధులను అప్యాయంగా పలకరిస్తూ...

ఎస్ఎస్ ట్యాంక్‌తోపాటు అవసరమైన ప్రతిచోట ఓవర్ హెడ్‌ట్యాంక్‌లు ఏర్పాటు చేసి పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా చూస్తా.

● సాగునీటి వనరులు విస్తృతం చేస్తా..

నాలుగేళ్ళుగా పంటకాల్వలో పూడికతీతలు తీయకపోవటంతో రైతుల వెతలు అన్నిఇన్నీ కాకుండాపోయాయి. చిన్నపాటి వర్షాలకే డ్రైనేజి పొంగి పొలాల్లోకి నీరు రావటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కాల్వల మరమ్మత్తులు చేపట్టకపోవటంతో చివరి ఆయుకట్టుకు నీరందక పంటలు ఎండిపోయి రైతులు కన్నీరు **(మిగతా 6వ పేజీలో)**



అనే నేను..



(5వ పేజీ తరువాయి)

పెడుతున్నారు. వైసీపీ ప్రభుత్వంలో నీటిపారుదల రంగాన్ని పూర్తిగా అస్థవ్యస్థం చేసి అన్నదాతలను నిలువునా ముంచేసింది. అన్నదాతలను ఆదు కోవటమే ప్రధాన లక్ష్యంగా నా కార్యాచరణ ఉండనుంది. రైతుసంఘాల నాయకులతో కూడా చర్చించి రైతుల అగచాట్లు తీర్చటానికి శాశ్వత ప్రాతిపదికన ఏమిచేయటానికి అవకాశం ఉంటుందో అన్నిటిని చేస్తాను. వ్యవసాయం ప్రధాన వనరుగా ఉన్న బాపట్ల నియోజకవర్గంలో రైతుల సంక్షేమం దృష్ట్యా సాగునీటి కాల్వలు ఆధునికీకరిస్తాం. నీరులేక ఒక్క ఎకరా కూడా దెబ్బతినకూడదన్న లక్ష్యంతో పూర్తి స్థాయిలో కాల్వలు మరమ్మత్తులు చేయించి ఇంజనీరింగ్ వ్యవస్థను మెరుగు పరిచి రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తాను. ప్రతి రైతుకు మేలు చేస్తాను.

టూరిజం హబ్‌గా అభివృద్ధి చేస్తా..

బాపట్ల భౌగోళిక పరిస్థితుల రీత్యా పర్యాటక రంగం అభివృద్ధికి అత్యధిక అవకాశం ఉంది. నాలుగేళ్ళ నుంచి మాటలు తప్పితే ఒక్కరూపాయి పర్యాటక రంగానికి ప్రభుత్వం విదిల్చిన పాపాన పోలేదు. తీరప్రాంత మొత్తాన్ని వైసీపీ చెరబట్టి వాతావరణ సమతుల్యాన్ని కూడా దెబ్బతీసింది. ఆటవిడుపు కోసం వచ్చే పర్యాటకులు కూడా భద్రత కారణాల దృష్ట్యా కొంత అసౌకర్యానికి గురవుతున్నారు. పర్యాటక రంగంలో బాపట్లను గోవా సరసన నిలబెట్టి వేలమందికి ఆరంగంలో ఉపాధి కల్పించే బాధ్యతను నేను తీసుకుంటాను. తీరప్రాంతం అభివృద్ధితో పాటు పట్టణంలో స్పోర్ట్స్ క్లబ్ ఇతర ఆటవిడుపు ప్రణాళికలపై కూడా దృష్టి పెడుతాను. ప్రముఖ పర్యాటక కేంద్రంగా ఉన్న బాపట్ల మండలం సూర్యలంక సముద్రతీరం నుంచి చీరాల ఓడరేవు వరకు బాపట్లను టూరిజం హబ్‌గా అభివృద్ధి చేస్తాను. తద్వారా హోటల్స్, వ్యాపార సంస్థలు అధికంగా వచ్చి నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుంది. ప్రభుత్వానికి ఆదాయవనరులు మెరుగుపడుతాయి. ఈవిధంగా అభివృద్ధి, సంక్షేమం లభిస్తాయి.

ప్రయాణ సౌకర్యం మెరుగుపరుస్తా..

బాపట్ల నుంచి జిల్లాలోని అన్ని ప్రాంతాలకు నేరుగా రవాణా అనుసంధానం అనేది ప్రస్తుతం లేదు. జిల్లా కేంద్రంలో ఉండాల్సిన మెరుగైన రవాణా సదుపాయాలపై వైసీపీ దృష్టి పెట్టిన పాపాన పోలేదు. జిల్లా కేంద్రానికి నిబంధనల ప్రకారం రావాల్సిన బస్సుల కేటాయింపులో కూడా అన్యాయం జరిగింది. ఇక రైళ్ళ హాల్టింగ్ విషయంలో కనీసం వినతిపత్రాలు ఇచ్చిన దాఖలాలు కూడాలేవు. బాపట్ల జిల్లా కేంద్రం అయినప్పటికి ఇక్కడ రైల్వేస్టేషన్‌లో అన్ని రకాల రైళ్ళు ఆగడం లేదు. ఎంపీ సహకారంతో అన్ని సహకారంతో అన్ని రైళ్ళు బాపట్లలో ఆగేవిధంగా చేస్తాం. ఆర్టీసీ సర్వీస్‌లు పెంచి ప్రయాణికులకు మెరుగైన వసతులు కల్పిస్తాం. రహదార్లు అభివృద్ధి చేసి ప్రయాణ సౌకర్యం మెరుగుపరుస్తాం.

దీక్షబూని ఇంటింటికి తిరిగాను..

దీక్షబూని మీమాట-నాబాట కార్యక్రమం చేపట్టి ఇంటింటికి తెలుగుదేశం తీసుకెళ్ళాను. ఎన్నికల మేనిఫెస్టో గురించి వివరించటంతోపాటు వ్యక్తిగతంగా నేను చేసే కార్యక్రమాలు, చేయబోయే కార్యక్రమాలు గురించి వివరించాను. గత ఏడాది మార్చి 22 నుంచి ఈ ఏడాది మార్చి3వ తేదీ వరకు నియోజకవర్గంలోని 73,600 గృహాలను సందర్శించాను. 2,500 కిలోమీటర్లు నడిచాను. ప్రతి కుటుంబానికి భరోసా కల్పించాను. ప్రతి గుడిసెకి ప్రతి ఇంటికి వెళ్ళాను. వాళ్ళ కన్నీళ్ళు చూశాను. వాళ్ళ కష్టాలను ఆలకించాను. అన్నింటికి మదిలో ఒక పరిష్కారాన్ని వెతికే ఉంచుకున్నాను. ప్రజాప్రతినిధిగా ఎన్నికైన మరుక్షణం నుంచే మీమాట- నాబాట కార్యక్రమంలో నా దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించి సగర్వంగా మరొకసారి మీ కుటుంబ సభ్యుడిగా మీ గడపలో అడుగుపెడతాను.

పేదల కష్టాలు రాజకీయాల వైపు నడిపించాయి...

వేగేశన ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించే సమయంలో పేద ప్రజలు పడుతున్న కష్టాలు ప్రత్యక్షంగా చూశాను. వారి కష్టాలు చూచి చలించిపోయి రాజకీయాలలోకి వచ్చి నాయకునిగా సేవలు విస్తరించాలని నిర్ణయించుకున్నాను. ప్రజల ఆకాంక్ష కుటుంబ సభ్యులు ప్రోత్సాహంతో పేదల సంక్షేమం కోసం నాకు, నా తండ్రికి ఇష్టమైన తెలుగుదేశంపార్టీ ద్వారా రాజకీయాల వైపు అడుగులు వేశాను. బాపట్ల ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్నాను. ప్రజలు గెలిపించి శాసన సభకు పంపిస్తే బాపట్లను సర్వతోముఖాభివృద్ధి చేస్తాను.

అవినీతి, అక్రమాలపై పోరాటం..

ఈ నాలుగున్నరేళ్ళ వ్యవధిలో బాపట్లలో ఉన్న సహజ వనరులు పెద్దఎత్తున లూటికి గురయ్యాయి. ముఖ్యంగా పుడమితల్లికి తీరని శోకాన్ని వైసీపీ మిగిల్చింది. నేతలపై వచ్చిన ఆరోపణలన్నిటి మీద పారదర్శకంగా విచారణ చేపట్టి వారిని ప్రజా కోర్టులో దోషులుగా నిలబెడుతాను. రూపాయి రూపాయి కూడబెట్టుకొని సొంత ఇంటి కల కోసం రియల్టర్ల మోసాల బారిన పడేవారికి అండగా నిలుస్తాను. ప్రభుత్వం వైపు నుంచి ఈ నాలుగున్నరేళ్ళలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ కోరుతాను. బాపట్ల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జిగా బాధ్యత చేపట్టిన నాటి నుంచి పాలకుల అవినీతి, అక్రమాలపై అలుపెరగని పోరాటం చేస్తున్నాను. అక్రమ ఇసుక తవ్వకాలు, జగనన్న కాలనీల్లో భూసేకరణలో అక్రమాలపై ప్రశ్నించి నిలదీశాను. అధ్వానపు రోడ్లు, నిత్యావసర వస్తువుల ధరల మోత, కరెంట్ బిల్లుల పెంపుదల వంటి ప్రభుత్వ విధానాలపై ఆందోళనలు చేశాను.



ఆధ్యాత్మిక సేవలు అజరామరం

బాపట్ల : వేగేశన ఫౌండేషన్ ఛైర్మన్, తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ చేస్తున్న ఆధ్యాత్మిక సేవలు అజరామరం. కుల, మతాలకు అతీతంగా అన్నివర్గాల ప్రజలతో కలిసి ప్రతి పండుగను జరపడం.. వారితో కలిసి సంతోషించటం నరేంద్రవర్మకే సొంతం. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనతో ఉండాలని ఆకాంక్షించి రంజాన్ మాసంలో ముస్లింలకు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడమే కాకుండా మౌజమ్, ఇమామ్‌లకు రంజాన్‌తోఫా అందిస్తున్నారు. ప్రతి ఏడాది క్రిస్మస్ నెలలో క్రైస్తవులతో కలిసి వేడుకలు జరుపుకోవడంతోపాటు వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రాండ్‌క్రిస్మస్ వేడుకను ఘనంగా నిర్వహించటంతో పాటు ఫాస్టర్‌లకు నూతన వస్త్రాలు బహూకరిస్తున్నారు. కార్తీకమాసంలో సూర్యలంక సముద్రతీరానికి వచ్చే భక్తులకు అల్పాహారం అందించటంతోపాటు కార్తీక పౌర్ణమి రోజు పెద్దఎత్తున పూజలు నిర్వహిస్తున్నారు. దేవాలయాలు, చర్చిలు, మసీదులు నిర్మించుకోవడానికి ఆర్థికసాయం అందించి ప్రోత్సహిస్తున్నారు. పిట్టలవానిపాలెంలో ప్రతి ఏడాది సంక్రాంతి ఉత్సవాలు, గ్రామీణ క్రీడలు నిర్వహించేందుకు ఆర్థికసాయం చేస్తున్నారు. ప్రతి ఏడాది శ్రీమత్సుందరవల్లీ రాజ్యలక్ష్మీ సమేత క్షీరభావన్నారాయణ స్వామి ఆలయంలో జరిగే పూజల్లో పాల్గొనటంతోపాటు రథోత్సవంలో పాల్గొని స్వామివారి ఆశిస్సులు అందుకుంటున్నారు. నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని కోరుతూ అనేక హోమాలు, యజ్ఞాలు వంటివి చేయిస్తూ ఆధ్యాత్మిక సేవలో నరేంద్రవర్మ పునీతమవుతున్నారు. ఫౌండేషన్ ద్వారా ఈ విధమైన సేవలందిస్తున్న నరేంద్రవర్మ రాజకీయ రంగంలో కూడా రాణించి మరెన్నో మెరుగైన సేవలందించాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.


సూర్యలంక సముద్రతీరంలో కార్తీకపూజలు చేస్తున్న వేగేశన నరేంద్రవర్మ, టీడీపీ శ్రేణులు


ముస్లిం మతపెద్దలతో కలిసి రంజాన్ ప్రార్థనలు చేస్తున్న వేగేశన


గ్రాండ్ క్రిస్మస్ వేడుకల్లో అతిథులతో కలిసి కేక్ కట్ చేస్తున్న నరేంద్రవర్మ

నమ్మిన సిద్ధాంతాలతో రాజకీయాల్లోకి..



బాపట్ల : జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని, అనుక్షణం ఆ లక్ష్యం దిశగా ప్రయాణం చేస్తే విజయం తథ్యం. ఆ గమ్యం చేరటానికి నిరంతరం శ్రమించాలి అనే సిద్ధాంతాన్ని నమ్మిన వేగేశన నరేంద్రవర. తాను రాజకీయ ప్రవేశం చేయటానికి దివ్యాంగుడైన ఓ విద్యార్థి కష్టం ప్రేరేపణకు గురిచేసిందని ఆయన చెబుతారు. బాపట్ల మండలం మరుప్రోలువారిపాలెం ప్రభుత్వ పాఠశాలలో వేగేశన ఫౌండేషన్ ద్వారా పుస్తకాలు పంపిణీ చేసేందుకు వెళ్ళిన నరేంద్రవర్మ కళ్ళకు ఓ దివ్యాంగుడైన విద్యార్థి నేలపై పాకుతూ పాఠశాలకు రావటాన్ని చూశారు. ఆ ఘటన ఆయనని కలిచివేసింది. ఆ బిడ్డ వద్ద కెళ్ళి కుటుంబ నేపథ్యం గురించి అడిగి తెలుసుకోగా తండ్రి చనిపోయాడని తల్లి వేరే వివాహం చేసుకొని వెళ్ళిపోయిందని అప్పటినుంచి అవ్వ దగ్గర ఉండి మధ్యాహ్నం పాఠశాలకు వచ్చి భోజనం తిని బాక్స్‌లో భోజనం పెట్టించుకొని తీసుకెళ్ళి రాత్రికి ఆ భోజనం తింటానని చెప్పటంతో నరేంద్రవర్మ కంట నీరుపెట్టుకున్నారు. నాకు ఎవరులేరని చెప్పటంతో చలించిపోయారు. ఇలాంటి వారికి ఎంతో సేవ చేయాలని ఆయన భావించారు. చిన్నపిల్లల కోసం, తల్లిదండ్రులు లేని వారి కోసం అనాధ శరణాలయం పెట్టి ప్రజాసేవ చేయాలని భావించారు. అప్పుడే తనకు రాజకీయ అరంగ్రేటం చేయాలనే ఆలోచన వచ్చింది.

తండ్రి పట్టిన జెండాతో..



సభలో మాట్లాడుతున్న వేగేశన

వేగేశన నరేంద్రవర్మ తండ్రి వేగేశన కృష్ణంరాజు టీడీపీ ఆవిర్భావం నుంచి ఆజెండా పట్టుకొని పార్టీలో పనిచేశారు. తండ్రి పట్టిన జెండాతో రాజకీయాలలోకి వెళ్ళాలని భావించిన నరేంద్రవర్మ టీడీపీలో క్రియాశీలకంగా పనిచేస్తూ వచ్చారు. బాపట్ల ఎమ్మెల్యేగా గెలుపొంది వేగేశన ఫౌండేషన్ అనుసంధానం చేసి అందరికి సేవ చేయాలని నిర్ణయించుకున్నారు. ఈనేపథ్యంలో 2019లో బాపట్ల ఎమ్మెల్యే టిక్కెట్టు ఆశించారు. అప్పటి రాజకీయ పరిస్థితుల దృష్ట్యా బాపట్ల టీడీపీ టిక్కెట్టు అన్నంసతీష్ ప్రభాకర్‌కు ఇవ్వటంతో ఆయన గెలుపు కోసం నరేంద్రవర్మ పనిచేశారు. ఆ తర్వాత జరిగిన రాజకీయ పరిణామాలతో బాపట్ల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జిగా నరేంద్రవర్మను అధినేత నారా చంద్రబాబునాయుడు నియమించారు. బహిరంగ సభలో నరేంద్రవర్మను బాపట్ల నుంచి గెలపించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. దీంతో నరేంద్రవర్మ మరింత ఉత్సాహంతో నియోజకవర్గంలో పర్యటించి పార్టీ కోసం విస్తృతంగా పనిచేశారు. ఆయన కష్టాన్ని, చేస్తున్న సేవలను గుర్తించిన అధినేత నారా చంద్రబాబు నాయుడు ఇటీవల తెలుగుదేశం, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా బాపట్ల నియోజకవర్గానికి ఆయనను ప్రకటించారు. గత నాలుగు పర్యాయాలుగా బాపట్ల నియోజకవర్గంలో టీడీపీ ఓటమిపాలు అవుతోంది. ఈ ఎన్నికల్లో తాను విజయం సాధించి అనుకున్న లక్ష్యం ప్రకారం పదిమందికి మంచి చేయాలని భావిస్తున్నారు. చంద్రబాబు నాయుడు అడుగుజాడలలో పయనిస్తున్నారు.




కుటుంబం.. వెన్నంటి

బాపట్ల: విభిన్న రంగాల్లో విశిష్టఖ్యాతినార్జిస్తున్న వేగేశన నరేంద్రవర్మ ఎదుగుదల వెనుక కుటుంబ సభ్యుల ప్రోత్సాహం నిండుగా ఉంది. చదువు మానుకొని వ్యాపారం చేయాలన్న ఆలోచనతో 1986లో గుంటూరు మెడికల్ స్టోర్‌లో చేరటానికి వెళతానని తండ్రి కృష్ణంరాజుకు చెప్పిన వెంటనే వద్దని చెప్పకుండా కొడుకు మీద నమ్మకంతో బస్ ఎక్కించి పంపించారు. ఇద్దరు అన్నలు వేగేశన మూర్తిరాజు, వేగేశన మధుమూర్తి రాజులు ఆటంక పరచలేదు. అక్కడ ప్రారంభమైన ప్రోత్సాహం ఆయనకు కుటుంబ సభ్యులు నుంచి అందుతూనే ఉంది. 1992లో వివాహం చేసుకున్న తర్వాత భార్య హరికుమారి కూడా నరేంద్రవర్మకు ప్రోత్సాహం అందిస్తూనే ఉంది. అన్నలు, స్నేహితులతో కలిసి చేసే ప్రతి వ్యాపారాన్ని వెన్నుతట్టి ప్రోత్సహించింది. ఆమె ప్రోత్సాహంతో అంచలంచలుగా ఎదిగి నేడు ఏడాదికి రూ.500 కోట్ల టర్నోవర్, 3వేల మందికిపైగా ఉపాధి కల్పించటంతోపాటు నియోజకవర్గ ప్రజలకు విశేష సేవందిస్తున్నారు. నరేంద్రవర్మ ఆలోచన విధానాలను పుణికి పుచ్చుకున్న కుమారుడు వేగేశన రాకేష్‌వర్మ కూడా తండ్రి అడుగుజాడలలో పయనిస్తూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. వ్యాపార, సేవా కార్యక్రమాల్లో క్షణం తీరికలేకుండా ఉండే నరేంద్రవర్మ రాజకీయాల ద్వారా ప్రజలకు సేవచేయాలని భావించటంతో భార్య, కుమారుడు ప్రోత్సాహం లభించటంతో కార్యకర్త నుంచి నేడు ఎమ్మెల్యేగా పోటీచేయటానికి సిద్ధమయ్యారు. 2024 సంవత్సరం నరేంద్రవర్మకు సువర్ణాక్షరాలతో లిఖించబడే సంవత్సరంగా ఉంటుందని కుటుంబ సభ్యులు, స్నేహితులు, ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. నాలుగు పర్యాయములు ఓటమిపాలైన తెలుగుదేశం ఈ పర్యాయం నరేంద్రవర్మకు విజయాన్ని అందిస్తుందని ప్రతి ఒక్కరు దీమా వ్యక్తం చేస్తున్నారు.

ఆక్వా రంగంలో మేటి..

ఆక్వారంగంలో అందెవేసిన చేయిగా నరేంద్రవర్మ ఖ్యాతిగడించారు. విదేశీ మార్గద్రవ్యాన్ని ఆర్జించి పెట్టే ఆక్వాకల్చరల్ మరెవరు నరేంద్రవర్మకు సాటిరారు. వందలాది ఎకరాలలో ఆక్వాసాగు చేసి తీరంలో నీలివిప్లవం సాధనకు రాయల్‌మెరైన్ ఇంఫెక్స్‌ను స్థాపించారు. ఆధునీక సాంకేతికతతో రొయ్యలసాగులో అధిక ఉత్పత్తులు సాధించటంలో నరేంద్రవర్మ నెంబర్‌వన్‌గా నిలిచారు. అందుకు గుర్తింపుగా 2015లో ఉత్తమరైతు అవార్డు, 2016లో బెస్ట్‌క్వాలిటి అవార్డు, 2017లో బెస్ట్ ఆక్వాకల్చర్‌సెక్టార్ అవార్డులను కేంద్రవ్యవసాయశాఖ నరేంద్రవర్మకు అందజేసి సముచితంగా గౌరవించింది. బాపట్లలో నిర్మించిన పార్టీ కార్యాలయం ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన మినీమహానాడులో టీడీపీ అతిరథ మహారధులు పాల్గొన్న సభలో తెలుగుదేశంపార్టీ కార్యకర్తలో జోష్ నింపారు. కార్యకర్తలే నా ఊపిరి, నాప్రాణం అనే రీతిలో మరింత ఉత్సాహాన్ని నింపారు. అధినేత నారా చంద్రబాబునాయుడు బాపట్ల తెలుగుదేశం అభ్యర్థిగా వేగేశన నరేంద్రవర్మను ప్రకటించారు. బాపట్ల ఎమ్మెల్యేగా గెలిచి నారా చంద్రబాబునాయుడుకు కానుకగా ఇస్తానని నరేంద్రవర్మ స్పష్టం చేశారు. టీడీపీ,జనసేన ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న నరేంద్రవర్మ బలమైన ప్రణాళిక రూపొందించే దిశగా ముందడుగు వేస్తున్నారు.



చంద్రన్న బాటలో... ప్రగతికి సారథినై
ప్రజలకు బంధువునై... సాగడమే నా లక్ష్యం.
టిడిపి జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారితో
బాపట్ల తెలుగుదేశంపార్టీ, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి
శ్రీ వేగేశన నరేంద్రవర్మ గారు
జనహితమే అభిమతంగా... ప్రజాసేవే పరమావధిగా...
నిరూపమానమైనది మీ సేవానిరతి.
క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్ళే
శ్రీ వేగేశన నరేంద్రవర్మ గారికి
అసలు సిసలైన గుర్తింపు లభించడం హర్షనీయం, అభినందనీయం...
సైకిల్ గుర్తుకే మన ఓటు
బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన పార్టీలు



సొంత లాభం కొంతమానుకొని పొరుగు వానికి తోడ్పడాలనే మాటను నమ్మారాయన. ప్రజలతో మమేకం అవుతూ.. ఆర్తులకు నేనున్నాంటూ భరోసానిస్తున్నారు. ఆయనే వేగేశన నరేంద్రవర్మ. పరిశ్రమల ద్వారా వేలాదిమందికి ఉపాధి కల్పిస్తున్నారు. కులమతాలకు అతీతంగా విశేష సేవలందిస్తూ సేవారంగంలో రారాజుగా నిలిచారు. రక్షిత మంచినీటి పథకాలు, పేదవిద్యార్థులకు చేయూత.. ఇలా ఒకటేమిటి విశేష సేవలతో విస్తృత ఆదరణ పొందుతున్నారు.

సేవా శ్రామికుడు.. వేగేశన



బాపట్ల : చిన్ననాటి నుంచి కష్టపడే మనస్థత్వం కలిగిన వేగేశన నరేంద్రవర్మ 2015వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కలిసిన సందర్భంలో తాను చేస్తున్న వ్యాపారం, ఉపాధి రంగాలు గురించి తెలిపారు. నారా లోకేష్ ఈ సందర్భంలో సేవా కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఆ దిశగా ఆలోచన చేసిన నరేంద్రరవర్మ సేవా కార్యక్రమాలు ఏవిధంగా చేయాలని గుంటూరులోని తమ సిద్ధాంతి వశిష్ఠను కలిశారు. ఆయన సూచన మేరకు తమ వంశం పేరుమీద ఫౌండేషన్ ఏర్పాటు చేయాలని చెప్పటంతో 2016లో వేగేశన ఫౌండేషన్ స్థాపించి నాటి నుంచి నేటి వరకు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. రాబోయే రోజుల్లో కూడా దీనిని మరింతగా విస్తరించేందుకు కృషి చేస్తున్నారు.

వేగేశన ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు..


మానవసేవే మాదవసేవగా భావించి వేగేశన ఫౌండేషన్ స్థాపించిన నరేంద్రవర్మ బాపట్లని యోజకవర్గం సముద్రతీరప్రాంతం కావటంతో ఈప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన మినరల్‌వాటర్ సరఫరా చేయాలనే ఆలోచన చేశారు. అనుకున్నదే తడువుగా తాగునీటి కోసం నియోజకవర్గంలోని కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలాలతోపాటు బాపట్ల మండలంలో కూడా మినరల్ వాటర్‌ప్లాంట్‌లు ఏర్పాటు చేశారు. తద్వారా ఇంటివద్దకే తాగునీటిని అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి కొనసాగిస్తున్నారు.

- ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు అటు చదువుల్లోను, ఇటు ఆటపాటలలోను రాణించటానికి కుల,మత వర్గాబేదాలులేకుండా అందరికి ఆర్థికసాయం అందిస్తూ ప్రోత్సహిస్తున్నారు.
- బాపట్లనియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఫౌండేషన్ ద్వారా ఉచితంగా నోట్‌పుస్తకాలు పంపిణి చేస్తున్నారు.
- సర్వమతాల సమానత్వం పాటిస్తూ ఎన్నోదేవాలయాలు, చర్చిలు, మసీదుల నిర్మాణానికి, అభివృద్ధికి ఆర్థిక ఆర్థిక చేయూతను అందిస్తున్నారు.
- నిరుపేద కుటుంబాలకు ఖరీదైన వైద్యసేవలను ఉచితంగా అందించాలనే సంకల్పంతో నిపుణులైన డాక్టర్‌లచే ఉచిత వైద్యశిబిరాలు, కంటి వైద్య శిబిరాలు నిర్వహించటం మందులు, కళ్ళజోళ్ళు ఉచితంగా ఇవ్వటం, అవసరమైనవారికి శస్త్రచికిత్సలు చేయిస్తున్నారు.
- ప్రభుత్వపాఠశాలలు, కళాశాలలో చదువుకుంటున్న ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీచేస్తున్నారు.
- బాపట్ల నియోజకవర్గంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నష్టపోయిన కుటుంబాలకు సాయం చేస్తున్నారు.
- దివ్యాంగులకు ట్రైసైకిళ్ళు, దుస్తులు, ఆర్థికసాయం అందిస్తూ వారిలో మనోధైర్యం కల్పిస్తున్నారు.
- గ్రామీణ క్రీడలను ప్రోత్సహిస్తూ కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ వంటి టోర్నమెంట్‌లకు బహుమతులు ప్రకటించటంతోపాటు జాతీయ స్థాయిలో సూర్యలంక సముద్ర తీరాన బీచ్ కబడ్డీ పోటీలు నిర్వహించారు.




కార్తీక వనసమారాధనలో అన్న వితరణ చేస్తూ..

- క్రీడాకారులకు ఆర్థికసాయం అందించి అంతర్జాతీయ స్థాయిలో రాణించే విధంగా వారిని ప్రోత్సహిస్తున్నారు. గ్రామీణ సంప్రదాయ క్రీడల్లో భాగమైన ఎడ్ల పందాలు, బండలాగుడు వంటి పందాలను నిర్వహించి రైతుల్లో స్ఫూర్తిని, ఉత్తేజాన్ని నింపి పశుసంపదను పెంపొందించటానికి కృషి చేస్తున్నారు.
- పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమని భావించి పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు మొక్కలు నాటి పెంచేవిధంగా ప్రోత్సహిస్తున్నారు.
- పవిత్ర రంజాన్ మాసంలో ఇమామ్, మౌజన్‌లకు రంజాన్‌తోఫా అందించటంతోపాటు పెద్దఎత్తున ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేస్తున్నారు. కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా కార్తీక దీపోత్సవ కార్యక్రమాలు, సంక్రాంతి సంబరాలు జరుపుతున్నారు. క్రైస్తవ సోదరులు అత్యంత ఘనంగా జరుపుకునే క్రిస్మస్ వేడుకలు భారీ ఎత్తున నిర్వహించి నియోజకవర్గంలోని పాస్టర్లరే నూతన వస్త్రాలు బహూకరిస్తున్నారు.



క్రిస్మస్ వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న వేగేశన



రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు వడ్డిస్తున్న నరేంద్రవర్మ

క్లాస్ అయినా.. మాస్ అయినా...



బాపట్ల: ప్రజల కోసం.. ప్రగతి కోసం.. నిరంతరం శ్రమిస్తున్న వేగేశన ఫౌండేషన్ ఛైర్మన్, బాపట్ల తెలుగుదేశం అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ వెంటే ప్రజలంతా ఉన్నారు. క్లాస్ అయినా మాస్ అయినా మీ వెంటే అంటూ నరేంద్రవర్మను అందరూ అనుసరిస్తున్నారు. కుల, మతాలకు అతీతంగా అన్నివర్గాల ప్రజల్లో స్థానం సంపాదించుకున్న నరేంద్రవర్మ పరిశ్రమల ద్వారా ప్రజలకు ఉపాధి కల్పించడంతోపాటు విస్తృత సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీంతో యువతతోపాటు అనేకమంది ఆయనతో కలిపి అడుగులు వేస్తున్నారు. ప్రజలు మెచ్చేవిధంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండటంతో ప్రతి గ్రామం నుంచి ఆయన వెంట ప్రజలు నడుస్తున్నారు. గాయత్రి హేచరీ, రాయల్‌మెరైన్ పరిశ్రమలలో 3,500 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారు. వారి కుటుంబ సభ్యులంతా నరేంద్రవర్మతోనే ఉన్నారు. విభిన్న ప్రతిభావంతులైన ప్రజలు సైతం ఆయన సేవలకు మెచ్చి ఆయనతోనే ఉంటామంటూ ప్రతి కార్యక్రమంలో పాల్గొంటున్నారు. రానున్న ఎన్నికల్లో నరేంద్రవర్మను గెలిపించుకుంటామని ప్రజలందరూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. నరేంద్రవర్మ సైన్యం బాపట్ల నియోజకవర్గంలో పెద్దఎత్తున పనిచేస్తున్నది. మహిళా కార్యకర్తలు సైతం మేమున్నామంటూ మై ఫస్ట్ ఓటు ఫర్ సీబీఎన్ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారు. కొత్త ఓటర్ల ఎన్‌రోల్‌మెంట్ కార్యక్రమాన్ని విజయవంతగా నిర్వహిస్తున్నారు.

జనసైనికులతో ఉమ్మడిగా..

తెలుగుదేశం మిత్రపక్షం జనసేన పార్టీశ్రేణులతో కలిసి వేగేశన నరేంద్రవర్మ అడుగులు వేస్తున్నారు. సమన్వయంతో ప్రతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకటశివన్నారాయణ, ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసీకుమారిల నాయకత్వంలో జనసైనికులంతా కలిసి వచ్చి నరేంద్రవర్మతో పనిచేస్తున్నారు. ప్రజాసమ్యలపై ఉమ్మడిగా పోరాటం చేస్తున్నారు. ఉమ్మడిగా జనబాట కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు వారి కలయికను తెలియజేస్తున్నారు. పట్టణంలోని 34 వార్డులు, మూడు మండలాల్లోని 62 పంచాయతీల్లో ఇంటింటి కెళ్లి వైసీపీ పాలనలో ప్రజలకు జరుగుతున్న అన్యాయం గురించి వివరిస్తున్నారు. అదేవిధంగా టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేపట్టే కార్యక్రమాలపై ప్రచారం చేస్తున్నారు. జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వర రావు నియోజకవర్గంలో పర్యటించి నరేంద్రవర్మను గెలిపించాలని పార్టీశ్రేణులకు పిలుపునిస్తున్నారు.



అధ్వానపు రోడ్లపై టీడీపీ, జనసేన శ్రేణులతో ర్యాలీ చేస్తున్న వేగేశన నరేంద్రవర్మ



మిచౌంగ్ బాధితులను పరామర్శించేందుకు బాపట్ల విచ్చేసిన చంద్రబాబుతో వేగేశన నరేంద్రవర్మ, నామన వెంకటశివన్నారాయణ.



టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుతో వేగేశన నరేంద్రవర్మ



మిచౌంగ్ తుఫాన్‌తో దెబ్బతిన్న మిరపమొక్కలను టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, వేగేశన నరేంద్రవర్మకు చూపుతున్న రైతులు



రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసి వడ్డిస్తున్న నరేంద్రవర్మ

రైతుబిడ్డ నుంచి పారిశ్రామిక వేత్తగా ఎదిగిన వేగేశన నరేంద్రవర్మ.. అట్టడుగు స్థాయి నుంచి అత్యున్నత స్థాయికి ఎదిగారు. ప్రజల కష్టాలు.. కన్నీళ్లు.. బాధలు.. తెలుసు. అందుకే ఆయన పేదల వెంట ఉంటూ.. వారి కష్టాలు తీరుస్తూ.. కన్నీళ్లు తుడుస్తూ.. బాధల్లో ఉన్న వారికి భరోసా ఇస్తూ.. సమస్యలపై స్పందిస్తూ.. రాజకీయంగా అడుగులు వేస్తోన్నారు. వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నక్యాంటీన్ ద్వారా పేదలకు భోజనం, మినరల్‌వాటర్ ప్లాంట్ల ద్వారా ప్రజలకు తాగునీరు, ఉచిత వైద్య శిబిరాలతో రోగులకు చికిత్సలు అందిస్తున్నారు. గ్రామీణ క్రీడలను ప్రోత్సహిస్తున్నారు. బాపట్ల టీడీపీ ఇన్‌చార్జిగా ఇంతకాలం ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ.. వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై గళమెత్తుతూ వస్తున్నారు. అసెంబ్లీలో అడుగుపెట్టి బాపట్ల గళాన్ని వినిపించాలని రాజకీయంగా అడుగులు వేస్తున్నారు.



యువగళం పాదయాత్రలో నారా లోకేశ్‌తో కలిసి నడుస్తున్న వేగేశన నరేంద్రవర్మ



ఏరువాక కార్యక్రమానికి రైతులు, టీడీపీ శ్రేణులతో కలిసి ట్రాక్టర్‌లపై ప్రదర్శనగా వెళుతున్న వేగేశన నరేంద్రవర్మ



గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేదీ అంటూ బాపట్లలో ఆందోళన చేస్తున్న వేగేశన నరేంద్రవర్మ, టీడీపీ నాయకులు






బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా పార్టీ శ్రేణులతో కలిసి సైకిల్ ర్యాలీ చేస్తున్న నరేంద్రవర్మ





రోగులకు దగ్గర ఉండి వైద్యపరీక్షలు చేయిస్తున్న టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ





రైతులతో కలిసి అధ్వానంగా ఉన్న డ్రైనేజీని పరిశీలిస్తున్న వేగేశన



గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు వేగేశన ఫౌండేషన్ ద్వారా సరఫరా చేస్తున్న మినరల్ వాటర్



రాష్ట్రస్థాయి పోటీలలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న వేగేశన నరేంద్రవర్మ



2018లో కేరళ వరదబాధితుల సహాయార్థం రూ.7లక్షల చెక్కును అప్పటి కలెక్టర్ శశిధర్‌కు అందజేస్తున్ననరేంద్రవర్మ



బాపట్ల కలెక్టర్ కె.విజయకృష్ణన్‌కు సూర్యలంకలో వసతుల కల్పనకు రూ.5లక్షల చెక్కును అందజేస్తున్న నరేంద్రవర్మ



బాపట్లలో వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహారుద్రాభిషేకం పూజలలో వేగేశన నరేంద్రవర్మ, వేగేశన రాకేష్‌వర్మ తదితరులు


చంద్రన్న తోడుగా... లోకేష్ అండగా
కష్టాలన్నీ తీరే రోజు ఉందిగా....
టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శితో బాపట్ల తెలుగుదేశంపార్టీ, జనసేన ఉమ్మడి
ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ వేగేశన నరేంద్రవర్మ గారు
తెలుగుదేశం పార్టీ
సైకిల్ గుర్తుకే మన ఓటు
ఒక్కసారి ఆలోచించండి
సైకిల్ గుర్తుకే ఓటెయండి
బాపట్ల అభివృద్ధికి నాంది పలకండి
తెలుగుదేశం - జనసేన పిలుపు
ఆంధ్రరాష్ట్ర అభివృద్ధి సంక్షేమానికి మలుపు

చంద్రన్న మాట.. నరేంద్రన్న బాట

నియోజకవర్గంలో మీ మాట నా బాట

బాపట్ల : విశేష సేవలతో విస్తృత ఆదరణ పొందుతున్న వేగేశన నరేంద్రవర్మ.. రాజకీయాల ద్వారా ప్రజలకు మరెన్నో సేవలందించాలనే ఆకాంక్షతో తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అడుగుజాడల్లో పయనిస్తున్నారు. చంద్రన్నమాట ప్రకారం బాపట్ల నియోజకవర్గంలో మీమాట- నాబాట కార్యక్రమాన్ని చేపట్టారు. బాపట్ల పట్టణంలోని 34వార్డులతో పాటు మండంలంలోని 28పంచాయతీలు, కర్లపాలెం మండలంలోని 20పంచాయతీలు, పిట్టలవానిపాలెం మండలంలోని 14గ్రామ పంచాయతీలలో ప్రతి ఇంటిని సందర్శించారు. పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి నడిచివెళ్ళి టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వం వస్తే మీ జీవితాల్లో వెలుగులు నిండుతాయని తెలియజెప్పారు. మేనిఫెస్టో పత్రాలను పంపిణీ చేస్తూ ఆడపడుచులకు చీరలు ఇచ్చి ఆశీర్వచనాలు పొందారు. మహిళలు హారతులు పట్టి పూలవర్షం కురిపిస్తూ ఆహ్వానించారు.



పార్టీ శ్రేణులతో కలిసి పర్యటిస్తున్న వేగేశన నరేంద్రవర్మ



మీమాట-నాబాట బుక్‌లెట్స్‌ను ఆవిష్కరిస్తున్న చంద్రబాబు, ఏలూరి సాంబశివరావు, నరేంద్రవర్మ

73 వేల గృహాల సందర్శన

నియోజకవర్గంలోని ప్రతి కుటుంబాన్ని కలిసి వారి ఆశీస్సులు అందుకునేందుకు టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి వేగేశన నరేంద్రవర్మ చేపట్టిన మీమాట- నాబాట కార్యక్రమం ద్వారా పార్టీ శ్రేణులతో కలిసి ప్రతి ఇంటిని సందర్శించి ఆడపడుచులకు చీరలు అందించి ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తే జరిగే మేలు గురించి వివరిస్తూ నరేంద్రవర్మ 2,500 కిలోమీటర్లు నడిచారు.

మేనిఫెస్టోతో 73 వేల గృహాల సందర్శన

తెలుగుదేశం పార్టీ కోసం..

తెలుగుదేశంపార్టీలో క్రియాశీలకంగా పార్టీశ్రేణులను ప్రోత్సహిస్తూ, అవసరమైన సహకారాన్ని అందజేస్తున్నారు. నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జిగా ఉన్న వేగేశన నరేంద్రవర్మ క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు ప్రణాళికా బద్ధమైన కృషి చేస్తున్నారు. నిరంతర కార్యాచరణ రూపొందించుకుని ముందుకు సాగుతున్నారు. ఇదేమిఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం ద్వారా బాపట్ల ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి ప్రభుత్వం స్పందించే విధంగా ఆందోళన కార్యక్రమాలు విస్తృతం చేశారు. భవిష్యత్తులో బాపట్ల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని ఒక బలమైన శక్తిగా ఆవిష్కృతం చేసేందుకు పార్టీశ్రేణులను నిరంతరం సమాయత్తపరుస్తున్నారు. ఇటు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు, మరోపక్క పార్టీని బలమైన శక్తిగా రూపొందించే క్రమంలో ఒక నిర్మాణాత్మకమైన ఆలోచన విధానంతో నరేంద్రవర్మ పనిచేస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిండైన ఆశీస్సులతో తన సేవా కార్యక్రమాలను పదికాలాల పాటు పదిలంగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉండేవిధంగా ప్రణాళిక రూపొందించుకున్నారు.

నా లక్ష్యం ప్రజల సంక్షేమం : నరేంద్రవర్మ

నా లక్ష్యం ప్రజల సంక్షేమం, బాపట్ల అభివృద్ధి అని టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ స్పష్టం చేశారు. మీమాట- నాబాట కార్యక్రమం ముగింపు సందర్భంగా పార్టీశ్రేణులతో కలిసి నరేంద్రవర్మ మాట్లాడుతూ వేగేశన ఫౌండేషన్ ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగవకాశాలు కల్పిస్తామని హామీనిచ్చారు. ప్రతి గ్రామంలో తాగు, సాగునీరు అందించే బాధ్యత తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తీసుకుంటుందన్నారు. బాపట్ల జిల్లా కేంద్రంలో డ్రైనేజి వ్యవస్థ అస్థవ్యస్థంగా ఉందని దీనివల్ల మురుగు ప్రవహించక దోమల ఉధృతి అధికమై ప్రజలు అల్లాడిపోతున్నారన్నారు. బాపట్ల జిల్లా కేంద్రంలో మౌలికసదుపాయాల కల్పన కోసం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీటిని అందజేస్తామన్నారు. వైసీపీ అకృత్యాలు, అసాంఘిక కార్యకలాపాలు అరికట్టి నిస్వార్థంగా, పారదర్శకంగా పాలనందిస్తామని అన్నారు. రాబోయే తెలుగుదేశం, జనసేన సంకీర్ణ ప్రభుత్వంలో ప్రజలంతా సంతోషంగా ఉంటారన్నారు. కావున ప్రతి ఒక్కరు ఓటు అనే ఆయుధంతో వైసీపీకి బుద్ధి చెప్పాలని కోరారు.




నరేంద్రవర్మకు హారతులు పడుతున్న ఆడపడుచులు



ఆడపడుచులకు చీరలు, సంచులు, బుక్‌లెట్స్ అందజేస్తున్న వేగేశన నరేంద్రవర్మ

సేవా శ్రామికుని.. విజయం కోరుతూ



కర్లపాలెం వైసీపీ జడ్పీటీసీ పిట్ల వేణుగోపాలరెడ్డిని టీడీపీలోకి ఆహ్వానిస్తున్న చంద్రబాబునాయుడు, నరేంద్రవర్మ

● వైసీపీ నుంచి టీడీపీలోకి భారీ వలసలు...

బాపట్ల : నియోజకవర్గ ప్రజలకు కోట్లరూపాయలు వెచ్చించి విద్య, వైద్య, సామాజిక సేవా కార్యక్రమాలు విశేషంగా చేపట్టి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న వేగేశన ఫౌండేషన్ ఛైర్మన్, తెలుగుదేశంపార్టీ అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ విజయం కోరుతూ వైసీపీ నుంచి భారీఎత్తున తెలుగుదేశంపార్టీలో చేరుతున్నారు. గత ఏడాది కాలంగా వలసలు నెమ్మదిగా ప్రారంభమయ్యాయి. అధినేత నారా చంద్రబాబు నాయుడు బాపట్ల పర్యటనకు వచ్చిన దగ్గర నుంచి అవి పెరిగాయి. వైసీపీలో ప్రముఖంగా ఉన్న నాయకులు సైతం నరేంద్రవర్మ సేవలపట్ల ఆకర్షితులై ఇలాంటి వ్యక్తి నాయకునిగా ఎదిగితే ప్రజలకు తిరుగులేని సేవలు విస్తరిస్తారని ఆకాంక్షిస్తూ పార్టీలో చేరుతున్నారు. వైసీపీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీ టిక్కెట్టు ఆశించి భంగపడిన ప్రముఖ న్యాయవాది కళ్ళం హరనాథరెడ్డి ఇటీవల వైసీపీనీ వీడి వేగేశన నరేంద్రవర్మతో కలిసి అధినేత నారా చంద్రబాబునాయుడు సమక్షంలో టీడీపీలో చేరారు. అదేవిధంగా కర్లపాలెం వైసీపీ జడ్పీటీసీ మెంబరు పిట్ల వేణుగోపాలరెడ్డికి పార్టీలో సముచిత స్ధానం లభించట లేదని నరేంద్రవర్మతో కలిసి చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. అదేవిధంగా పిట్లవానిపాలెం మండలానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రైల్వేబోర్డు మాజీ సభ్యులు ఎస్.ఎం.నియాజ్ కూడా టీడీపీలో చేరారు. కర్లపాలెం మండల కేంద్రంలోని ఏట్రవారిపాలెం గ్రామానికి చెందిన వైసీపీ యువత నరేంద్రవర్మ సేవలకు ఆకర్షితులై వైసీపీనీ వీడి టీడీపీలో చేరారు. ఈవిధంగా రెడ్డి సామాజికవర్గానికి చెందిన ప్రతి గ్రామం నుంచి భారీగా వలసలు వస్తున్నారు. అదేవిధంగా అనేక గ్రామాలకు చెందిన వివిధ సామాజిక వర్గాల ప్రజలు వైసీపీని వదిలి టీడీపీలో చేరి వేగేశన విజయానికి కృషి చేస్తామంటున్నారు.



ఏట్రవారిపాలేనికి చెందిన వైసీపీ యువనాయకులను టీడీపీలో చేర్చుకుంటున్న నరేంద్రవర్మ

విజయమే అజెండాగా..

● అధిష్ఠానం పిలుపుతో పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా..



చంద్రబాబు అక్రమ అరెస్టను నిరసిస్తూ పార్టీశ్రేణులతో కలిసి దీక్ష చేస్తున్న వేగేశన నరేంద్రవర్మ

బాపట్ల : ప్రజల కోసం, ప్రగతికోసం ప్రత్యక్ష రాజకీయాలల్లోకి వచ్చిన వేగేశన ఫౌండేషన్ ఛైర్మన్ వేగేశన నరేంద్రవర్మ టీడీపీ అధిష్ఠానం పిలుపు మేరకు ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ప్రతి కుటుంబానికి కూడు, గుడ్డ, నీడ కల్పించాలనే లక్ష్యంతో స్థాపించిన తెలుగుదేశంపార్టీ విజయమే అజెండాగా నిరంతరం శ్రమిస్తున్నారు. అధినేత నారా చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేసినప్పుడు కన్నీటి పర్యంతమైన నరేంద్రవర్మ పార్టీశ్రేణులతో కలిసి చంద్రబాబు విడుదలయ్యే వరకు దీక్షలు, ఆందోళనలు విస్తృతంగా చేపట్టారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిత్యం వందలాదిమందితో నిరాహారదీక్ష చేశారు. చంద్రబాబు కోసం వచ్చిన పార్టీశ్రేణులను అక్రమంగా అరెస్టు చేసిన భయపడక వారికి వెన్నెంటి ఉండి ముందుకు సాగారు. ఆందోళనలు, సైకిల్‌ర్యాలీ, బైక్‌ర్యాలీ వంటివి ధైర్యంతో ప్రతి కార్యక్రమాన్ని నిర్వహించి అధినేతకు అత్యంత ఆప్తులయ్యారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను పరిశీలించేందుకు బాపట్ల వచ్చిన సమయంలో నరేంద్రవర్మకు ప్రజల మద్దతును ప్రత్యక్షంగా చూచిన చంద్రబాబునాయుడు ఆయనను బాపట్ల ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారు.

అక్రమ ఇసుక తవ్వకాలను అడ్డుకుని..

బాపట్ల : తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఉచితంగా లభించిన ఇసుక వైసీపీ పాలనలో ఖరీదై పేద కుటుంబాలవారు ఇల్లుకట్టుకోవటం కష్టమనే పరిస్థితికి వచ్చారు. వైసీపీనాయకులు తమ అనుచరులతో అసైన్డ్ భూములను పెద్దఎత్తున తవ్వి కోట్ల రూపాయలు గడిస్తూ ఇష్టానుసారంగా చేయటాన్ని గమనించిన వేగేశన నరేంద్రవర్మ పార్టీశ్రేణులతో కలిసి దానిని అడ్డుకున్నారు. పడమర బాపట్ల, వెదుళ్ళపల్లి గ్రామపంచాయతీలలో పెచ్చరిల్లిపోతున్న ఇసుక మాఫియాను అరికట్టేందుకు పెద్దఎత్తున ఉద్యమం చేశారు. పార్టీశ్రేణులు, ప్రజలు నరేంద్రవర్మకు అండగా నిలబడ్డారు. ఈవిధంగా అక్రమ ఇసుక రవాణాను అరికట్టి తాను ఎమ్మెల్యే అయిన తర్వాత ప్రజలకు ఇసుకను అందుబాటులోకి తెచ్చి ఇబ్బందిలేకుండా చూస్తానని హామినిచ్చారు.



ఇసుక అక్రమ తవ్వకాలను అడ్డుకుంటున్న వేగేశన నరేంద్రవర్మ


రాబోయే ఎన్నికల్లో
బాపట్ల నియోజకవర్గ
శాసనసభ్యుడుగా
తెలుగుదేశం జనసేన ఉమ్మడి అభ్యర్థిగా
పోటీ చేస్తున్న నా మీద నమ్మకం ఉంచి
నన్ను మీ కుటుంబ సభ్యుడిగా
ఆశీర్వదిస్తారని,
మీ ప్రేమాభిమానాలతో ఆదరిస్తారని
మనస్ఫూర్తిగా కోరుకొంటున్నాను.
మీ సేవలో
వేగేశన నరేంద్ర వర్మ
బాపట్ల తెలుగుదేశం జనసేన
ఉమ్మడి MLA అభ్యర్థి
సైకిల్ గుర్తుకే మన ఓటు

జనహిత బ్రహ్మ.. నరేంద్రవర్మ



అన్న క్యాంటిన్‌లో భోజనం వడ్డిస్తున్న నరేంద్రవర్మ

ఆదర్శనీయంగా సేవా కార్యక్రమాలు

బాపట్ల: ఇతరులకు సేవ చేసే అవకాశం రావడమే అదృష్టంగా భావించాలి. ఆ వాస్తవాన్ని స్ఫూర్తిగా తీసుకున్న వేగేశన నరేంద్రవర్మ తన సేవాతత్పరతతో బాపట్ల నియోజకవర్గంలో సేవా రంగ బ్రహ్మగా వాసికెక్కారు. వేగేశన ఫౌండేషన్ ద్వారా నిరూపమాన సేవా కార్యక్రమాలతో ఆదర్శనంగా నిలిచారు. పేదలను ఆదుకోవాలన్నదే తన ఏకైక లక్ష్యం అని సేవా కార్యక్రమాలతో ముందుకు పయనిస్తున్నారు. కులమతాలకు అతీతంగా ఎవరికి ఏ ఆపద వచ్చిన నేనున్నానంటూ ముందుండి వారిని ఆదుకుంటారు. పదిమందికి మేలు చేయాలనే సంకల్పంతో నిరంతరం ప్రజా సేవ కోసం పరితపించే ఆదర్శనేతగా, ధర్మదాతగా సేవా కార్యక్రమాలతో తన పనితీరును మెరుగు పర్చుకుంటూ వస్తున్నారు. తాను పుట్టిన ఊరు పిట్టలవానిపాలెం నుంచి ప్రతిపల్లెకు సేవా కార్యక్రమాలను విస్తరించారు నరేంద్రవర్మ. పల్లెల్లో తాగునీటి అవసరాలు, విద్యారంగానికి చేయూత, వైద్యరంగానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చే క్రమంలో వేగేశన ఫౌండేషన్‌ను ఒక మంచి సంస్థగా తీర్చిదిద్దుతున్నారు. రాయల్‌మెరైన్ కంపెనీ ద్వారా కొన్ని వేలమందికి ఉపాధి కల్పిస్తున్నారు. కోట్లాది రూపాయలతో నిరుపేదలకు అవసరమైన చేయూత అందిస్తున్నారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ, స్వచ్ఛంద, సాంస్కృతిక కార్యక్రమాలకు అవసరమైన సహకారాన్ని అందజేస్తున్నారు. ఎంతోమందికి సేవ చేసే అవకాశం రావటం తన అదృష్టమని పేర్కొంటున్నారు. తన జీవిత కాలం ప్రజల కోసమే పనిచేస్తానని పేర్కొంటున్నారు.

ఆరోగ్య భరోసా ఇస్తూ..

నానాటికి ఖరీదైన వైద్యసేవలను పేదలకు ఉచితంగా అందించాలని వేగేశన నరేంద్రవర్మ సంకల్పించారు. అనుకున్నదే తడవుగా బాపట్ల నియోజకవర్గ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల వైద్యులను తీసుకొచ్చి ఉచిత సేవలందించడానికి శ్రీకారం చుట్టారు. ఎంతోకాలంగా బాపట్లలో ఉచిత శిబిరాలను నిర్వహిస్తున్నారు. శంకర నేత్రాలయ, రమేష్, ఎన్ఆర్ఐ తదితర ప్రముఖ ఆస్పత్రుల సహకారంతో వేగేశన ఫౌండేషన్ ద్వారా ఈ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. కంటి సమస్యతో బాధపడుతున్న వేలమందికి ఉచిత శస్త్రచికిత్సలు చేయించి వారికి కళ్లజోళ్లు పంపిణీ చేస్తున్నారు. దీర్ఘకాలిక సమస్యలతో బాధపడుతున్న వారికి పరీక్షలు చేయించి వారికి ఉచితంగా మందులు కూడా పంపిణీ చేస్తున్నారు. నిరుపేద కుటుంబాలు వైద్యశాలలకు వెళ్లి వైద్యం పొందేందుకు లక్షల రూపాయల ఆర్థికసాయం అందజేస్తున్నారు. గుంటూరు, విజయవాడ పరిసరప్రాంతాల్లోని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులలో వైద్యం చేయిస్తూ వారికి ఆరోగ్యభద్రతకు భరోసా ఇస్తున్నారు. సేవకుడిగా ఇంత చేస్తున్న ఆయన నాయకుడిగా గెలిస్తే ప్రజలకు అవసరమైన అన్నిరకాల సేవలు బాపట్ల నుంచే అందేలా చూస్తానని వేగేశన స్పష్టం చేస్తున్నారు. 2017 నుంచి ఇప్పటి వరకు 10 మెగా వైద్యశిబిరాలు ఏర్పాటు చేశారు. 6 వేల మందికి వైద్య సేవలందించారు. 4 వేల మందికి కంటి ఆపరేషన్లు చేయించి కళ్లజోళ్లు అందజేశారు.




రోగులకు దగ్గర ఉండి వైద్యపరీక్షలు చేయిస్తున్న టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ

అన్నదాత.. సుఖీభవ

బాపట్ల: పేదల ఆకలి తీర్చడం కోసం తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో అన్నాక్యాంటీన్లు ఏర్పాటు చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల ఆకలి తీరుస్తున్న అన్నాక్యాంటీన్ల మూసేసింది. క్యాంటీన్‌లు తీసివేసి పేదల కడుపుమీద కొట్టింది. దీంతో పూటగడవని వృద్ధులు, నిరుపేదలు, రోజువారి కూలీలు, పనుల మీద గ్రామీణ ప్రాంతాలు నుంచి పట్టణానికి వచ్చే సామాన్య ప్రజల ఆకలితో అల్లాడిపోవాల్సి వచ్చింది. ఈ తరుణంలో వారి ఆకలి తీర్చడానికి వేగేశన నరేంద్రవర్మ ముందుకు వచ్చారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు అన్నాక్యాంటీన్లను కొనసాగించాలని, పేదల ఆకలి తీర్చాలని సంకల్పించారు. దీంతో పార్టీశ్రేణులు, స్నేహితుల సహకారంతో బాపట్ల పట్టణంలోని సూర్యలంకరోడ్డులో టీడీపీ కార్యాలయం వద్ద అన్నాక్యాంటీన్ ఏర్పాటు చేశారు. అయితే దీనిని అడ్డుకునేందుకు వైసీపీ నాయకులు మొదట్లో అనేక కుట్రలు చేశారు. పోలీసులను ఉపయోగించారు. అయినా బెదరక అన్నార్తులకు అన్నాక్యాంటీన్ ద్వారా మంచి భోజనం పెడుతున్నారు. ప్రతిరోజు 300 మందికిపైగా ఇక్కడ భోజనం చేసి నరేంద్రవర్మను ఆశీర్వదించి వెళుతున్నారు. వారి ఆశీర్వచనాలతో నరేంద్రవర్మ ఎంతో తృప్తి పొందుతున్నారు. పేదల ఆకలి తీర్చాలనే సంకల్పంతో 485 రోజులుగా అన్నా క్యాంటిన్ కొనసాగుతోంది.




పేద ప్రజల
అభ్యుదయం కోసం...
రైతన్నల సమస్యల
పరిష్కారం కోసం...
పోరాటం సాగిస్తున్న
శ్రీ వేగేశన
నరేంద్రవర్మ గారి
నాయకత్వాన్ని
బలపరచండి...
తెలుగుదేశాన్ని
గెలిపించండి....
కర్లపాలెం మండల
తెలుగుదేశం,
జనసేన పార్టీల
నాయకులు,
కార్యకర్తలు
సైకిల్ గుర్తుకే మన ఓటు

అన్నదాతల సేవలో



ఏరువాక కార్యక్రమంలో భాగంగా హలంపట్టి పొలం దున్నుతున్న వేగేశన నరేంద్రవర్మ

రైతు కుటుంబంలో జన్మించి వ్యాపారవేత్తగా రాణించి రాజకీయ రంగాన పయనిస్తున్న బాపట్ల ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ నిత్యం రైతుసేవలో నిమగ్నమై ఉంటున్నారు. రైతుకు ఏకష్టం వచ్చిన దానిని పరిష్కరించే దిశగా వారితో కలిసి అడుగులు వేస్తున్నారు. ఆక్వారంగాన్ని అగ్రభాగాన నిలిపిన వేగేశన వరి, అపరాల రైతులకు కూడా మంచి భవిష్యత్‌ను చూపించాలని తపనతో ఉన్నారు. ఇప్పటికే ప్రతి ఏటా ఏరువాక కార్యక్రమాన్ని పార్టీశ్రేణులు, రైతులతో కలిసి పెద్దఎత్తున నిర్వహించి హలంపట్టి పొలం దున్ని రైతుల వెన్నుతట్టి భరోసా ఇస్తున్నారు. సాగునీటి సమస్య తలెత్తినప్పుడు ఉద్యమించి నీరు వచ్చే లా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు. మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో బాపట్ల నియోజకవర్గంలో వేలాది ఎకరాల్లో వరి, మిరప, వేరుశనగ, ఉద్యాన పంటలు దెబ్బతిన డంతో సమస్యను చంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళారు. దీంతో చంద్రబాబు బాపట్లలో పర్యటించి క్షేత్రస్థాయిలో రైతుల నష్టాన్ని చూచి వారిని ఓదార్చారు. డ్రెయినేజి వ్య వస్థ సరిగ్గా లేనందువల్లే ముంపు సమస్య తరుచూ తలెత్తుతుందని వేగేశన నరేంద్రవర్మ అధినేత దృష్టికి తీసుకెళ్ళారు. 2020 డిసెంబరులో వాయుగుండ ప్రభావం తో సంభవించిన వరదల వల్ల ముంపునకు గురైన పొలాలను టీడీపీ జాతీయ ప్ర ధాన కార్యదర్శి నారా లోకేశ్‌తో కలిసి బాపట్ల మండలంలో పర్యటించారు. దెబ్బతి న్న పొలాలను పరిశీలించి నష్టపోయిన రైతులను వారు ఓదార్చారు. విపత్తుల నుంచి పంటలను రక్షించేందుకు డ్రెయినేజిలు ఆధునీకరించాలని.. ఇవన్నీ చేయడానికి నేనున్నానంటూ నరేంద్రవర్మ ఎమ్మెల్యే అభ్యర్థిగా బాపట్ల అసెంబ్లీ బరిలో నిలిచారు. రైతులు సంతోషంగా ఉండాలంటే పంటలు బాగా పండాలని, పంటలు బాగా పండాలంటే సకాలంలో సాగునీరు అందాలని అందుకు తమ ప్రభుత్వంలో ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తామని ఆయన ప్రకటించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే తీరప్రాంత గ్రామాలలోని సాగునీటి కాల్వలు, డ్రెయినేజీలు ఆధునీకరించి రైతులు అధిక వ్యవసాయోత్పత్తులు సాధించేందుకు చర్యలు చేపడతామని చెప్పారు.



ఎండుతున్న పొలాల మధ్య రైతులు, టీడీపీ శ్రేణులతో ధర్నా చేస్తున్న వేగేశన నరేంద్రవర్మ

గ్రామీణ క్రీడలకు ప్రోత్సాహం..

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న నరేంద్రవర్మ



నానాటికీ కనుమరుగవుతున్న గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకు వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున క్రీడలను ప్రోత్సహిస్తున్నారు. క్రీడాకారులను ఆదరిస్తున్నారు. సూర్యలంక సముద్రతీరంలో బీచ్ కబడ్డీ పోటీలు ఏర్పాటు చేసి జాతీయ స్థాయిలో పాల్గొన్న క్రీడాకారులకు బహుమతులు అందజేసి వారి మన్ననలను పొందారు. క్రికెట్, కబడ్డీ, షటిల్, వాలీబాల్, బ్యాడ్మింటన్ వంటి పోటీలు నిర్వహిస్తూ ప్రతిభావంతులకు చేయూత అందిస్తున్నారు. రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అంతర్జాతీయ క్రీడాకారులు రాగాల వెంకటరాహుల్, రాగాల వరుణ్‌లకు శిక్షణ ఇచ్చేందుకు రూ.2 లక్షల అందజేశారు. యువ ఆటగాళ్లను ప్రోత్సహిస్తూ అనేకమందికి ఉచితంగా శిక్షణ ఇప్పిస్తూ వారిని ప్రోత్సహిస్తూ ఆర్థిక చేయూత అందిస్తున్నారు.


తీరవాసులకు.. తాగునీరు

● మూడు ప్రాంతాల్లో మినరల్ వాటర్ ప్లాంట్లు

బాపట్ల నియోజకవర్గంలోని బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలాలల్లోని ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేయాలని వేగేశన నరేంద్రవర్మ సంకల్పించారు. ఏడేళ్లుగా వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో తీర ప్రాంతవాసులకు మినరల్ వాటర్‌ను ఇళ్ల వద్దకే తీసుకెళ్లి అందిస్తున్నారు. దీని కోసం మూడు ప్రాంతాల్లో మినరల్ వాటర్‌ప్లాంట్‌లు ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. పిట్టలవానిపాలెం మండలంలో శ్రీకారం చుట్టిన ఈ కార్యక్రమం తర్వాత కర్లపాలెం మండలం ఆతర్వాత బాపట్లకు విస్తరించారు. కేవలం రూ.5కే 20 లీటర్లు స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్నారు. నియోజకవర్గంలోని రక్షిత మంచినీటి పథకాల పనితీరు అంతంత మాత్రంగా ఉండటంతో ప్రజానీకం వేగేశనఫౌండేషన్‌వారి శుద్ధజలం పైనే ఆధారపడుతున్నారు. ప్రతీ ఏడాది వేసవిలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రయాణికులు, పాదచారులకు మజ్జిగను అందిస్తున్నారు.



సైకిల్ పోటీలను ప్రారంభిస్తున్న వేగేశన నరేంద్రవర్మ



తీరప్రాంత ప్రజలకు తాగునీటిని అందించేందుకు ఏర్పాటు చేసిన మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న వేగేశన నరేంద్రవర్మ



ప్రతి అడుగు ప్రజల కోసం ... ప్రతి పని ప్రగతి కోసం
భవిష్యత్తుకు గ్యారెంటీ
సంక్షేమం
అభివృద్ధి
ఇది బాబు గ్యారెంటీ
ప్రజా సంక్షేమం కోసం ప్రతి అడుగు
బాపట్ల ప్రగతి కోసం ప్రతి పని
చేపడుతు అడుగులు వేస్తున్న
శ్రీ వేగేశన నరేంద్ర వర్మ గారి
విజయం కోసం
ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి
సైకిల్ గుర్తుకే మన ఓటు
బాపట్ల మండల తెలుగుదేశం, జనసేన నాయకులు

నిత్య కృషీవలుడు..
నరేంద్రవర్మ



ప్రజలతో కలిసి పయనిస్తున్న వేగేశన నరేంద్రవర్మ

- లక్ష్యం ఏర్పరుచుకుని ఆ దిశగా పయనం
- కార్యదీక్షతో విజయసాధన
- వ్యాపారాల్లో ముందుకు..

బాపట్ల : జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని అనుక్షణం ఆ లక్ష్యం దిశగా పయనిస్తే విజయం తథ్యం. గమ్యం చేరటానికి కష్టపడాలి, కష్టాన్ని ఎంతో ఇష్టపడాలి. ఆపై నిరంతరం శ్రమించాలి ఇది వేగేశన నరేంద్రవర్మ నమ్మి ఆచరించిన సిద్ధాంతం. చిన్నతనం నుంచే వ్యాపారం చేసి డబ్బు సంపాదించాలి అనే పట్టుదల ఆయనది. తండ్రి వేగేశన కృష్ణంరాజు ప్రోత్సాహంతో 10వ తరగతి పూర్తయిన వెంటనే 1986లో గుంటూరు పయనమయ్యారు. అక్కడ ఓ మెడికల్ స్టోర్‌లో ట్రైనీగా చేరి మూడునెలలు తర్వాత సేల్స్‌మెన్ అయ్యారు. 1988 తర్వాత సొంతగా మెడికల్ స్టోర్ పెట్టుకున్నారు. అక్కడ నుంచి సంపాదించటం మొదలు పెట్టి తన అన్నలు వేగేశన మూర్తిరాజు, వేగేశన మధుమూర్తిరాజులను కూడా గుంటూరు పిలిపించి 1995లో స్టోన్ క్రషర్ వ్యాపారం పెట్టారు. ముగ్గురు అన్నదమ్ములు చేపట్టిన ఈ వ్యాపారం ముందుకు సాగింది. 1993వ సంవత్సరంలో బాపట్ల మండలం మర్రిపూడి గ్రామానికి చెందిన హరికుమారిని వివాహం చేసుకున్నారు. 2000 సంవత్సరంలో కుమారుడు రాకేష్‌వర్మ జన్మించారు. అదే పట్టుదల, కార్యదీక్షతో జీవితంలో ఆశించిన విజయాన్ని సాధిస్తూ వచ్చారు. తన స్నేహితులు వంశీనాథ్ చటర్జీతో కలిసి రొయ్యల వ్యాపారం ప్రారంభించారు. చెరువుల్లో రొయ్యలు పెంచటానికి కావాల్సిన రొయ్యపిల్ల కోసం అనేక హేచరీలు చుట్టూ తిరిగి ఇబ్బందులు పడ్డారు. నాణ్యత లేని రొయ్యపిల్లలతో ఇబ్బందులు పడ్డ ఘటనలు చూచి ఎలాగైనే హేచరీ ఏర్పాటు చేసి నాణ్యమైన రొయ్యపిల్లలు ఉత్పత్తి చేయాలని నిర్ణయించుకున్నారు. దీంతో 2004వ సంవత్సరంలో బాపట్ల మండలం పాండురంగాపురం గ్రామంలో గాయత్రి హేచరీ ఏర్పాటు చేసి రొయ్యల చెరువులను విస్తరించారు. 2010-2011 సంవత్సరంలో టైగర్ రొయ్యలు సాగు చేసి మంచి ఫలితాలు సాధించారు. ఏడేళ్ల పాటు టైగర్‌రొయ్య సాగు చేసిన తర్వాత వనామీ రొయ్యసాగు వచ్చింది. అవకాశం అందిపుచ్చుకొని సాగును మరింతగా విస్తరించి హేచరీలో కూడా వనామీ రొయ్యలు ఉత్పత్తి చేస్తూ రైతులకు అండగా నిలిచారు. మంచి దిగుబడులు వస్తున్నప్పటికీ వనామి రొయ్య కొనుగోలు చేసేందుకు ఎగుమతిదారులు ఆసక్తి చూపలేదు. ఆ రోజుల్లో 30కౌంట్‌రొయ్య ధర కేవలం రూ.200 మాత్రమే ఉండటంతో సమస్యకు పరిష్కారం చూపాలనే ఆలోచన వచ్చింది. వెంటనే స్నేహితుల సహకారంతో 2012లో రాయల్ మెరైన్ ఇన్‌ఫెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమను స్థాపించి 2014లో దానికి చైర్మన్, సీఎండీగా కొనసాగుతున్నారు. ఈ పరిశ్రమల ద్వారా 3వేల మందికి పైగా ఉపాధి కల్పించారు. ఏడాదికి రూ.500కోట్ల టర్నోవర్ జరుగుతోంది. వ్యాపారంలో ఎదురౌతున్న ఒడిదుడుకుల దృష్ట్యా అనుబంధ వ్యాపారాలు పెడుతూ వేగేశన నరేంద్రవర్మ విజయయాత్ర కొనసాగించారు.


సేవకు ఎప్పుడైనా.. సై

- కష్టపడటం నాకిష్టం
- టీడీపీ, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన


బాపట్ల : మెడికల్ స్టోర్‌లో గుమస్తాగా తన ప్రస్థానాన్ని ప్రారంభించి అనేక రంగాల్లో ప్రత్యేక గుర్తింపు పొంది బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా 2024 ఎన్నికల బరిలో నిలుస్తున్న వేగేశన నరేంద్రవర్మ తన మనోభావాలను ఆంధ్రజ్యోతితో పంచుకున్నారు. పదిమందికి మంచి చేయాలని, దీని కోసం వ్యాపార, సేవ, ఆధ్యాత్మిక రంగాలు నుంచి రాజకీయ రంగంలోకి కూడా రావటం జరిగిందన్నారు. తన కుటుంబం మొత్తం ఇష్టపడే తెలుగుదేశంపార్టీ నుంచి గెలుపొంది ప్రజలకు అవినీతి లేని సేవలు అందించాలని సంకల్పించినట్లు చెప్పారు. నిజాయితీగా నిరుపేదలకు సేవ చేయటమే లక్ష్యమన్నారు. అలాగే బాపట్ల అభివృద్ధిలో ప్రత్యేక ముద్ర వేస్తామన్నారు. ప్రజల ఓట్లతో ఎమ్మెల్యే అయి అధికారం చెలాయించటం, ఆస్తులు కాపాడుకోవటం కాదన్నారు. ఎమ్మెల్యే అనేది అలంకారం కాదు బాధ్యత అని నమ్మి ఎన్నికలకు వెళుతున్నట్లు తెలిపారు. ప్రజలిచ్చే పదవితో బాధ్యతగా పని చేసి బాపట్ల నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో ప్రత్యేకతను సంతరించుకునే విధంగా చేయాలనే ధృఢ నిశ్చయంతో ఉన్నానన్నారు. ఓటువేసిన ప్రతివ్యక్తి తృప్తిపడే విధంగా ధృడమైన, నిజమైన సంతృప్తినిచ్చే విధంగా పాలన అందిస్తానన్నారు. డబ్బు సంపాదించుకోవటానికి రాజకీయాల్లోకి రాలేదని, డబ్బు సంపాదించుకున్న తర్వాతే రాజకీయాల్లోకి వచ్చానని నరేంద్రవర్మ స్పష్టం చేశారు. బాపట్ల కోసం, బాపట్ల ప్రజల కోసం పనిచేస్తానన్నారు. ఇప్పటికే వేగేశన ఫౌండేషన్ ద్వారా సేవలు, పరిశ్రమల ద్వారా ఉపాధి కల్పిస్తున్న తాను మున్ముందు మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి ప్రజల ఆదరణ పొందటానికి కృతనిశ్చయంతో ఉన్నట్లు చెప్పారు. ప్రజలు తన సేవలను గుర్తించి ఓటు వేస్తే బాధ్యత తీసుకొని పనిచేస్తానని ప్రతి ఒక్కరు సహృదయంతో తనను ఆదరించాలని నరేంద్రవర్మ అభ్యర్థిస్తున్నారు.



వృద్ధుడిని అప్యాయంగా పలకరిస్తున్న వేగేశన



సమిష్టిగా కృషిచేద్దాం,
బాపట్లలో తెలుగుదేశం
జెండా ఎగురవేద్దాం.
వేగేశన నరేంద్ర వర్మ
బాపట్ల తెలుగుదేశం జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి
సైకిల్ గుర్తుకే మన ఓటు


యువగళం వారధి.. నవశకానికి సారధి
తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి
శ్రీ నారా లోకేష్ గారి నాయకత్వంలో ప్రగతి కోసం
కధం తొక్కుతూ ముందుకు నడుస్తామని భరోసానిస్తూ...
వేగేశన నరేంద్ర వర్మ
బాపట్ల తెలుగుదేశం జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి
సైకిల్ గుర్తుకే మన ఓటు